**యూనిట్ 1**

# 1. తొలకరి చిరుజల్లులు

**చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి**



★ చిత్రంలో ఎవరెవరున్నారు? వాళ్లు ఎక్కడ ఉన్నారు?

★ చిత్రంలోని పిల్లలు ఏం చేస్తున్నారు?

★ చిత్రంలోని పిల్లలు పక్షులతో ఏం మాట్లాడుతుండవచ్చు?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



3rd Telugu FL initial pages fina11 11 28-08-2012 13:33:01

1. కిలకిలమను పిల్లలం
తొలకరి చిరుజల్లులం
అల్లరితో ఎల్లరినీ
అలరించే పిల్లలం...

2. తెలుగుతల్లి తోటలోని
వెలుగులీను పువ్వులం
జగమంతా పరిమళాలు
ఎగజిమ్మే పువ్వులం...

3. భారతి చిరుపెదవులపై
పరవశించు నవ్వులం
విశ్వమెల్ల వెన్నెలను
వెదజల్లే నవ్వులం..

4. భరతమాత హారంలో
మెరియుచున్న రవ్వలం
ధగద్ధగలు నలుదిశలా
ఎగజిమ్మే రవ్వలం..



© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina12 12 28-08-2012 13:33:01



5. రత్నగర్భ పదములపై
రవళించే మువ్వలం
విశ్వానికి నర్తనగతిని
వివరించే మువ్వలం

6. పాలపుంతలందు వేగ
పరుగులెత్తు గువ్వలం
మంచితనం మనసులలో
పంచిపెట్టు గువ్వలం

7. భారతమ్మ బొమ్మరిండ్ల
పాలుపెరుగు బువ్వలం
ఆనందము చేకూర్చే
అమృతంపు బువ్వలం...

రచన : జంధ్యాల వెంకటేశ్వరశాస్త్రి

మూలం : మల్లెల మందారాలు, ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina13 13 28-08-2012 13:33:01

# ఇవి చేయండి

## I వినండి - ఆలోచించి చెప్పండి



(అ) గేయాన్ని రాగంతో పాడండి. అభినయం చేయండి.

(ఆ) ఈ గేయం ఎవరిని గురించి చెబుతుంది?

(ఇ) పిల్లలను గురించి గేయంలో ఏమని చెప్పారు?

(ఈ) "పరిమళం" అంటే మంచి వాసన. మంచి వాసననిచ్చే పూల పేర్లు కొన్ని చెప్పండి.

## II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి. రాయండి



(అ) గేయంలో "జల్లులం" "పిల్లలం" "పువ్వులం" వంటి పదాలను గుర్తించి వాటి కింద గీత గీయండి.

(ఆ) పిల్లలు తమ నవ్వులతో ప్రపంచమంతా వెన్నెలను కురిపిస్తారు. గేయంలో ఈ భావం వచ్చే వాక్యం కింద గీత గీయండి.

(ఇ) కింది పదాలను చదవండి. గేయం ఆధారంగా జతపరచి రాయండి.

| | |
|---|---|
| అలరించే | బువ్వలం |
| వెదజల్లే | రవ్వలం |
| రవళించే | నవ్వులం |
| పాలు పెరుగు | పిల్లలం |
| మెరియుచున్న | పువ్వులం |
| వెలుగులీను | మువ్వలం |



ఉదా : అలరించే పిల్లలం



....................................................................................

....................................................................................

....................................................................................

....................................................................................

....................................................................................

....................................................................................

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina14 14 28-08-2012 13:33:01

## III ఆలోచించి రాయండి



(అ) గేయంలో పూలను గురించి విన్నారు కదా. మీకు ఇష్టమైన పువ్వు ఏది? దాన్ని గురించి సొంతమాటల్లో రాయండి.

..............................................................................................

..............................................................................................

..............................................................................................

(ఆ) చందమామ వెన్నెలను ఇస్తాడు కదా! చందమామను గురించి రాయండి.

..............................................................................................



..............................................................................................

..............................................................................................

(ఇ) పిల్లలు ఎలాంటివాళ్ళని గేయంలో చెప్పారు?

..............................................................................................

..............................................................................................

..............................................................................................

## IV పదజాలం



(అ) కింది వర్ణమాలను చూడండి. వర్ణమాలలోని ఏ అక్షరాలు పాఠంలో ఉన్నాయి? వాటికి ' ⬭ ' చుట్టండి.

**వర్ణమాల**

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ

ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః

క ఖ గ ఘ ఙ

చ ౘ ఛ జ ౙ ఝ ఞ

ట ఠ డ ఢ ణ

త థ ద ధ న

ప ఫ బ భ మ

య ర ఱ ల ళ వ శ ష స హ



© SCERT not to be republished

**(ఆ) వర్ణమాలలోని అక్షరాలతో ఏర్పడే పదాలను కింది పట్టికలో రాయండి.**

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు | నాలుగక్షరాల పదాలు |
|---|---|---|
| అల | అరక | తలగడ |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

**(ఈ) పిల్లలకు సంబంధించిన పదాలను రాయండి. ఆ పదాలతో వాక్యాలు రాయండి.**






.......................................................................................

.......................................................................................



.......................................................................................

.......................................................................................

.......................................................................................

.......................................................................................

.......................................................................................

.......................................................................................

SCERT not to be republished



3rd Telugu FL initial pages fina16 16 28-08-2012 13:33:01

## V సృజనాత్మకత



(అ) కింది గేయాన్ని పొడిగించండి.



పిల్లలం మేం పిల్లలం

పిల్లలం చిరు జల్లులం

ఆటలంటే మాకిష్టం

పాటలంటే ..................

................................ ................................

................................ ................................

................................ ................................

................................ ................................

................................ ................................

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



(అ) మీకిష్టమైన పూల బొమ్మలను సేకరించండి. వాటిని ఒక చార్టుపైన అతికించండి. వాటి పేర్లు రాయండి. అట్లాగే మీ మిత్రులను అడిగి ఇతర భాషల్లో ఆ పూలను ఏమంటారో తెలుసుకొని రాయండి.





| | తెలుగులో | ఇంగ్లీషులో | హిందీలో |
|---|---|---|---|
| ఉదా : | గులాబి పువ్వు | **Rose** | గులాబ్ |
| | | | |





© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina17 17 28-08-2012 13:33:01

## VII భాషను గురించి తెలుసుకుందాం



అ
ఆ
ఇ
ఈ
ఉ
ఊ
ఎ
ఏ
ఐ
ఒ
ఓ
ఔ

"అమల మంచి బాలిక."... ఇది ఒక వాక్యం.

"అమల" – ఇది ఒక పదం.

ఇందులో అ మ ల అక్షరాలు ఉన్నాయి.

"వాక్యం" అన్నది కొన్ని పదాలతో ఏర్పడుతుంది. పదాలు కొన్ని అక్షరాలతో ఏర్పడతాయి. అక్షరం అంటే పలికే ధ్వనికి ఏర్పరుచుకున్న గుర్తు. ఆ అక్షరాలన్నిటిని ఒకటిగా చేర్చి "వర్ణమాల" అంటున్నాం. వర్ణమాలలో 'అ' నుంచి 'ఔ' వరకు గల అక్షరాలను "అచ్చులు" అంటారు.

"క" నుండి "హ" వరకు గల అక్షరాలను "హల్లులు" అంటారు.

**(అ) కింది పదాలను చదవండి. అచ్చులతో మొదలయ్యే పదాల కింద గీత గీయండి. హల్లులతో మొదలయ్యే పదాలకు '◯' చుట్టండి.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ఒక | అర | గద | ఆట | జడ | కల | బలపం | ఉడత |
| రమ | ఈగ | కడవ | ఊడ | గడప | ఓడ | శంఖం | లత |
| మర | తల | ఓడ | పలక | వల | నగ | ఔషధం | ఎలుక |

**(ఆ) గేయంలో అచ్చులతో మొదలయ్యే కొన్ని పదాలు ఉన్నాయి. వాటిని గుర్తించి గీత గీయండి.**

©SCERT not to be republished



### నేనివి చేయగలనా?



1. గేయాన్ని రాగంతో పాడగలను. అభినయం చేయగలను. ఔను / కాదు
2. గేయాన్ని ధారాళంగా చదవగలను. గేయాన్ని గురించి సొంత మాటల్లో చెప్పగలను. ఔను / కాదు
3. పిల్లలను గురించి సొంతమాటల్లో రాయగలను. ఔను / కాదు
4. గేయాన్ని పొడిగించగలను. ఔను / కాదు

**ఒక మంచి తల్లి వందమంది ఉపాధ్యాయులతో సమానం – రామకృష్ణ పరమహంస**



3rd Telugu FL initial pages fina18 18 28-08-2012 13:33:01

యూనిట్ 1

# 2. బాలభీముడు

## చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



★ చిత్రంలో ఎవరెవరు ఉన్నారు? ఎక్కడ ఉన్నారు?

★ చిత్రంలో పిల్లలు ఏం చేస్తున్నారు? పెద్దలు ఏం చేస్తున్నారు?

★ చిత్రంలోని పోటీలో ఎవరు గెలవవచ్చు? ఎందుకో చెప్పండి?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



3rd Telugu FL initial pages fina19 19 28-08-2012 13:33:01



ఒకనాడు కుంతీదేవి తన కొడుకును భుజంమీదికి ఎత్తుకొని పూలతోటలోకి వెళ్ళింది. నడుస్తూ ఉంటే కాలి కొక రాయి తగిలింది. ఆమె అడుగు తడబడింది. చేతుల పట్టు తప్పింది. పిల్లవాడు కిందపడ్డాడు. "అయ్యో!" అని కుంతీదేవి బిగ్గరగా అరిచింది. రాజమందిరంలోనివాళ్ళందరూ పరుగెత్తుతూ వచ్చారు. " అయ్యో ... నా చిట్టితండ్రి కేమయిందో !" అంటూ కుంతీదేవి కంగారుపడుతూంది. బాలుణ్ణి కుంతీదేవి దుఃఖంతో ఆత్రుతగా ఎత్తుకుంది. కుంతీదేవి చేతుల్లోనుంచి మరోసారి జారి ఆ బాలుడు అక్కడే ఉన్న పెద్ద బండపైన పడ్డాడు. ఆశ్చర్యం! ఆ బాలుడికి ఏమీ కాలేదు. బాలుడు పడ్డ బండ మాత్రం పగిలి ముక్కలైంది. బాలుడు మాత్రం హాయిగా నవ్వుతూ ఉన్నాడు. అది చూసి అందరూ ఆశ్చర్యపోయారు. తల్లి కుంతీదేవి ఆ బాలుణ్ణి ఎంతో మురిపెంతో ముద్దాడింది. ఆ బాలుడే మన బాలభీముడు.

"బండను పగలగొట్టిన ఈ బాలుడు సామాన్యుడు కాదమ్మా;" అంటూ చుట్టుపక్కలవాళ్ళు ముక్కున వేలు వేసుకున్నారు. పెద్దవాడైతే కొండల్నే పిండిచేసే ఘనుడౌతాడని పొగిడారు. తండ్రి పాండురాజుకు ఈ విషయం తెలిసింది. బాలభీముడి బలాన్ని చూసి మురిసిపోయాడు.

పాండురాజుకు గల ఐదుగురు కుమారులలో భీముడు రెండోవాడు. భీముని అన్న ధర్మరాజు. అర్జునుడు, నకులుడు, సహదేవుడు భీముని తమ్ముళ్ళు. ఈ ఐదుగురినీ పంచపాండవులంటారు. పాండురాజు అన్నయ్య ధృతరాష్ట్రుడు. ఆయన హస్తినాపురానికి రాజు. ధృతరాష్ట్రుడికి నూరుగురు కుమారులు. వీరినే కౌరవులు అంటారు. కౌరవులలో పెద్దవాడు దుర్యోధనుడు.

బాల్యంలో కౌరవులు, పాండవులు కలిసి చదువుకునేవారు. ఆడుకునేవారు. భీముడు ఆటల్లో కౌరవులందరినీ ఓడించేవాడు. ఆటల్లో బాగా అలసిపోయి ఆకలి ఆకలి అంటూ మళ్ళీ మళ్ళీ ఇంటికి వెళ్ళేవాడు. ఇంట్లో ఉన్న పదార్థాలను భీముడు కడుపునిండా తినేవాడు. మళ్ళీ చదువుకు, ఆటలకు పోయేవాడు.

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina20 20 28-08-2012 13:33:01

ఒకసారి కౌరవులందరూ చెట్టెక్కి పండ్లు కోసుకుంటున్నారు. అదే చెట్టు ఎక్కుతున్న భీముణ్ణి కౌరవులు అడ్డుకున్నారు. భీముడికి కోపంవచ్చింది. చెట్టు మొదలు పట్టుకొని గట్టిగా ఊపాడు. చెట్టుమీద ఉన్న కౌరవబాలలు పండ్లలాగా కిందరాలిపడ్డారు. వాళ్ళు భీముని బలానికి ఆశ్చర్యపోయారు. కోపంతో భీమునిమీద తిరగబడ్డారు. అయినా భీముడు భయపడలేదు. భీముడు వారందరినీ చితకబాదాడు. రోషంతో కౌరవులందరూ అక్కడి నుంచి వెళ్ళిపోయారు. భీముడిపైన ద్వేషం పెంచుకున్నారు. ఎలాగైనా భీముణ్ణి ఓడించాలని అనుకున్నారు. కౌరవులలో పెద్దవాడైన దుర్యోధనుడు భీమునిమీద చాలా కోపం పెంచుకున్నాడు.

ఒకనాడు భీముడు ఒంటరిగా ఉండడం దుర్యోధనుడు చూశాడు. దురాలోచనతో అతనికి విషాహారం తినిపించాడు. భీముడు స్పృహ కోల్పోయాడు. కౌరవులు అందరూ తాళ్ళతో భీముణ్ణి బంధించారు. ఎత్తుకెళ్ళి నదిలో పడవేయాలనుకున్నారు. కానీ అందరూ కలిసి కూడా భీముణ్ణి ఎత్తలేకపోయారు. భీముణ్ణి దొర్లించుకుంటూ వెళ్ళారు. నదిలోకి తోశారు. నదిలోని విషసర్పాలు భీముణ్ణి కాటు వేశాయి. ఆ విషంవల్లకూడా అతనికెటువంటి అపాయం కలగలేదు. కొంతసేపటికి భీముడికి తెలివి వచ్చింది. కట్లు తెంపుకొని బయటకు వచ్చి ఇంటికి వెళ్ళాడు.

ఒకరోజు గురువు ద్రోణాచార్యులవారు కౌరవ పాండవులకు బలపరీక్ష పెట్టారు. అందులో దుర్యోధనుడికి, భీమునికి మధ్య గదాయుద్ధం జరిగింది. దాంట్లోకూడా భీముడే గెలిచాడు. భీముడు ఈ విషయాన్ని ఆనందంతో తల్లికి చెప్పాడు. తల్లి, "నాయనా! నీ బలాన్ని ఇతరులకు మేలు చేసేందుకు ఉపయోగించు," అని హితవు చెప్పింది. " అలాగేనమ్మా, నేను పెద్దయ్యాక నా బలంతో చెడ్డవాళ్ళను శిక్షిస్తాను, మంచి వాళ్ళను రక్షిస్తాను" అన్నాడు భీముడు.





3rd Telugu FL initial pages fina21 21 28-08-2012 13:33:01

## ఇవి చేయండి

### I వినండి - ఆలోచించి చెప్పండి



(అ) పాఠంలో ఉన్న చిత్రం చూడండి, చిత్రంలో ఎవరెవరు ఉన్నారు? ఏం చేస్తున్నారో చెప్పండి.

(ఆ) కథలో ఎవరిని గురించి చెప్పారు? ఏమి చెప్పారు?

(ఇ) 'అయ్యో!' అని కుంతీదేవి ఎందుకు అరిచింది. 'అయ్యో!' అని ఇంకా ఎప్పుడెప్పుడు అంటారు?

(ఈ) కౌరవులు భీమునికి ఎలాంటి ఇబ్బందులు కలిగించారు? వాటిని భీముడు ఎలా ఎదుర్కొన్నాడు?

### II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి. రాయండి



(అ) కింది పదాలు చదవండి. ఈ పదాలను పాఠంలో గుర్తించి '◯' చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| బండ | భీముడు | రాజమందిరం | కుంతీదేవి |
| పాండవులు | కౌరవులు | దుఃఖం | ద్రోణాచార్యులు |
| ధృతరాష్ట్రుడు | హస్తినాపురం | విషసర్పాలు | గదాయుద్ధం |

(ఆ) "బండను పగలగొట్టిన ఈ బాలుడు సామాన్యుడు కాదమ్మా" అని ఎవరు అన్నారు. దీని అర్థం ఏమిటి? పాఠం చదవండి. చెప్పండి.

(ఇ) పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి. రాయండి.

1. భీముడు ఎవరి కుమారుడు?
2. పాండురాజు అన్న ఎవరు? అతను ఏ రాజ్యానికి రాజు?
3. కౌరవులు ఎవరి కుమారులు? వారు ఎంతమంది?
4. పాండవులు ఎవరు? వారి పేర్లు చెప్పండి. రాయండి.



### III ఆలోచించి రాయండి



(అ) బాలభీముణ్ణి గురించి సొంతమాటల్లో రాయండి.

(ఆ) కౌరవులు భీముణ్ణి నదిలో ఎందుకు పడవేయాలనుకున్నారు?

(ఇ) భీముడంత బలం నీకే ఉంటే ఏయే మంచి పనులు చేస్తావు?

©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina22 22 28-08-2012 13:33:01

## IV పదజాలం



(అ) కింది చిత్రాలను చూసి వాటికి సంబంధించిన పదాలు రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| 1. |  | పలక |  | పలకలు |
| 2. |  | ________ |  | ________ |
| 3. |  | ________ |  | ________ |
| 4. |  | ________ |  | ________ |
| 5. |  | ________ |  | ________ |

పై చిత్రాలపేర్లు రాశారు కదా! వాటిలో ఒక వస్తువు పేరును తెలిపే పదాన్ని **"ఏకవచనం"** అంటారు.

ఒకటి కంటే ఎక్కువ వస్తువులను తెలిపే పదాన్ని **"బహువచనం"** అంటారు.

ఏక వచనం బహువచనంగా మారినప్పుడు, పదంలో ఏమి మార్పు జరిగిందో చెప్పండి.



(ఆ) భీముడికి ఇష్టమైన వంటకాలు గళ్ళలోని అక్షరాలలో దాగి ఉన్నాయి. వాటిని గుర్తించి రాయండి. ఉదా :- లడ్డు

| | | | | | |
|---|---|---|---|---|---|
| పు | ల | డ్డు | హ | బొ | క |
| లి | జి | ప | ల్వా | బ్బ | జ్జి |
| హెూ | లే | కో | వా | ట్లు | కా |
| ర | బి | డి | వ | డ | య |
| బూ | రె | లు | పా | య | సం |
| చ | క్కె | ర | పొం | గ | లి |

________ ________
________ ________
________ ________
________ ________
________ ________
________ ________
________ ________

© SCERT Not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

3rd Telugu FL initial pages fina23 23 28-08-2012 13:33:01

## V సృజనాత్మకత



(అ) చిత్రం చూడండి. బాలభీముడు, పిల్లలు ఏం మాట్లాడుకుంటున్నారో ఊహించి హాస్యసంభాషణ ఒకటి రాయండి.



## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



(అ) భీముడు మంచిపనులు చేసినందుకు తల్లి మెచ్చుకుంది కదా! ఇలాగే మీరు ఏయే మంచిపనులు చేస్తే మీ అమ్మ మెచ్చుకుంటుందో రాయండి.

(ఆ) భీముడు పెద్దయాక ఏమేమి చేశాడో తెలుసుకొని చెప్పండి.

## VII భాషను గురించి తెలుసుకుందాం



(అ) కింది పదాలను స్పష్టంగా పలకండి.

| | | |
|---|---|---|
| కలం | - | శంఖం |
| గంట | - | ఘటం |
| చలం | - | పింఛం |
| జలం | - | ఝషం |
| కటకం | - | కంఠం |
| డమరు | - | ఢంకా |





3rd Telugu FL initial pages fina24 24 28-08-2012 13:33:01

తబల - కథ

దయ - ధర

పలక - ఫలం

బండ - భజన





| | |
|---|---|
| క | ఖ |
| గ | ఘ |
| చ | ఛ |
| జ | ఝ |
| ట | ఠ |
| డ | ఢ |
| త | థ |
| ద | ధ |
| ప | ఫ |
| బ | భ |

**(అ) పై పదాలలో గీత గీసిన అక్షరాలను పలకడంలో తేడాను చెప్పండి.**

"క, గ, జ, ట, త, ద, డ, ప, బ" వంటి అక్షరాలను తేలికగా పలుకుతాం. ఇలా తేలికగా పలికే అక్షరాలను **'అల్పప్రాణాక్షరాలు'** అంటారు.

"ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ,థ, ధ, ఫ, భ" వంటి అక్షరాలను ఒత్తి పలుకుతాం. ఇలా పలికే వాటిని **'మహాప్రాణాక్షరాలు'** అంటారు.

**(ఇ) ఒకటో పాఠం, రెండో పాఠం చదవండి. మహాప్రాణాక్షరాలు గల పదాలను గుర్తించి రాయండి.**

| | |
|---|---|
| | |
| | |

© SCERT not to be republished



## నేనివి చేయగలనా?



1. కథను సొంతమాటల్లో చెప్పగలను. ఔను / కాదు
2. కథను ధారాళంగా చదవగలను. ఔను / కాదు
3. భీముణ్ణి గురించి సొంతమాటల్లో రాయగలను. ఔను / కాదు
4. చిత్రాన్ని గురించి సంభాషణ రాయగలను. ఔను / కాదు

**విద్య, శరీరపాటవం, మంచి వాక్కు, శుభ్రమైన దుస్తులు, మంచి నడవడిక ఈ ఐదూ ఉన్నవారిని అందరూ గౌరవిస్తారు**



3rd Telugu FL initial pages fina25 25 28-08-2012 13:33:01

# సీసాభూతం





రజని, గోపి తోటలో బంతాట ఆడుతున్నారు. బంతి ముళ్ళకంపలో పడింది. రజని, గోపి ఆ బంతికోసం వెళ్ళారు. బంతి కనిపించింది. బంతిపక్కనే అందమైన సీసా ఉంది. "అరే, సీసా భలే అందంగా ఉంది", అని బంతితో పాటు సీసా కూడా తీసుకున్నారు.

"సీసాలో ఏముందో చూద్దామా!" అని అడిగాడు గోపి. "సరే మూత తియ్", అంది రజని. మూత తీశాడు గోపి. అంతే భగభగమని నల్లని పొగలు..... భయంకరమైన నవ్వు.....భయంకరమైన ఆకారంతో పెద్ద భూతం సీసాలోనుంచి బయటికి వచ్చింది. "ఆకలి..... ఆకలి..... మీ ఇద్దరినీ తింటాను," అని అన్నది.

రజని, గోపీలకు భయంవేసింది. రజని, "భయం వద్దు గోపీ! నిన్న టీచర్ చెప్పిందికదా! ఆపదలు వచ్చినప్పుడు భయపడవద్దని. అందుకే భూతాన్ని మాటల్లోకి దించుదాం," అన్నది.

"ఓయీ భూతమా! నీకు ఆకలి అయితే మా ఇద్దరినీ తినేసెయ్ కానీ, మా ఇద్దరినీ తెలివిలేని భూతం తినడం బాధగా ఉంది," అని అంది.

"ఏమిటీ! నేను తెలివిలేని దాన్నా?" అంది భూతం.

"అయితే నేను అడిగే పొడుపు కథలను విప్పితే నీవు తెలివిగలదానివి అని మేం ఒప్పుకొంటాం. విప్పకపోతే ఇద్దర్నీ తినకుండా విడిచిపెట్టాలి," అని అన్నది రజని.

భూతం సరేనంది.

రజని ఇలా అడిగింది.

**"రాజావారి తోటలో రోజాపూలు... చూసేవారే కాని కోసేవారులేరు....."**

భూతం ఎంత ఆలోచించినా సమాధానం దొరకలేదు. రజని మరో పొడుపుకథ అడిగింది

**"గోడమీద బొమ్మ - గొలుసుల బొమ్మ - వచ్చే పోయేవారికి - వడ్డించు బొమ్మ."**

భూతం మళ్ళీ బుర్ర గోక్కుంది. సమాధానం దొరకలేదు.

"సరే అయితే విను", అంటూ మూడో పొడుపుకథ అడిగింది.

**"మా అమ్మ చీరను మడవలేరు,"** అని చెప్పి చూసేసరికి భూతం బుర్ర గోక్కుంటూ పరిగెడుతూ కనిపించింది.

రజని, గోపి సంతోషంగా తోటలో నుంచి ఇంటిదారి పట్టారు.

"ఇంతకీ ఆ పొడుపుకథలను విప్పి చెప్పవా రజనీ!" అని అడిగాడు గోపీ.

రజని ఏం చెప్పిందో! ఊహించండి.



© SCERT not to be republished

యూనిట్ 1

# 3. దారితప్పిన 'బాలు'

## చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



★ చిత్రంలో ఎవరెవరు ఉన్నారు? ఏమేమి ఉన్నాయి?

★ బాలుడు ఎందుకు ఏడుస్తున్నాడు?

★ ఏడుస్తున్న బాలుడితో పెద్దాయన ఏం మాట్లాడుతున్నాడు?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



3rd Telugu FL initial pages fina27 27 28-08-2012 13:33:01

ఒక అడవిలో ‘బాలు’ అనే ఎలుగుబంటి పిల్ల ఉండేది. అది ఒక రోజున దాని స్నేహితులతో ఆడుకోడానికి వెళ్ళింది. స్నేహితులతో కలిసి దాగుడుమూతలు ఆడడం మొదలుపెట్టింది. బాలు ఎవరికీ కనబడకుండా దాక్కోవాలని వాళ్ళ దగ్గరనుంచి చాలా దూరం వచ్చేసింది. తన స్నేహితులు ఎంతసేపటికీ రాకపోయేసరికి బండ వెనక దాగిఉన్న బాలు ఇవతలికి వచ్చింది. స్నేహితులను పిలిచింది. ఎవరూ పలకలేదు. అలా స్నేహితులను వెదుక్కుంటూ బాలు అడవి దాటి రోడ్డుమీదకు వచ్చింది.

రోడ్డుమీద కార్లు, మోటరుసైకిళ్ళు, బస్సులు రయ్....... రయ్‌మని పోతున్నాయి. రోడ్డుపైన ఆగి ఉన్న బస్సు ఒకటి బాలుకు కనిపించింది. బాలు ఎప్పుడూ ఇలాంటివి చూడలేదు. దానికి ఆశ్చర్యంగా ఉంది. బాలు మెల్లగా బస్సు దగ్గరకు వచ్చింది. బస్సును అంత దగ్గరగా ఎప్పుడూ చూడని బాలుకు అంతా వింతగా అనిపించింది. బస్సులోకి చూద్దామని బస్సు కిటికీ ఊచలు పట్టుకొని లోపలికి తొంగిచూసింది. లోపల చాలామంది మనుషులు కూర్చుని ఉన్నారు. పిల్లలున్నారు. పెద్దవాళ్ళున్నారు. బస్సుముందరినుంచి డుర్..... డుర్.... అని శబ్దం వస్తోంది. అక్కడ చక్రం ముందు ఒకతను కూర్చొని కనిపించాడు. అతని ముందున్న అద్దంలోనుంచి ముందు రోడ్డంతా పొడవుగా కనిపిస్తోంది. అతను తల తిప్పి బాలుని చూశాడు. అంతే — ఒక్క ఉదుటున బస్సులోనుంచి బయటకు దూకాడు.

బాలు బస్సులోపలికి వెళ్ళింది. బస్సులోని పెద్దవాళ్ళు, చిన్నవాళ్ళు అందరూ బస్సు వెనక సీట్లలోకి పారిపోయారు. పెద్దవాళ్ళు భయంతో అరవడం మొదలెట్టారు. చిన్నపిల్లలు ఈ చిన్ని బాలువైపు ఆసక్తిగా వింతగా చూస్తున్నారు. బాలుకు వీళ్ళంతా తనను చూసి అలా ఎందుకు భయపడుతున్నారో అర్థంకాలేదు. వీళ్ళ అరుపులకు బాలుకు కూడా భయంవేసింది. బాలు మెల్లగా బస్సు దిగి దానికింద దాక్కుంది.





3rd Telugu FL initial pages fina28 28 28-08-2012 13:33:01



బస్సుకిందకు చేరిన బాలుకు కింద చాలా వేడిగా అనిపించింది. పొగవాసన వేసింది. బాలు అక్కడ ఉండలేక పోయింది. ఇంతలో బస్సులోవాళ్ళంతా బస్సు దిగి దూరంగా పోయారు. కొందరు దూరంనుంచే బస్సుకిందకు వంగి చూస్తున్నారు. బాలు మళ్ళీ బస్సు ఎక్కింది. బస్సులో చక్రం ఉన్నచోటికి వెళ్ళి కూర్చుంది. అక్కడినుంచి దానికి ముందు రోడ్డు, చెట్లు, కొండలు, అన్నీ కనిపించాయి. చక్రంమీద చేతులు వేసి అటూ ఇటూ కదిపింది. అలా చేయడం బాలుకు చాలా సరదాగా అనిపించింది. ఇంతలో ఎదురుగా ఒక బస్సు రావడం చూసింది. అందులో కూడా చాలామంది మనుషులు ఉన్నారు. బాలు వెనక్కి తిరిగి చూసింది. తాను కూర్చున్న బస్సులో వెనకంతా ఖాళీగా కనిపించింది. “అరే ! ఆ బస్సులో అంతమంది ఉంటే తన బస్సులోవాళ్ళంతా ఎందుకు కిందికి దిగి వెళ్ళిపోయారబ్బా!” అని ఆలోచిస్తూ కూర్చుంది.

ఈ బస్సు దిగిన వారందరూ సెల్‌ఫోన్‌లో ఎవరెవరితోనో మాట్లాడుతున్నారు. అటుగా పోతున్న వాహనాలన్నీ ఆగిపోయాయి. వాహనాల్లోవాళ్ళంతా ఈ బస్సుకేసి చూస్తున్నారు. బాలు అడవంతా తిరిగి తిరిగి అలిసిపోయిందేమో నిద్ర ముంచుకొచ్చేసింది. నిద్ర ఆపుకోలేక బాలు ఆ చక్రం మీదే అలాగే నిద్రపోయింది.

తరవాత ఏం జరిగి ఉంటుందో ఊహించి చెప్పండి.



3rd Telugu FL initial pages fina29 29 28-08-2012 13:33:01

## ఇవి చేయండి

### I వినండి - ఆలోచించి చెప్పండి



అ) పాఠంలోని చిత్రం చూడండి. ఏమి జరుగుతూందో చెప్పండి.

ఆ) బాలు తన స్నేహితులతో దాగుడుమూతలు ఆడింది కదా! మీరు మీ స్నేహితులతో ఏయే ఆటలు ఆడతారో చెప్పండి.

ఇ) బాలు దారితప్పింది కదా! ఇలా మీరు దారి తప్పితే ఎలా ఇల్లు చేరుతారు?

ఈ) బస్ కిందకు చేరిన బాలుకు అక్కడ ఏమేమి కనిపించి ఉండవచ్చు ?

ఉ) బాలుకి రోడ్డు మీద వెళ్లే బస్సులను చూస్తే ఆశ్చర్యం వేసింది. మీకు వేటిని చూస్తే ఆశ్చర్యం అనిపిస్తుంది?

### II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి. రాయండి



(అ) "బాలు బస్సులోకి తొంగిచూసింది". ఈ వాక్యం ఉన్న పేరాను చదవండి. సొంత మాటల్లో చెప్పండి.

(ఆ) పాఠం చదవండి. కింది వాక్యాల్లో తప్పు (×) ఒప్పులను (✓) గుర్తించండి.

1. బస్సుచక్రం తిప్పడం బాలుకు సరదా అనిపించింది. ( )
2. బస్సు కిందిభాగం బాలుకి చాలా నచ్చింది. ( )
3. బస్సులోవాళ్ళ అరుపులకు బాలు భయపడింది. ( )
4. బాలు అడవిలోకి తిరిగి వెళ్ళిపోయింది. ( )
5. బాలు బస్సు చూడడం అదే మొదటి సారి. ( )

### III ఆలోచించి రాయండి



అ) బాలు గురించి సొంతమాటల్లో రాయండి.

ఆ) నీకు దారితప్పిన బాలు ఎదురైతే ఎలా సహాయం చేస్తావు?

ఇ) బాలుకు చక్రంమీద చెయ్యి వేసి తిప్పడం సరదాగా అనిపించింది కదా! ఏ ఏ పనులు చేస్తే మీకు సరదాగా ఉంటుందో రాయండి.



© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina30 30 28-08-2012 13:33:01

## IV పదజాలం



(అ) బాలు అంటే ఎలుగుబంటి పేరు కదా! కింది జంతువులకు మీరు ఏమి పేర్లు పెడతారో రాయండి.

 ....................  ...........................

 .......................  ...........................

 ........................  ...........................

అట్లాగే మీకు ఇష్టమైన జంతువుల, పక్షుల పేర్లు రాయండి. వాటికి పేర్లు పెట్టండి.

| జంతువులు | పేర్లు | పక్షులు | పేర్లు |
|---|---|---|---|
| ...................... | ...................... | ...................... | ...................... |
| ...................... | ...................... | ...................... | ...................... |
| ...................... | ...................... | ...................... | ...................... |
| ...................... | ...................... | ...................... | ...................... |

(అ) కింది పదాలను చదవండి. వాటి బహువచన పదాలు పాఠంలో ఉన్నాయి. వాటిని చూసి రాయండి.

కారు .............................

బస్సు .............................

మనిషి .............................

కొండ .............................

చెట్టు .............................

చక్రం .............................



© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina31 31 28-08-2012 13:33:02

(ఇ) ఈ బస్సులో ఏవేవి ఉండాలో రాయండి.



(ఈ) కింది వాక్యాలను చదవండి. గీత గీసిన పదానికి వ్యతిరేక భావం వచ్చే పదంతో వాక్యాన్ని తిరిగి రాయండి.

ఉదా : పిల్లలు అరుస్తున్నారు. పిల్లలు అరవడం లేదు.

1. టామీ లారీ కింద దాక్కుంది. ..................................................
2. పప్పీ రోడ్డుమీదకు వచ్చింది. ..................................................
3. సీత టీ.వీ. ముందు కూర్చుంది. ..................................................
4. అందరూ రైలు దిగారు. ..................................................
5. రాజు అన్నం తిన్నాడు. ..................................................

© SCERT not to be republished

## V సృజనాత్మకత



(అ) చిత్రం చూడండి, బాలుకూ అబ్బాయికీ మధ్య జరిగిన సంభాషణను ఊహించి రాయండి.



బాలు : మా ఇంటికి ఎలా వెళ్ళాలి?
అబ్బాయి : నువ్వు ఎక్కడినుంచి వచ్చావు?
బాలు : ......................................
అబ్బాయి : ......................................
బాలు : ......................................
అబ్బాయి : ......................................
బాలు : ......................................
అబ్బాయి : ......................................



3rd Telugu FL initial pages fina32 32 28-08-2012 13:33:02

(ఆ) పాఠంలోని బాలు కథను పొడిగించి రాయండి.



.............................................................................................

.............................................................................................

.............................................................................................

.............................................................................................

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



(అ) "బాలు" లాగ చిన్నచిన్న కుక్కపిల్లలు, పిల్లిపిల్లలు ... ఇలా మనకు కనిపిస్తూంటాయి. ఇలాంటి జంతువుల గురించి మనమేం చేయాలి? వాటికి నీవైతే ఏం సహాయం చేస్తావు?

.............................................................................................

.............................................................................................

.............................................................................................

(ఆ) కింది చిత్రాన్ని చూడండి. ముసలాయన బస్సు వద్దకు వెళ్లలేకపోతున్నాడు. అక్కడ మీరుంటే ఆయనకు ఎలా సహాయపడతారో చెప్పండి, రాయండి.





3rd Telugu FL initial pages fina33 33 28-08-2012 13:33:02

## VII భాషను గురించి తెలుసుకుందాం



**(అ) కింది పదాలు చదవండి. గీత గీసిన అక్షరాలమధ్య ఉన్న తేడాను గమనిస్తూ స్పష్టంగా పలకండి.**



| | | |
|---|---|---|
| అటక | – | ఆట |
| ఇల | – | ఈల |
| ఉష | – | ఊడ |
| ఎకరం | – | ఏతం |
| ఒకటి | – | ఓడ |

పై జంట అక్షరాలను చదివారు కదా! అచ్చులలో పొట్టిగా పలికే వాటిని 'హ్రస్వాలు' అనీ దీర్ఘం తీసి పలికే వాటిని 'దీర్ఘాలు' అనీ అంటారు.

**(ఆ) హ్రస్వాలు, దీర్ఘాలతో మొదలయ్యే పదాలను పట్టికలో రాయండి.**

| హ్రస్వాలు | దీర్ఘాలు |
|---|---|
| అరక | ఆవు |

అ ఆ
ఇ ఈ
ఉ ఊ
ఎ ఏ
ఒ ఓ

© SCERT not to be republished



**నేనివి చేయగలనా?**



| | | |
|---|---|---|
| 1. | బాలు కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | బాలు కథను ధారాళంగా చదవగలను. | ఔను / కాదు |
| 3. | బాలును గురించి సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | బాలు కథను పొడిగించగలను. సంభాషణను రాయగలను. | ఔను / కాదు |

**తమ స్వార్థం కోసం గానీ, తమ ప్రయోజనాల కోసం గానీ ఇతరులను బాధపెట్టకుండా ఉండేవారే ఉత్తములు – జ్యోతీరావు ఫులే**



3rd Telugu FL initial pages fina34 34 28-08-2012 13:33:02

యూనిట్ 2

# 4. ఏమవుతుందో...

## చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



★ చిత్రంలో ఎవరున్నారు? ఏం చేస్తున్నారు?

★ చిత్రంలోని వాళ్ళు ఎవరై ఉంటారు? వాళ్ళు అలా ఎందుకు కూర్చున్నారు?

★ నేలను, చెట్లను చూస్తే మీకేమి అర్థం అయింది? ఇలా ఎందుకు జరిగి ఉండవచ్చు.

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ
3rd Telugu FL initial pages fina35 35 28-08-2012 13:33:02

బాలల్లారా వినరండి.
ఏమవుతుందో చెప్పండి.

సూర్యుడు ఉదయించకుండా
వెలుగు, వేడి ఇవ్వకుంటే
ఎలా ఉంటుందో చెప్పండి
ఏమవుతుందో చెప్పండి.





చినుకు నేల రాలకుండా
మబ్బులోనే దాగి ఉంటే
ఎలా ఉంటుందో చెప్పండి
ఏమవుతుందో చెప్పండి.

విత్తులు మొలకెత్తకుండా
భూమిలోనే దాగిఉంటే
ఎలా ఉంటుందో చెప్పండి
ఏమవుతుందో చెప్పండి.



© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina36 36 28-08-2012 13:33:02

పంటలేవి పండకుండా
పుడమితల్లి అడ్డుకుంటే
ఎలా ఉంటుందో చెప్పండి
ఏమవుతుందో చెప్పండి.





నీరు మనకు అందకుండా
నదులే ప్రవహించకుంటే
ఎలా ఉంటుందో చెప్పండి
ఏమవుతుందో చెప్పండి.

ఇరుగుపొరుగు లేకుండా
తోడు ఎవరు లేకుంటే
ఎలా ఉంటుందో చెప్పండి
ఏమవుతుందో చెప్పండి.

రచన : నాళం కృష్ణారావు

మూలం : గోరుముద్దలు



not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

3rd Telugu FL initial pages fina37 37 28-08-2012 13:33:02

## ఇవి చేయండి

### I వినండి - ఆలోచించి చెప్పండి



అ) గేయాన్ని రాగంతో పాడండి.

ఆ) ఈ పాఠంలో వేటిని గురించి చెప్పారు?

ఇ) వానలు కురవకపోతే మనకు ఏమవుతుంది?

ఈ) సూర్యుడు లేకపోతే ఎలా ఉంటుందో ఊహించి చెప్పండి.

ఉ) స్నేహితులు, తోటివారు లేకపోతే ఎలా ఉంటుంది?

### II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి. రాయండి



(అ) కింది వాక్యాలను చదవండి. గేయం చూసి సరిచేసి రాయండి

ఎలా ఉంటుందో చెప్పండి

మబ్బులోనే దాగి ఉంటే

చినుకునేల రాలకుండా

ఏమవుతుందో చెప్పండి



.....................................................................

.....................................................................

.....................................................................

.....................................................................

(ఆ) కింది పదాలు గేయంలో ఉన్నాయి. ఈ పదాలు వేటిని గురించి చెబుతున్నాయో చెప్పండి. రాయండి.

ఉదా: "ఉదయించకుంటే" - అనే పదం సూర్యుణ్ణి గురించి చెబుతుంది.



పండకుంటే - ..........................

అందకుంటే - ..........................

దాగిఉంటే - ..........................

తోడు లేకుంటే - ..........................

©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina38 38 28-08-2012 13:33:02

(ఇ) "ఇరుగుపొరుగువారు, తోటివారు తోడుండడం అవసరం" ఈ భావాన్ని తెలిపే వాక్యాలు గేయంలో ఎక్కడ ఉన్నాయి? ఆ వాక్యాలు రాయండి.

..........................................................

..........................................................

..........................................................

## III ఆలోచించి రాయండి



అ) ఇరుగుపొరుగువారు తోడుండడం అవసరం. ఎందుకు?

ఆ) వానలు కురవడం, నదులు ప్రవహించడం చాలా అవసరం. ఎందుకు?

ఇ) గేయభావాన్ని సొంతమాటల్లో రాయండి.

ఈ) గేయంలో మీకు ఏ ఏ వాక్యాలు బాగా నచ్చాయి? ఎందుకు?

## IV పదజాలం



(అ) సూర్యుడు, గాలి, నీరు, భూమి, ఇవన్నీ మనకు అవసరం. అట్లాగే ఇంకా చాలా మనకు అవసరమైనవి ఉన్నాయి. వాటిని రాయండి.

ఉదా: ఇల్లు, బడి, బ్యాంకు

.................... .................... .................... ....................

.................... .................... .................... ....................

.................... .................... .................... ....................

(ఆ) కింది పదాలతో వాక్యాలు రాయండి.




© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina39 39 28-08-2012 13:33:02



**ఉదా:** భూమిమీద ఎన్నో చెట్లు ఉన్నాయి.

........................................................................................

........................................................................................

........................................................................................

........................................................................................

........................................................................................

........................................................................................

## V సృజనాత్మకత



(అ) కింది గేయపాదాలను పొడిగించండి.



చెట్లు మనతో మాట్లాడితే
ఏమంటాయో తెలుసా మీకు
పండ్లు ఫలాలు ఇచ్చే మమ్ము
నరకొద్దని అంటాయి.

నదులు మనతో మాట్లాడితే
ఏమంటాయో తెలుసా మీకు
అందరి దాహం తీర్చే మాలో
చెత్తను కలపొద్దంటాయి

గాలి మనతో మాట్లాడితే
...............................................
...............................................
...............................................

జంతువులు మనతో మాట్లాడితే
...............................................
...............................................
...............................................



© SCERT not to be republished

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



(అ) గాలి, నీరు, చెట్లు, సూర్యుడు, భూమి ... ఇవన్నీ మనకు ఎందుకవసరం? తెలుసుకుని చెప్పండి. వీటికి సంబంధించిన చిత్రాలు సేకరించండి. వాటిని గురించి రాయండి.

## VII భాషను గురించి తెలుసుకుందాం



(అ) కింది పదాలు స్పష్టంగా చదవండి. వీటిలో ఒత్తు ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| కప్ప | చక్కని చుక్క | పాలబుగ్గ | రచ్చబండ | పూలసజ్జ |
| కొత్తదుత్త | పాలపిట్ట | బుర్రమీసం | అమ్మమాట | రొయ్యలు |

(ఆ) ఈ అక్షరాలను స్పష్టంగా పలకండి.

ప్ప క్క గ్గ చ్చ జ్జ త్త ద్ద ట్ట

డ్డ ర్ర మ్మ య్య ల్ల వ్వ స్స బ్బ

ర్ర క్క
ట్ట ద్ద
వ్వ బ్బ
ప్ప త్త

ఒక హల్లుకు అదే హల్లు ఒత్తుగా చేరితే వాటిని 'ద్విత్వాలు' లేదా 'ద్విరుక్తాలు' అంటారు.

(ఇ) పాఠంలోని ద్విత్వాక్షర పదాలు రాయండి. మీకు తెలిసిన మరికొన్ని పదాలు రాయండి.

...................... ...................... ...................... ......................

...................... ...................... ...................... ......................

...................... ...................... ...................... ......................

...................... ...................... ...................... ......................



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1 | గేయాన్ని రాగంతో పాడగలను. | ఔను / కాదు |
| 2 | గేయభావాన్ని సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 3 | ఆధారాలతో భూమిని గురించి పేరాను రాయగలను. | ఔను / కాదు |
| 4 | గేయాన్ని పొడిగించి రాయగలను. | ఔను / కాదు |

**ప్రపంచాన్ని రక్షించే జ్ఞానాన్ని భారతదేశం సంరక్షిస్తుంది – శ్రీ అరవిందులు**

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina41 41 28-08-2012 13:33:02

యూనిట్ 2

# ఋతువులు

చదువు - ఆనందించు





వసంత ఋతువు వచ్చింది
వసుధకు అందం తెచ్చింది
పచ్చపచ్చని చిగుళ్ళతో
పరవశాన్ని కలిగించింది.

గ్రీష్మఋతువు వచ్చింది
ఎండలు మెండుగ తెచ్చింది.
మండే సూర్యుని జ్వాలలతో
మలమల జగతిని మాడ్చింది.



వర్ష ఋతువు వచ్చింది
వానలు వరదలు తెచ్చింది
ఊటల నీటిని నింపింది
ఉర్వికి ఊరటనిచ్చింది.



శరదృతువు వచ్చింది
చల్లని వెన్నెల నిచ్చింది
కార్తికదీపం వెలిగింది
పుడమిన కాంతులు నింపింది.

హేమంత ఋతువు వచ్చింది
హిమబిందువులను తెచ్చింది
ముత్యపు ముగ్గులు పరిచింది
ముద్దూ మురిపెము పంచింది



శిశిరఋతువు వచ్చింది
చెట్ల ఆకులను రాల్చింది
వనమున మోడుల నింపింది
వసంతలక్ష్మిని పిలిచింది.

© SCERT Not to be republished



3rd Telugu FL initial pages fina42 42 28-08-2012 13:33:02

యూనిట్ 2

# 5. పారిపోయిన గిన్నెలు

## చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి




★ కూరగాయలు ఎందుకు ఎగిరిపోతున్నాయి?

★ కూరగాయలు 'నీకు తగిన శాస్తి' జరిగిందని ఎందుకు అంటున్నాయి?

★ కూరగాయలు అమ్మేవాడు కూరగాయలతో ఏం మాట్లాడుతున్నాడు?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.




3rd Telugu FL initial pages fina43 43 28-08-2012 13:33:02



విజయనగర రాజ్యంలో వరహాలయ్య అనే వ్యాపారి ఉండేవాడు. ప్రజలు తమ అవసరాలకోసం అతని దగ్గర అప్పు తీసుకునేవారు. తీసుకున్న అప్పు తిరిగి చెల్లించడంలో కాస్త ఆలస్యమైతే బలవంతంగా ఎక్కువ డబ్బులు వసూలు చేసేవాడు. మరో ఆధారం లేక ఇబ్బంది కలిగినప్పటికీ ప్రజలు అతన్నే ఆశ్రయించేవారు. ఈ విషయం రాయలవారి ఆస్థానంలో ఉన్న తెనాలి రామకృష్ణుడికి తెలిసింది. ఎలాగైనా వరహాలయ్యకు బుద్ధి చెప్పాలనుకున్నాడు.

ఒకరోజు రామకృష్ణుడు వరహాలయ్య దగ్గరికి వెళ్ళి "మా ఇంట్లో రేపు విందు జరుగుతుంది. అన్నం వండడానికి ఒక పెద్ద గిన్నె కావాలి" అని అడిగాడు. అందుకు వరహాలయ్య "రెండు బంగారు నాణేలు ఇస్తేనే అరువుగా గిన్నె ఇస్తాను," అన్నాడు. రామకృష్ణుడు సరేనని ముందుగానే రెండు బంగారు నాణేలు చెల్లించి గిన్నెను తీసుకువెళ్ళాడు.

రెండు రోజుల తరువాత రామకృష్ణుడు తాను తీసుకువెళ్ళిన గిన్నెతో పాటు మరో గిన్నెను కూడా వరహాలయ్యకు ఇచ్చాడు. "నువ్వు ఇచ్చిన గిన్నెకు నిన్న రాత్రి ఈ గిన్నె పుట్టింది," అని చెప్పాడు. రామకృష్ణుడు ఇంత అమాయకుడా? వరహాలయ్య సంబరపడిపోయాడు.

అతనెటువంటి వాడయితేనేం నాకు మాత్రం భలే లాభం అనుకున్నాడు.

వారం రోజుల తర్వాత రామకృష్ణుడు తిరిగి వరహాలయ్య దగ్గరికి వెళ్ళాడు. "రేపు మా అమ్మగారి పేరుమీద అన్నదానం



3rd Telugu FL initial pages fina44 44 28-08-2012 13:33:02

చేయాలనుకుంటున్నాను. నాకు కొన్ని గిన్నెలు కావాలి. ఇదివరకటిలాగే అద్దె చెల్లిస్తాను," అన్నాడు.

అందుకు వరహాలయ్య, "కొన్ని కాదు; నా దగ్గర ఉన్న అన్ని గిన్నెలూ ఇస్తాను," అన్నాడు సంతోషంగా. ఇంట్లో ఉన్న గిన్నెలన్నీ బండిమీద వేసి రామకృష్ణుడి ఇంటికి పంపించాడు. ఈసారి తనకు ఎంత లాభం కలుగుతుందో అని ఆశగా ఎదురు చూడసాగాడు వరహాలయ్య.

పది రోజులు గడిచిపోయాయి. రామకృష్ణుడు గిన్నెలు తిరిగి ఇవ్వలేదు. చివరకు వరహాలయ్యే అతని ఇంటికి వెళ్ళి గిన్నెలను గురించి అడిగాడు. అప్పుడు రామకృష్ణుడు, "నువ్వు ఇచ్చిన గిన్నెలు నిన్నరాత్రి పారిపోయాయి," అని చెప్పాడు. "గిన్నెలు పారిపోవడం ఏమిటి? అంతా మోసం!" అంటూ అరిచాడు వరహాలయ్య. నేరుగా రాజుగారి దగ్గరికి వెళ్ళి రామకృష్ణుడిమీద ఫిర్యాదు చేశాడు.

రాజుగారు రామకృష్ణుణ్ణి పిలిపించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరహాలయ్య గురించి కూడా వివరాలు సేకరించారు.

వరహాలయ్యతో, "నీ గిన్నెకు మరో గిన్నె పుట్టడం నిజమయినప్పుడు గిన్నెలు పారిపోవడం కూడా నిజమేగా!" అన్నాడు రాజు.



వరహాలయ్య సిగ్గుతో తల దించుకున్నాడు. తనకు బుద్ధి చెప్పడానికే రామకృష్ణుడు ఇలా చేశాడని అర్థం చేసుకున్నాడు. అప్పటినుంచి వరహాలయ్య నీతిగా జీవించాడు.

© SCERT not to be republished

## ఇవి చేయండి

### I వినండి - ఆలోచించి చెప్పండి



అ) కథను మీ సొంతమాటల్లో చెప్పండి.

ఆ) 'పారిపోయిన గిన్నెలు' అని పాఠం పేరు విన్నప్పుడు మీకు ఏమనిపించింది?

ఇ) కథలో మీకు నవ్వు తెప్పించిన సన్నివేశం ఏది ? మీకు ఏ ఏ సందర్భాలలో నవ్వు వస్తుందో చెప్పండి ?

ఈ) వరహాలయ్య డబ్బుకోసం ఆశపడ్డాడు కదా ! మరి మీరు దేనికైనా ఆశపడ్డారా ? ఎప్పుడు ?

ఉ) వరహాలయ్య ఎలాంటివాడని రాజుగారికి తెలిసి ఉంటుంది ?

### II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి. రాయండి



(అ) కింది వాక్యాలు చదవండి. ఎవరు ఎవరితో అన్నారో చెప్పండి.

1. అంతా మోసం !
2. మా ఇంట్లో రేపు విందు జరుగుతుంది.
3. గిన్నెలు పారిపోవడం ఏమిటి ?
4. ఎంత లాభం కలుగుతుందో !
5. గిన్నెలు పారిపోవడం నిజమేగా !



ఆ) వరహాలయ్యకు ఆశ ఎక్కువ. దీనికి సంబంధించిన పేరా పాఠంలో ఎక్కడుందో గుర్తించి ధారాళంగా చదవండి.

(ఇ) కింది వాక్యాలను చదవండి. వీటిని మీ పాఠం ఆధారంగా సరైన క్రమంలో రాయండి.

1. తిరిగి ఇచ్చేటప్పుడు పెద్దగిన్నెకు చిన్నగిన్నె పుట్టిందని ఇచ్చాడు.
2. "గిన్నెలు నిన్నరాత్రి పారిపోయాయి," అని రామకృష్ణుడు చెప్పాడు.
3. రామకృష్ణుడు వరహాలయ్య దగ్గర పెద్దగిన్నె తీసుకున్నాడు.
4. నేనిచ్చిన గిన్నెలు ఏవి, అని వరహాలయ్య అడిగాడు.
5. అన్నదానానికి మరికొన్ని గిన్నెలు కావాలని తీసుకున్నాడు రామకృష్ణుడు.

©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina46 46 28-08-2012 13:33:02

## III ఆలోచించి రాయండి



అ) రామకృష్ణుడు రాజుగారితో వరహాలయ్య గురించి ఏమి చెప్పిఉంటాడు?

ఆ) వరహాలయ్య రామకృష్ణుడి అమాయికత్వానికి సంబరపడిపోయాడు. నిజానికి రామకృష్ణుడు అమాయికుడేనా ? ఎందువల్ల ?

ఇ) వరహాలయ్య అప్పిచ్చి డబ్బులు ఎక్కువగా వసూలు చేసేవాడు కదా ! ఇది సరైనదా?

ఈ) రామకృష్ణుని స్థానంలో నీవే ఉంటే వరహాలయ్యకు ఎలా బుద్ధి చెబుతావు?

## IV పదజాలం



అ) కింద చూపిన విధంగా, ఇచ్చిన పదాల చివరి అక్షరంతో మొదలయ్యే పదాలు చెప్పండి. రాయండి.

ఉదా : వ్యాపారం – రంగు – గునపం – పండుగ – గడప – పడగ

1. దురాశ –
2. నీతి –
3. మోసం –

ఆ) వరహాలయ్యకు ఆశ ఎక్కువ కాబట్టి అతన్ని “ఆశపోతు” అంటారు.

కింది వాక్యాలు చదవండి. ఎవరిని ఏమంటారో చెప్పండి.



1. ఎప్పుడూ ఏదో ఒకటి తింటూండేవాణ్ణి ......................................
2. ఎప్పుడూ పొగరుగా ఉండేవాణ్ణి ........................................
3. ఎప్పుడూ ఊరికే తిరిగేవాణ్ణి...........................................
4. ఎప్పుడూ సోమరిగా ఉండేవాణ్ణి.......................................

ఇ) కింది పదాలను చూడండి. ఏకవచన పదానికి బహువచన పదాలున్నాయి.

| ఏకవచనం | బహువచనం |
|---|---|
| పుస్తకం | పుస్తకాలు |

ఇలా ఏకవచన పదం చివర “ం” లేదా “ము” ఉన్నప్పుడు బహువచన రూపం ఎలా ఏర్పడుతోందో గమనించండి. మరికొన్ని ఏకవచనాలకు ఈ విధంగా ఏర్పడే బహువచన పదాలు రాయండి.

© SCERT not to be republished

| ఏకవచనం | బహువచనం |
|---|---|
| బలపం | ..................... |
| భవనం | ..................... |
| గోపురం | ..................... |
| నగరం | ..................... |
| దేశం | ..................... |
| గ్రామం | ..................... |
| విమానం | ..................... |







## V సృజనాత్మకత



**అ) పాఠంలోని నాలుగో పేరాను చదవండి.**

వరహాలయ్యకూ రామకృష్ణుడికీ మధ్య జరిగిన సంభాషణ రాయండి.





రామకృష్ణుడు : ...................................

వరహాలయ్య : ...................................

రామకృష్ణుడు : ...................................

వరహాలయ్య : ...................................

రామకృష్ణుడు : ...................................

వరహాలయ్య : ...................................

**ఆ) రామకృష్ణుడు వరహాలయ్యకు బుద్ధి చెప్పడానికి అబద్ధమాడాడు కదా! ఇది సరయినదేనా! ఎందువల్ల?**

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



**(అ) ప్రజలు డబ్బులకు ఇబ్బంది పడినప్పుడు వరహాలయ్య దగ్గరికి డబ్బుకోసం వచ్చేవారు కదా! మీ స్నేహితులు వేటికోసమైనా ఇబ్బందిపడితే మీరు ఏం చేస్తారు?**

**ఆ) మీ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలలో తెనాలి రామకృష్ణుడి కథల పుస్తకం తీసుకోండి. చదవండి. వాటిని రాసి ప్రదర్శించండి.**

© SCERT not to be republished

## VII భాషను గురించి తెలుసుకుందాం



(అ) కింది పదాలను ధారాళంగా స్పష్టంగా చదవండి. ఒత్తు అక్షరాలకు '◯' చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| శక్తి | ఖడ్గం | ధర్మం | మూర్ఖుడు |
| వ్యక్తిత్వం | సూర్యరశ్మి | కృష్ణార్జునులు | న్యాయం |

(ఆ) కింది అక్షరాలను స్పష్టంగా పలకండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| క్తి | డ్గం | ర్మం | ర్ఖు | న్యా | వ్య |
| త్వం | ర్య | శ్మి | ష్ణా | ర్జు | క్తి |

పై అక్షరాలను గమనించారు గదా ! ఇలా ఒక హల్లుకు మరొక హల్లు ఒత్తుగా చేరితే దాన్ని **"సంయుక్తాక్షరం"** అంటాం.

ర్త క్ర
ట్న ద్మ
ర్య డ్గ
వ్య త్వ

ఆ) పాఠంలోని సంయుక్తాక్షర పదాలను రాయండి.

........................ ........................ ........................

........................ ........................ ........................

........................ ........................ ........................

ఇ) మీకు తెలిసిన మరికొన్ని సంయుక్తాక్షర పదాలను రాయండి.

........................ ........................ ........................

........................ ........................ ........................

........................ ........................ ........................



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | కథను ధారాళంగా చదవగలను. | ఔను / కాదు |
| 3. | కథను సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | తెనాలి రామకృష్ణుడి కథకు సంభాషణలు రాయగలను. | ఔను / కాదు |

**మోసం చేయడం కంటే ఓటమిని పొందటమే గౌరవదాయకమైన విషయం – అబ్రహాం లింకన్**

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina49 49 28-08-2012 13:33:02

యూనిట్ 2 | # దయ | చదువు - ఆనందించు

పూర్వం కపిలవస్తు నగరాన్ని శుద్ధోదనుడు అనే రాజు పాలించేవాడు. అతని కుమారుడు గౌతముడు. అతనికి సిద్ధార్థుడు అనే పేరు కూడా ఉంది. గౌతముడు బాల్యంనుంచి పెద్దలమీద గౌరవం, భూతదయ వంటి సుగుణాలతో పెరిగాడు. దేవదత్తుడు అతని బాల్యమిత్రుడు.

ఒకనాడు వాళ్ళిద్దరూ నదీతీరానికి వెళ్ళారు. అక్కడ ఆకాశంలో హాయిగా ఎగిరే హంసలను దేవదత్తుడు చూశాడు. వాటిని వేటాడాలని బాణంతో కొట్టాడు. ఆ బాణం ఒక హంసకు తగిలి గిలగిలా కొట్టుకుంటూ గౌతముని ముందుపడింది. గౌతముడు జాలితో, కింద పడిన హంసను ఒడిలోకి తీసుకొని నెమ్మదిగా బాణం తీసేశాడు. దాని శరీరాన్ని నిమురుతూ దానికి ఊరట కలిగించాడు.

అప్పుడు దేవదత్తుడు అక్కడికి వచ్చి, తాను హంసను కొట్టాను కాబట్టి అది తనదే అన్నాడు. "మిత్రమా! ఆకాశంలో హాయిగా ఎగిరే హంసను ఎందుకు హింసించావు? జీవహింస పాపం కదా!" అంటూ హంసను ఇవ్వడానికి గౌతముడు ఇష్టపడలేదు. దానితో వాళ్ళ తగువు రాజుగారి దగ్గరికి వెళ్ళింది.

ఇద్దరూ రాజాస్థానంలో న్యాయాధికారికి విన్నవించారు. దేవదత్తుని బాణంవల్ల హంస చనిపోతే అది అతనిదయ్యేది. కాని భూతదయతో గౌతముడు దాని ప్రాణాన్ని కాపాడినందువల్ల అది గౌతమునిదే అవుతుందని న్యాయాధికారి తీర్పు చెప్పాడు.

ఈ తీర్పుతో దేవదత్తుడు సంతృప్తి పడలేదు. అందువల్ల న్యాయాధికారి ఒక పీటను తెప్పించి దానిమీద హంసను ఉంచమన్నాడు. గౌతముణ్ణి, దేవదత్తుణ్ణి విడివిడిగా హంసను పిలవమన్నాడు. అది ఎవరి దగ్గరకు వెళ్తే అది వారిది అవుతుందన్నాడు. మొదట దేవదత్తుడు హంసను పిలిచాడు.

అతని కోపపు చూపులకు, కఠినమైన పిలుపునకు హంస రాలేదు. గౌతముడు ఆప్యాయంగా హంసను పిలవగానే ఆ హంస అతని ప్రేమపూర్వకమయిన పలుకులకు ఎగిరి అతని చేతులలో వాలింది. సిద్ధార్థుని అహింసాపద్ధతికి సభలోనివారందరూ చప్పట్లు కొట్టారు. రాజు, న్యాయాధికారి సంతోషించారు.

అందువల్ల కాఠిన్యంకంటే ప్రేమ, దయ ఉన్నవాళ్ళకే అందరి మన్ననా లభిస్తుంది.



© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina50 50 28-08-2012 13:33:02

యూనిట్ ౨

# 6. మహాత్ముడు

**చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి**



★ చిత్రంలో ఎవరెవరున్నారు? ఏం చేస్తున్నారు?

★ బాలునికి వాళ్ల అమ్మ ఏమి ఇస్తున్నది? ఎందుకు ఇస్తున్నది?

★ మీకు కూడా మీ అమ్మ ఇలాంటిదే ఇస్తే మీరు ఏం చేస్తారు?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ
3rd Telugu FL initial pages fina51 51 28-08-2012 13:33:02



“మీరు దేనికోసమో వెదుకుతున్నట్లు ఉన్నారు?” అని అడిగింది ఆమె.

“ఔను! నేను రాసుకునే పెన్సిల్ కనబడడం లేదు” అన్నారు ఆయన, మెల్లగా.

“అయితే ఈ కొత్త పెన్సిల్ తీసుకోండి” అంటూ ఆమె పెన్సిల్ చేతికి ఇవ్వబోయింది.

“నేను కొత్త పెన్సిల్ కావాలని అడగలేదే!” అంటూ వెదకడంలో మునిగిపోయారు ఆయన. చాలాసేపటికి కాగితాల మధ్య ఆ పెన్సిల్ దొరికింది. అది వేలెడంత కూడా లేదు. దాన్ని చూశాక ఆయన ముఖంలో చాలా సంతృప్తి కనబడింది.

“ఇంత చిన్న పెన్సిల్‌కు అంత విలువ ఇవ్వాలా?” అని అడిగింది ఆమె.

“పనికొచ్చే ప్రతి వస్తువుకూ విలువ ఇవ్వాలి. పడేయకూడదు. దేన్నైనా జాగ్రత్తగా ఉపయోగించుకోవాలి సుమా!” అంటూ తన పుస్తకంలో రాసుకోడం మొదలుపెట్టారు.

పిల్లల్లారా! ఈ మాటలు అన్నది ఎవరో తెలుసా? ఎవరో కాదు; మన బోసినవ్వుల తాత **‘గాంధీజీ’**. మన దేశానికి స్వాతంత్ర్యం తేవడంకోసం అహింసామార్గంలో పోరాడిన **‘మహనీయుడు’**.

ఆయన పూర్తిపేరు మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ. ఆయన 1869 అక్టోబరు 2 వ తేదీన గుజరాత్‌లోని పోర్‌బందరులో జన్మించారు. ఆయన తండ్రి కరమ్‌చంద్ గాంధీ. తల్లి పుత్లీబాయి.

తల్లి పుత్లీబాయి ప్రతిరోజూ గాంధీగారికి ఎంతో ప్రేమతో కథలు చెప్పేది. ఆయన ఎంతో ఆసక్తితో వినేవారు. గాంధీగారి ఆసక్తిని ఆయన తండ్రి గ్రహించారు. ఆయన ఒకరోజున “శ్రవణకుమారుని నాటకం” అనే పుస్తకాన్ని గాంధీజీకి కొనిచ్చారు. గుడ్డివాళ్ళయిన తల్లిదండ్రులకు సేవచేసిన శ్రవణుని కథ గాంధీగారిని బాగా ఆలోచింపజేసింది. తాముకూడా శ్రవణునిలాగ తల్లిదండ్రులకు, పెద్దలకు సేవచేయాలని అనుకున్నారు. అప్పటినుంచి తల్లిదండ్రుల మాటను జవదాటేవారు కాదు.

అలాగే ఒకసారి గాంధీగారు “సత్యహరిశ్చంద్ర” నాటకం చూశారు. హరిశ్చంద్రుడు సత్యంకోసం పడిన కష్టాలను నాటకంద్వారా గాంధీజీ తెలుసుకున్నారు. నాటినుంచి తాముకూడా సత్యాన్నే పలకాలని నిర్ణయించుకున్నారు. చిన్నప్పటి ఈ సంఘటనలు గాంధీగారి జీవితంలో చెరగని ముద్రవేశాయి. జీవితంలో క్రమశిక్షణ, సత్యం, అహింస మొదలైన మార్గాలను ఆయన అనుసరించారు.

ఒకరోజున గాంధీగారికి వచ్చిన ఉత్తరాలకు ఆయన కార్యదర్శి సమాధానాలు రాస్తున్నాడు. ఒక తెల్లకాగితం తీసి, చింపి రాయబోతున్నాడు. ఇదంతా గాంధీగారు గమనించారు. కార్యదర్శిని మందలిస్తూ “కార్డుతో సరిపోయేదానికి కాగితం ఎందుకు? కవరు, అదనపు పోస్టేజీని ఎందుకు వృథాచేయడం?” అన్నారు.

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina52 52 28-08-2012 13:33:02

పొదుపు విషయంలో గాంధీగారి దగ్గర మంచి గుణపాఠం నేర్చుకున్నాడు, కార్యదర్శి. ఏదైనా సరే అనవసరంగా వృథాచేయడానికి గాంధీగారు ఇష్టపడేవారు కారు. తమకు వచ్చే ఉత్తరాలలో వెనక వైపు ఖాళీగా ఉంటే అక్కడ కూడా రాసుకునేవారు.

అలాగే సబర్మతి ఆశ్రమ భోజనాలయంలో బోర్డుమీద "ఆశ్రమ ఆస్తి అందరిదీ. ఇది ఈ దేశంలో చాలా బీదవాళ్ళ ఆస్తిగా భావించాలని నేను ఆశిస్తున్నాను," అని రాయించారు. ఇంకా, "అవసరానికి మించి ఉప్పయినా సరే వడ్డించుకోవద్దు, నీరు కూడా వృథా చేయగూడదు," అని రాసి ఉండేది.

గాంధీగారి జీవితంలో తాము నమ్మిన విషయాలను ఆచరించేవారు. ఏదైనా తాము ఆచరించిన తరవాతే ఇతరులకు చెప్పేవారు.

గాంధీగారు తమ పనులను తామే చేసుకొనేవారు. ఆశ్రమంలో ఉంటూ పరిసరాలను తామే శుభ్రం చేసేవారు. తమ బట్టలకు కావలసిన నూలును తామే వడికేవారు. తమ బట్టలను తామే ఉతుక్కునేవారు. బ్రిటిష్‌వారు మన దేశాన్ని పాలించడం చూసి స్వాతంత్ర్యంకోసం కృషి చేశారు. తమ పోరాటంలో గాంధీగారు నాయకులను, ప్రజలందరినీ ఒకేతాటిమీద నడిపించారు.

గాంధీగారికి ఆయన భార్య కస్తూరిబాయిగారు చేదోడువాదోడుగా ఉండేవారు; స్వాతంత్ర్య పోరాటంలో ఆయనకు సహకరించేవారు.

గాంధీగారు అంటరానితనం మహాపాపం అన్నారు. మానవులందరూ ఒకటేనన్నారు. అందరికీ మేలు జరగాలని కోరుకున్నారు.

సత్యం, అహింస, ఆత్మవిశ్వాసం, ధైర్యం, పట్టుదల అన్నవి గాంధీగారిని గొప్పనాయకులను చేశాయి. అందువల్లనే ఆయన మహాత్ముడు అని పేరుపొందారు.



గుజరాత్‌లోని సబర్మతి ఆశ్రమం

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina53 53 28-08-2012 13:33:02

## ఇవి చేయండి

## I వినండి - ఆలోచించి చెప్పండి



అ) పాఠంలో ఉన్న చిత్రం చూడండి. చిత్రంలో మీకు బాగా తెలిసిన వ్యక్తి ఎవరు? ఆయనను గురించి చెప్పండి.

ఆ) గాంధీగారు సత్య హరిశ్చంద్ర నాటకం చూశారు! మీరెప్పుడైనా నాటకాలూ, నాటికలూ చూశారా? మీరు చూసిన నాటకాలను గురించి చెప్పండి.

ఇ) పొదుపు విషయంలో, గాంధీగారి కథ ద్వారా మీరు ఏమి తెలుసుకున్నారు?

## II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి. రాయండి



అ) కింది చిత్రానికి సంబంధించిన వాక్యాలు మీ పాఠంలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి. వాటిని మీ నోటు పుస్తకంలో రాయండి.



ఆ) "తాము కూడా శ్రవణునిలాగ తల్లిదండ్రులకు, పెద్దలకు సేవ చేయాలని అనుకున్నారు" ఈ వాక్యమున్న పేరా మీ పాఠంలో ఎక్కడుందో చదవండి.



ఇ) పాఠం చదవండి. కింది వాక్యాలు ఒప్పో (✓) తప్పో (×) గుర్తించండి.

1. గాంధీగారి తల్లి పుత్లీబాయి. ( )
2. గాంధీగారు బందరులో పుట్టారు. ( )
3. గాంధీగారు తమ పనులను తామే చేసుకునేవారు. ( )
4. 1969 అక్టోబరు 2వ తేదీన గాంధీగారు జన్మించారు. ( )
5. సబర్మతి ఆశ్రమంలో గాంధీగారు ఉండేవారు. ( )



©SCERT not to be republished
3rd Telugu FL initial pages fina54 54 28-08-2012 13:33:02





ఈ) కింది జాబితాను చదవండి మీరు సొంతంగా చేసుకునే పనులకు " ✓ " ఉంచండి ఇతరుల సహాయంతో చేసుకునే పనులకు " ✗ " ఉంచండి.

| | |
|---|---|
| పళ్ళు తోముకోడం | |
| స్నానం చేయడం | |
| అన్నం తినడం | |
| పాఠశాలకు తయారుకావడం | |
| ఇంటిదగ్గర చదవడం, రాయడం, లెక్కలు చేయడం | |
| సంచిలో పుస్తకాలు సర్దుకోడం | |
| పుస్తకాల సంచి చిరిగిపోతే కుట్టుకోడం | |
| ఆటవస్తువులను సరిగా ఉంచుకోడం | |
| తల దువ్వుకోడం | |

## III ఆలోచించి రాయండి



అ) గాంధీగారిని గురించి సొంతమాటలలో రాయండి.

ఆ) గాంధీజీ పాఠం వల్ల నువ్వు తెలుసుకొన్న విషయాలు ఏమిటి?

ఇ) కిందివాటిని పొదుపుగా, జాగ్రత్తగా వాడుకోవాలి. ఎందువల్ల?

1. నీరు : ..............................................................
..............................................................
..............................................................

2. ఆహారం : ..............................................................
..............................................................
..............................................................



3. విద్యుత్తు : ..............................................................
..............................................................
..............................................................

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina55 55 28-08-2012 13:33:02

## IV పదజాలం



అ) గాంధీగారు చిన్న పెన్సిలు కూడా విలువైనదిగా భావించారు. మరి మీరు ఏ ఏ వస్తువులను విలువైనవిగా భావిస్తారో కింది గీతలలో రాయండి.

........................ ........................ ........................

........................ ........................ ........................

........................ ........................ ........................

ఆ) రాయడానికి ఉపయోగించే వస్తువుల పేర్లు రాసి వాటితో ఏమేమి రాస్తారో వాక్యాలు రాయండి.






ఉదా : పలక మీద బలపంతో పదాలు రాస్తాను.

..................................................................

..................................................................

..................................................................

..................................................................

..................................................................

..................................................................

..................................................................



ఇ) కింది వాక్యాలలో గీత గీసిన పదానికి తగిన అర్థాన్ని ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లలో చూపించండి.

1. పిల్లలకు కథలంటే ఆసక్తి ఎక్కువ.

1. కష్టం 2. ఇష్టం 3. బాధ ( )

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina56 56 28-08-2012 13:33:02

2. తాగే నీటిని వృథా చేయగూడదు.

1. ఆడుకోడం  2. పాడుకోడం  3. అనవసరంగా వాడడం  (   )



3. మన దేశానికి పేరు తెచ్చిన వివేకానందుడు మహనీయుడు.

1. గొప్పవాడు  2. చెడ్డవాడు  3. సామాన్యుడు  (   )

4. నీహారిక జన్మదినంనాడు తరగతి గదిలో అందరికీ చాక్లెట్లు పంచింది.

1. పెండ్లిరోజు  2. సెలవురోజు  3. పుట్టినరోజు  (   )

5. గాంధీజీ అహింస మార్గంలో నడిచి, స్వాతంత్ర్యాన్ని సాధించారు.

1. సంతోషం  2. బాధపెట్టడం  3. హింసలేని  (   )

## V సృజనాత్మకత



అ) గాంధీజీ చిత్రం మీరూ గీయండి. రంగులు వేయండి.



ఆ) గాంధీజీ పాఠంలో తమ పనులు తాము చేసుకున్నారు కదా! వాటిని మీరు అభినయించండి.

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



అ) మీ వస్తువులు ఎక్కడైనా పోగొట్టుకొని తిరిగి ఎవరైనా తెచ్చి ఇస్తే వారికి ఏ ఏ భాషలలో ఏమని చెబుతారో తెలుసా? తెలుసుకొని రాయండి.




తెలుగులో : ధన్యవాదాలు !

హిందీలో : ..............................

ఇంగ్లీషులో : ..............................

ఇతర భాషలలో : ..............................

© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

3rd Telugu FL initial pages fina57 57 28-08-2012 13:33:02



ఆ) సత్యహరిశ్చంద్రుడి కథను తెలుసుకొని చెప్పండి.

ఇ) కింది తేదీల ప్రాముఖ్యాన్ని తెలుసుకొని రాయండి.

| | |
|---|---|
| ఆగష్టు, 15 ........................ | నవంబర్,14 ........................ |
| సెప్టెంబర్, 5 ........................ | జనవరి, 26 ........................ |
| అక్టోబర్, 2 ........................ | ఏప్రిల్,14 ........................ |

## VII భాషను గురించి తెలుసుకుందాం



అ) కింది వాక్యాలు చదవండి.

మా ఊరు రామాపురం.

నేను రేపు ఊరికి వెళతాను.

పై వాక్యాల చివర చుక్క ( . ) ఉంది.

హలో! నేనే వాక్యాంత బిందువును. ప్రతి వాక్యం చివరా నేనుంటాను.



ఇలాంటి చుక్కను **"వాక్యాంత బిందువు"** అంటారు. ఈ వాక్యాంత బిందువునే **"ఫుల్‌స్టాప్"** అంటారు. వాక్యాంత బిందువుంటే ఆ వాక్యం అక్కడికి పూర్తి అర్థం వస్తుందన్నమాట.

ఆ) కింది పేరాను చదవండి. చుక్క ( . ) గుర్తును సరైన చోట ఉంచండి.

రఘు మూడో తరగతి చదువుతున్నాడు ఒక రోజు వర్షం బాగా పడింది వర్షంవల్ల దారి బురదగా ఉంది నడవడానికి చిన్నపిల్లలు ఇబ్బంది పడ్డారు రఘు వాళ్ళ చేతులు పట్టుకుని అందరినీ బడికి చేర్చాడు



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | గాంధీజీని గురించి సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠాన్ని ధారాళంగా చదవగలను. | ఔను / కాదు |
| 3. | గాంధీజీని గురించి సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | గాంధీజీ చిత్రాన్ని గీయగలను. గాంధీజీలా అభినయించగలను. | ఔను / కాదు |

**ఉన్నతమైన ఆదర్శం ఉండటం, దాన్ని చేరుకోడానికి ఓపిక, కష్టపడటం, మన జీవిత సూత్రంగా ఉండాలి - డా ॥ బి.ఆర్. అంబేద్కర్**

©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina58 58 28-08-2012 13:33:02

# పరుగో పరుగు...



అడవిలో ఒక  ఉండేది. అది ఒకరోజు ఒక  కింద నిద్రపోతూ ఉంది. అకస్మాత్తుగా 'దబ్బు'మని చప్పుడు వినిపించింది.  ఉలిక్కిపడి నిద్రలేచింది. చప్పుడు ఎందుకయిందో, అని అటూ ఇటూ చూసింది. మళ్ళీ పడుకుంది. ఇంతలో 'దబ్బు'మని మళ్ళీ చప్పుడయ్యింది. లేచి చుట్టూ చూసింది. ఆకాశం విరిగి పడుతోందని అనుకుంది. వెంటనే భయంతో పరుగెత్తింది. అలా పోతూ ఉంటే దానికి ఒక  కనిపించింది. ,  ను "ఏం జరిగింది? ఎందుకు పరుగెడుతున్నావు?" అని అడిగింది. "ఆకాశం విరిగి పడుతోంది; పరుగెత్తు, పరుగెత్తు," అని  అంది. ,  పరుగెత్తడం మొదలుపెట్టాయి. వీటికి  ఎదురయింది. "ఆగండి! ఆగండి! ఎందుకు పరుగెడుతున్నారు," అని అడిగింది. "ఆకాశం విరిగి పడుతోంది; నువ్వు కూడా పరుగెత్తు," అని  చెప్పింది. , ,  పరుగెత్తసాగాయి. వీటిని ఒక  కలిసింది. "ఏమైంది? ఎందుకు పరుగెడుతున్నారు?" అని  అడిగింది.  "ఆకాశం విరిగి పడుతోంది. అందుకే పరుగెడుతున్నాం, అని చెప్పింది. , ,  తో పాటు  కూడా పరుగెత్తసాగింది. కొంతదూరం పరుగెత్తగానే వాటికి  ఎదురైంది.  వాటిని "ఎందుకు పరుగెడుతున్నారు? ఏమైంది?" అని అడిగింది. "ఆకాశం విరిగి పడుతోంది.

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina59 59 28-08-2012 13:33:02

అందుకే పరుగెడుతున్నాం.” అని  రొప్పుతూ చెప్పింది.  ఆశ్చర్యపోయింది. “ఆకాశం విరిగి పడ్డప్పుడు నువ్వు చూశావా?” అని  అడిగింది. “నేను చూడలేదు. నాకు  చెప్పింది.” అని  అంది.  “ఆకాశం విరిగి పడ్డప్పుడు నువ్వు చూశావా?” అని  ని అడిగింది. “నాకు  చెప్పింది,” అని అంది.  ను అడిగితే, నాకు  చెప్పింది, అని అంది.

“ఆకాశం విరిగి పడిందని నీకు ఎలా తెలుసు? నువ్వు చూశావా?” అని   ను అడిగింది. అప్పుడు  ఇలా చెప్పసాగింది: “నేను  కింద నిద్రపోతున్నప్పుడు దబ్బుమనే శబ్దం వినిపించింది. ఆకాశం విరిగి పడింది,” అని చెప్పింది. “ఆ  కిందికి వెళ్ళి చూద్దాం!” అని  అంది. , , , ,  అన్నీ కలిసి  దగ్గరకు వెళ్ళి చూశాయి. అక్కడ ఒక పెద్ద  కనిపించింది. ఇంతలో దబ్బుమని ఇంకొక  కింద పడింది. వెంటనే  “అదుగో! మళ్ళీ చప్పుడయ్యింది. ఆకాశం విరిగి పడుతోంది; పరుగెత్తండి,” అంది. వెంటనే   ను చూపిస్తూ, “ఇదేనా విరిగిపడ్డ నీ ఆకాశం?” అని  తో అంది.  సిగ్గుపడింది. మిగిలిన జంతువులు తమ తెలివితక్కువతనానికి ముసిముసిగా నవ్వుకున్నాయి.



3rd Telugu FL initial pages fina60 60 28-08-2012 13:33:02

యూనిట్ 3

# 7. సహకారం

చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి




★ చిత్రంలోని పిల్లలు ఏం చేస్తున్నారు?

★ కుక్క కాలికి ఎందుకు కట్టు కడుతున్నారు?

★ మీరెప్పుడైనా ఇలా వేటికైనా, ఎవరికైనా సహాయం చేశారా?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.

 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

3rd Telugu FL initial pages fina61 61 28-08-2012 13:33:02



అందమైన కుందేలు
ఆటలాడుకుందామని
ఒంటరిగా రాతినెక్కి
గంతులేయబోయింది

ఎగిరి జారి పడిపోయె
కాలేమో విరిగిపోయె
లబలబమని మొత్తుకుంది
కదలలేక ఏడ్చింది

పిచ్చుకమ్మ చూసింది
పిల్లికెళ్లి చెప్పింది
పిల్లిమామ పరిగెత్తి
కొంగమ్మకు చెప్పింది

అందరు పరుగెత్తుకొచ్చి
కుందేలును లేవదీసి
తన ఇంటికి చేర్చిరి
వైద్యుని పిలిపించిరి



డాక్టరు ఎద్దన్న వచ్చి
సిస్టరు చిలుకమ్మ వచ్చి
గాయాలను కడిగేసి
పసరుమందు వేసిరి

కర్రముక్క కట్లు కట్టి
కాలిచుట్టు బట్ట చుట్టి
కంగారుపడకనిరి
కదలకుండ ఉండమనిరి



© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina62 62 28-08-2012 13:33:02



కోడిపిల్ల, కొంగపిల్ల
కాకిపిల్ల, కొంటెకోతి
పలుకరించ వచ్చాయి
పండ్లు తెచ్చి ఇచ్చాయి

కొంటెకోతి ముందుకొచ్చి
కాలు పట్టి లాగిచూసి
కలవరమే వద్దంటూ
కబుర్లెన్నో చెప్పబోయె

పరామర్శ ఏమోగాని
ప్రాణాలే పోయాయని
గిలగిలమని కొట్టుకొని
వలవల కుందేలు ఏడ్చె

ఇరుగు పొరుగు, నేస్తాలను
బంధువులను చూసి చెప్పె
మీరందరు లేకపోతె
నా గతి ఏమగునో కదా !

పులిరాజో, వనరాజో
నన్ను చేయు ఫలహారం
మీ సాయంవల్ల నేను
బతికి బట్టకట్టాను

ఎప్పటికీ మరువనమ్మ
మీ అందరి మమకారం
కష్టసుఖములయందు
కావాలి సహకారం

© SCERT not to be republished

## ఇవి చేయండి

### I వినండి - ఆలోచించి చెప్పండి



అ) పాఠంలో ఉన్న బొమ్మ చూడండి. బొమ్మలో ఎవరెవరు ఏం చేస్తున్నారో చెప్పండి.

ఆ) గేయాన్ని రాగంతో పాడండి. అభినయించండి.

ఇ) గేయకథను సొంతమాటల్లో చెప్పండి.

ఈ) మీ మిత్రుడికి జ్వరం వస్తే అతన్ని ఎలా పలకరిస్తారు ?

ఉ) మీరు ఆడుకొనేటప్పుడు ఎవరికైనా దెబ్బ తగిలితే ఏం చేస్తారు ?

### II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి - రాయండి.



అ) గేయంలో కింది పదాలను చదవండి. ఇలాంటి ప్రాసపదాలను మరికొన్నిటిని గుర్తించి గీత గీయండి.

| | |
|---|---|
| పడిపోయె | చూసింది |
| విరిగిపోయె | చెప్పింది |

ఆ) కింది వాక్యాలకు తగిన గేయపంక్తులను గుర్తించి చదవండి.

1. కుందేలుకు జరిగిన ప్రమాదాన్ని గురించి పిచ్చుక తనవాళ్ళతో చెప్పింది.
2. కుందేలుకు డాక్టరు వైద్యం చేయడం.
3. వచ్చినవాళ్ళు కుందేలును పలకరించడం.
4. చివరికి అందరితో కుందేలు మాట్లాడిన మాటలు.

ఇ) కింది వాక్యాలు తారుమారైనాయి. గేయం చదివి సరిచేసి రాయండి.



కదలకుండ ఉండమనిరి

కాలిచుట్టు బట్ట చుట్టి

కంగారుపడకనిరి

కర్రముక్క కట్లు కట్టి

........................

........................

........................

........................



© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina64 64 28-08-2012 13:33:02

## III ఆలోచించి రాయండి



అ) గాయపడ్డ కుందేలు దగ్గరికి ఎవరూ రాకపోతే కుందేలుకు ఏం జరిగి ఉండేది ?

ఆ) కుందేలు పడిపోయినప్పుడు మీరు అక్కడే ఉంటే ఎలా సహాయం చేసేవారు ?

ఇ) గేయకథను మీ సొంతమాటల్లో రాయండి.

ఈ) "ఎప్పటికి మరువనమ్మ మీ అందరి మమకారం" అని కుందేలు ఎందుకన్నది?

ఉ) "కష్టసుఖాల యందు కావాలి సహకారం" అని గేయంలో ఉంది కదా? దీనివల్ల మీరేమి తెలుసుకున్నారు?

ఊ) ఈ పాఠానికి ఇంకా ఏం పేరు పెట్టవచ్చు? ఎందుకు?

## IV పదజాలం



అ) కింది పదాలను చదవండి. సరైన పదాలతో జతపరచండి. వాక్యంగా రాయండి.



| | | |
|---|---|---|
| 1. | లబలబ | నడిచింది |
| 2. | గిలగిల | రాలింది |
| 3. | వలవల | మొత్తుకుంది |
| 4. | జలజల | ఏడ్చింది |
| 5. | చకచక | కొట్టుకుంది |
| 6. | జరజర | పాకింది |

ఉదా : కుందేలు కాలి నొప్పితో లబలబ మొత్తుకుంది.

ఆ) కిందిపదాలను సరైన అర్థాన్ని ఇచ్చే పదాలతో జతపరచండి.

| | | |
|---|---|---|
| 1. | పరామర్శ | స్నేహితులు |
| 2. | ఇరుగుపొరుగు | ప్రేమ |
| 3. | నేస్తాలు | పలకరించడం |
| 4. | సహకారం | చుట్టుపక్కలవాళ్ళు |
| 5. | బంధువులు | సహాయం |
| 6. | మమకారం | చుట్టాలు |





© SCERT not to be republished

3rd Telugu FL initial pages fina65 65 28-08-2012 13:33:02

### ఇ) కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు వచనాలను మార్చి రాయండి.

ఉదా : పిల్లలు ఆట ఆడారు — పిల్లలు ఆటలు ఆడారు

1. చెట్టు మీద పిచ్చుకలు ఉన్నాయి. ..........................................
2. రాధిక మొక్క నాటింది. ..........................................
3. మామయ్య పండు తెచ్చాడు. ..........................................
4. రంగడు సినిమా చూశాడు. ..........................................
5. డాక్టరు మందుబిళ్ళ ఇచ్చాడు. ..........................................

## V సృజనాత్మకత





అ) గేయానికి సంభాషణలు రాయండి. నాటకీకరణ చేయండి.

ఆ) గేయంలోని జంతువుల మాస్క్ (ముసుగు)లను తయారు చేయండి.

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు





అ) మనకు గాయమైతే బాధపడతాం కదా! మరి జంతువులకు, చెట్లకు గాయాలైతే అవి కూడా బాధపడతాయా? ఆలోచించి చెప్పండి. వాటిపట్ల మన ప్రవర్తన ఎలా ఉండాలో చెప్పండి.

## VII భాషను గురించి తెలుసుకుందాం

అ) కింది కథను చదవండి ( . ) గుర్తును సరైన చోట ఉంచండి.



ఒక అడవిలో ఏనుగు,సింహం, నక్క , కుందేలు మొదలైన జంతువులు ఉన్నాయి ఒకరోజు నక్క కుందేలు కలిసి సింహాన్ని చూడడానికి వచ్చాయి విశేషాలేమిటి అని సింహం అడిగింది “రాజా! మన అడవికి కొత్తగా కొన్ని జంతువులు వచ్చాయి” అని చెప్పాయి



**నేనివి చేయగలనా?**



| | | |
|---|---|---|
| 1. | గేయాన్ని లయబద్ధంగా పాడగలను. అభినయించగలను. | ఔను / కాదు |
| 2. | గేయకథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 3. | కథను సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | కథకు సంభాషణలు రాసి నాటకీకరణ చేయగలను. | ఔను / కాదు |

**విద్య, డబ్బు ఉన్నవాడికంటే గర్వంలేనివాడు, ఇతరులకు సహాయం చేసేవాడే గొప్పవాడు - విదురుడు**

©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina66 66 28-08-2012 13:33:02

**యూనిట్ 2**

# 8. ఆరోగ్యమే మహాభాగ్యం

## చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



- ★ చిత్రంలో ఎవరెవరు ఉన్నారు? ఏం చేస్తున్నారు?
- ★ పిల్లలు ఎక్కడ ఆడుకుంటున్నారు? దీనివల్ల ఏం జరుగుతుంది?
- ★ మంచంమీద ఉన్నవారు ఎలా ఉన్నారు? వాళ్లు అలా ఎందుకున్నారు?

**పిల్లలకు సూచనలు :**

- ★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.
- ★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.
- ★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



3rd Telugu FL initial pages fina67 67 28-08-2012 13:33:02

బడిగంట గణగణమని మోగింది. పిల్లలు బిలబిల మంటూ బళ్ళోకి వచ్చారు. వరసల్లో నిలబడ్డారు. ప్రార్థనాసమావేశం మొదలైంది. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతున్నారు.

"మనకు ఈ వారమంతా 'పరిశుభ్రతా వారోత్సవాలు' జరుగుతాయి. రేపు మన పాఠశాలకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంవారు వస్తారు. వారు ఇక్కడ సమావేశం ఏర్పాటుచేస్తారు. కాబట్టి మీరందరూ మీ మీ తరగతి గదులను, పరిసరాలను శుభ్రంచేసుకోవాలి. తరగతిని అలంకరించుకోవాలి. చక్కగా ఉన్న తరగతికి బహుమానం ఉంటుంది," అని తెలిపారు. ప్రార్థనాసమావేశం ముగిసింది.

పిల్లలందరూ వాళ్ళ వాళ్ళ తరగతి గదులను చకచక శుభ్రంచేస్తూ చాలా హడావిడిగా ఉన్నారు. శారదా టీచరు పిల్లలకు సూచనలు ఇస్తున్నారు. పిల్లలు బూజులు దులిపారు. పనికిరాని వస్తువులను పోగుచేసి ఒకచోట చేర్చారు. చెత్తనంతా తీసి చెత్తకుప్పలో వేశారు. వాళ్ళ వాళ్ళ తరగతి గదులను చక్కగా అలంకరించుకొన్నారు.

సమావేశానికి కావలసిన ఏర్పాట్లను ప్రధానోపాధ్యాయులు స్వయంగా చూస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంనుంచి వైద్యాధికారి, ఆరోగ్య కార్యకర్త వచ్చారు. గ్రామ సర్పంచిగారు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు అందరూ సమావేశానికి వచ్చారు. ప్రధానోపాధ్యాయులు అందరికీ స్వాగతం చెప్పారు. సమావేశం ఎందుకు ఏర్పాటుచేశారో శారదాటీచరు చెప్పారు.

తరవాత ఆరోగ్య కార్యకర్త మాట్లాడుతూ, "మనం ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రమైన అలవాట్లను పాటించాలి. అంటే, రోజూ చక్కగా స్నానంచేయాలి. ఉతికిన బట్టలు వేసుకోవాలి. తల దువ్వుకోవాలి. వారానికి ఒకసారైనా తలంటుస్నానం చెయ్యాలి. గోళ్ళు కత్తిరించుకోవాలి. పెరిగిన గోళ్ళలోకి మట్టి చేరుతుంది. అది మనం తినే ఆహారంలో కలుస్తుంది. ఆ ఆహారంవల్ల మనకు జబ్బులు వస్తాయి. భోజనానికి ముందు చేతులు కడుక్కోవాలి. బయట తిరిగేటప్పుడు తప్పనిసరిగా చెప్పులు వేసుకోవాలి.



©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina68 68 28-08-2012 13:33:02

బయట తిరిగి వచ్చిన తరవాత కాళ్ళను తప్పకుండా నీళ్ళతో కడుక్కోవాలి," అని చెప్పారు.



తరవాత వైద్యాధికారి మాట్లాడారు. "జబ్బులు వస్తే వైద్యానికి ఎంతో ఖర్చవుతుంది. అవి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంటిచుట్టూ మురికినీటి గుంటలు, చెత్తాచెదారం ఉంటే దోమలు ఎక్కువ అవుతాయి. దోమలు కుట్టడంవల్ల మలేరియా, డెంగ్యూ జ్వరాలు వస్తాయి. మనం తాగే నీరు కూడా ఎన్నో జబ్బులకు కారణమవుతుంది. కాబట్టి కాచి, చల్లార్చి, వడబోసిన నీటిని తాగాలి," అని చెప్పారు.

చివరగా, గ్రామ సర్పంచిగారు మాట్లాడారు. మన ఇంటి పరిసరాలే కాకుండా వీధులు, బడి పరిసరాలు, మంచినీటి కుళాయిల దగ్గర కూడా శుభ్రంగా ఉండాలి. వైద్యాధికారి, ఆరోగ్య కార్యకర్త చెప్పిన విషయాలన్నీ అందరూ తెలుసుకోవాలి. మనతోపాటు మన ఇరుగుపొరుగువాళ్ళకు కూడా ఆరోగ్యం, పరిశుభ్రతలను గురించి తెలియజేయాలి. అప్పుడే అందరం ఆరోగ్యంగా ఉంటాం. మన గ్రామాన్ని "సంపూర్ణ పారిశుద్ధ్య గ్రామం"గా గుర్తిస్తారు అని ముగించారు. ప్రధానోపాధ్యాయులు బాలల సంఘాలలో ఆరోగ్య పరిశుభ్రతా సమితివాళ్ళు చేయవలసిన పనులను గురించి మరొకసారి గుర్తుచేశారు. వచ్చినవాళ్ళందరికీ కృతజ్ఞతలు చెప్పారు.



తరగతి గది అలంకరణలో మూడో తరగతి పిల్లలకు బహుమతి వచ్చింది. అక్కడికి వచ్చినవాళ్ళందరూ వాళ్ళను అభినందించారు.



© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina69 69 28-08-2012 13:33:03

## ఇవి చేయండి

## I వినండి - ఆలోచించి చెప్పండి



అ) పాఠం చిత్రం చూడండి. చిత్రంలో పిల్లలంతా ఏం చేస్తున్నారు? ఎందుకు చేస్తున్నారు?

ఆ) మీ ఇంటిని, బడిని మీరు ఎలా శుభ్రంగా ఉంచుకొంటారు ?

ఇ) మీ పాఠశాలను ఎప్పుడెప్పుడు అలంకరిస్తారు ? మీ ఇంట్లో ఎప్పుడు ఇలా చేస్తారో చెప్పండి.

## II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి. రాయండి



అ) కింది పేరా చదవండి. పిల్లలు ఏ రోజున ఏం చేశారో రాయండి.

నా పేరు చందు. నేను మూడో తరగతి చదువుతున్నాను. నేను ఆరోగ్య పరిశుభ్రతా సమితిలో సభ్యుణ్ణి. మా పాఠశాలలో సోమవారంనాడు పిల్లల దంతాలను పరిశీలిస్తాం. మంగళవారంనాడు పిల్లల జుట్టు పరిశీలిస్తాం. బుధవారం కళ్ళు పరిశీలిస్తాం. గురువారం గోళ్ళు పరిశీలిస్తాం. శుక్రవారం కాళ్ళూ చేతుల పరిశుభ్రతను పరిశీలిస్తాం. శనివారంనాడు పిల్లల పుస్తకాలను పరిశీలిస్తాం.



ఉదా : సోమవారం : పిల్లల దంతాలు పరిశీలిస్తారు.

మంగళవారం : ........................................................

బుధవారం : ........................................................

గురువారం : ........................................................

శుక్రవారం : ........................................................

శనివారం : ........................................................

అ) పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.



1. పరిశుభ్రతా వారోత్సవాల కోసం ఏం చేయాలని ప్రధానోపాధ్యాయులు చెప్పారు?
2. పిల్లలంతా వాళ్ళ తరగతి గదులను ఎలా అలంకరించుకొన్నారు?
3. వైద్యాధికారి పిల్లలనుద్దేశించి ఏమి మాట్లాడారు?
4. మనం ఆరోగ్యంగా ఉండాలంటే ఏం చేయాలి?



3rd Telugu FL initial pages fina70 70 28-08-2012 13:33:03

## III ఆలోచించి రాయండి



అ) మన బడిని పరిశుభ్రంగా ఉంచాలంటే

| ఏం చెయ్యాలి | ఏం చెయ్యగూడదు |
|---|---|
| | |



ఆ) నా ఆరోగ్యంకోసం నే నేం చేస్తానంటే

ఉదా : ప్రతి రోజూ స్నానం చేస్తాను.



ఇ) ఇంటిని శుభ్రంచేయడానికి ఏ ఏ వస్తువులు అవసరం అవుతాయో రాయండి.

ఈ) ఏ ఏ రోజులలో మీ ఇంట్లో అన్ని సామాన్లూ తీసి శుభ్రంచేస్తారు ? ఆ రోజు ఎందుకు ముఖ్యమైనది?

## IV పదజాలం



అ) కింది పదాలు ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి

ఉదా : జ్వరం - డాక్టరు

నాకు జ్వరంగా ఉందని డాక్టరు దగ్గరికి వెళ్ళాను.

1. రాజు - ఉంగరం ........................................................
2. మొక్క - పువ్వు ........................................................
3. అమ్మ - పాలు ........................................................
4. బడి - గంట ........................................................
5. వల - చేప ........................................................

ఆ) కింది పదాలను చదవండి. సరైన ప్రాసపదాన్ని ఖాళీలో రాయండి. చదవండి.

(మొక్క , నక్క , రెక్క , ముక్క , తొక్క ,చుక్క , చెక్క ,)

ఉదా : కొబ్బరి ముక్క





| | |
|---|---|
| అరటి .................. | గంధపు................. |
| పక్షి .................. | చక్కని.................. |
| గులాబి .................. | టక్కరి.................. |

©SCERT not to be republished

## V సృజనాత్మకత



అ) ఇల్లు – ఇంటిచుట్టూ పూలమొక్కలు, కొబ్బరిచెట్లు ఉన్నట్లు బొమ్మ గీయండి. రంగులు వేయండి. దాన్ని గురించి రాయండి.

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు





అ) కింది నినాదాలు చదవండి.

"ఆరోగ్యమే మహాభాగ్యం"

"పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు"

'ఆరోగ్యం – పరిశుభ్రత' మీద ఇలాంటి నినాదాలను సేకరించండి లేదా సొంతంగా రాయండి.

## VII భాషను గురించి తెలుసుకుందాం



అ) కింది వాక్యం చదవండి. పేర్లమధ్య ఉన్న గుర్తును పరిశీలించండి.

"పూజిత, రోజీ, ఇక్బాల్ పరుగున బస్సు దగ్గరకు వచ్చారు."




మనం మాట్లాడేటప్పుడు స్వల్పంగా విరామం ఇచ్చేచోట ( , ) స్వల్పవిరామ చిహ్నం (కామా) ఉంచుతాం.

ఆ) కింది పేరాను చదవండి. (, ) గుర్తును సరైన చోట ఉంచండి.

రజని రహీమ్ కవిత మేరి గౌరి మనీష తోటకు వెళ్ళారు. వాళ్ళకు ఆ తోటలో పిచ్చుకలు రామచిలుకలు కోకిలలు కనిపించాయి వాటికి జామపండ్లు పెడితే ఆనందంగా తిన్నాయి.



### నేనివి చేయగలనా?



1. పరిశుభ్రంగా ఉండడానికి మేము ఏమేమి చేయాలో చెప్పగలను. ఔను / కాదు
2. పాఠాన్ని ధారాళంగా చదవగలను. ఔను / కాదు
3. పరిశుభ్రంగా ఉండడానికి ఏమేం చేయాలో రాయగలను. ఔను / కాదు
4. సూచనల ప్రకారం బొమ్మ గీయగలను. దాన్ని గురించి రాయగలను. ఔను / కాదు

**నేటి తెలివైన నిర్ణయమే రేపటి భవిష్యత్తుకు పునాది – గాంధీజీ**

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina72 72 28-08-2012 13:33:03

యూనిట్ 2

# 9. మన పండుగలు

**చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి**



★ చిత్రంలో ఏమేమి కనిపిస్తున్నాయి? ఇవి దేనికి సంబంధించినవి?

★ చిత్రంలో ఎవరెవరున్నారు? ఏం చేస్తున్నారు?

★ పిల్లలు క్రిస్మస్ తాతతో ఏం మాట్లాడుతున్నారు?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

3rd Telugu FL initial pages fina73 73 28-08-2012 13:33:03

(టీచర్‌గారు తరగతిలోకి వచ్చారు. పాఠం చెప్పడానికి ముందు హైదర్‌ని చూశారు)

**టీచరు** : హైదర్! ఈమధ్య నువ్వు బడికి సరిగా రాలేదెందుకని?

**హైదర్** : రాజస్థాన్ పోయాను టీచర్!

**టీచరు** : రాజస్థానా? ఎందుకు?

**హైదర్** : అక్కడ **అజ్మీర్ దర్గా** షరీఫ్ ఉర్సుకు పోయాను టీచర్!

**టీచరు** : దర్గా అంటే ఏమిటో తెలుసా ?

**హైదర్** : నాకు తెలియదు టీచర్ !




**టీచరు** : వలీలకు ముస్లిములు కట్టే సమాధులను దర్గాలంటారు. వలీలు చనిపోయిన రోజున జరిపే ఉత్సవాన్ని **'ఉర్సు'** అంటారు. అజ్మీర్ దర్గాలో ఇస్లాం కాలమానం ప్రకారం రజ్జబ్ నెల 1వ తేదీ నుంచి 6వ తేదీ వరకు **'ఉర్సు'** ఉత్సవాలు జరుగుతాయి.

**కిరణ్** : రాబర్టు వేలాంగినికి పోయి వచ్చాడు టీచర్!

**టీచరు** : వేలాంగినిలో ఏముంది రాబర్ట్?

**రాబర్ట్** : **వేలాంగిని** తమిళనాడులో ఉంది. అక్కడ మేరీమాత గుడి ఉంది. అక్కడ జాతర బాగా జరుగుతుంది టీచర్!

**టీచరు** : మన రాష్ట్రంలో విజయవాడ దగ్గర గుణదలలో కూడా మేరీమాత గుడి ఉంది తెలుసా?

**రాబర్ట్** : తెలుసు టీచర్! నేను ఆ గుడికి వెళ్ళాను.




**టీచర్** : కిరణ్! నువ్వెక్కడికి వెళ్ళావు?

**కిరణ్** : నేను బెంగాల్ వెళ్ళాను టీచర్! అక్కడ మా నాయన జనపనార మిల్లులో పనిచేస్తాడు. దసరా సెలవుల్లో అక్కడ దుర్గాపూజ బాగా జరుగుతుంది.

**టీచరు** : ఔను. ఆ పది రోజులూ అక్కడ జరిగే దుర్గాపూజను **'శారదోత్సవాలు'** అంటారు.

**వనిత** : మా దగ్గర దసరాకు బొమ్మల కొలువు పెడతారు.

**జయ** : మరి మన దగ్గర దసరా సెలవుల్లో బతుకమ్మ పండుగ కూడా చేస్తాం గదా!

**టీచరు** : ఔను. కొన్ని ప్రాంతాలలో దసరాకు **బొమ్మల కొలువు** పెడతారు. **బతుకమ్మ పండుగ** తెలంగాణా ప్రాంతంలో ఘనంగా జరిగే పండుగ. ప్రత్యేకంగా ఇది స్త్రీల పండుగ. అసలు **బతుకమ్మ పండుగ** ఎలా మొదలైందో మీకు తెలుసా?

**వనిత** : తెలియదు టీచర్! మీరు చెప్పండి.



3rd Telugu FL initial pages fina74 74 28-08-2012 13:33:03



**టీచరు** : చోళరాజు ధర్మాంగదుడు ఈ ప్రాంతాన్ని పాలించేవాడు. ఆయన భార్య పేరు సత్యవతి. వాళ్ళ కొడుకులు యుద్ధాల్లో చనిపోయారు. అప్పుడు వాళ్ళు లక్ష్మీదేవిని పూజిస్తే ఆమె వాళ్ళింట్లో అమ్మాయిగా పుట్టింది. ఆమె అయినా సుఖంగా బతకాలని ఆమెకు వాళ్ళు **'బతుకమ్మ'** అని పేరు పెట్టారట.

**జయ** : కథ భలేగా ఉంది టీచర్!

**టీచరు** : ఇంకో కథేమిటంటే, దసరాకు ముందు వచ్చే అమావాస్యను **'మహాలయ అమావాస్య'** **'పితృ అమావాస్య'** లేదా **'పెతరమాస'** అంటారు. దుర్గాదేవి గొప్ప యుద్ధం చేసి మహిషాసురుణ్ణి ఓడించింది. ఆ మర్నాడు యుద్ధంలో అలసిపోయి గౌరీమాత నిద్రపోయింది. ఆమెను లేపడానికి ఆడవాళ్ళంతా పాటలు పాడి పూజలు చేస్తే ఆమె విజయదశమి రోజున లేచింది. **'పెతరమాస'** నుంచి బతుకమ్మ పండుగ మొదలై తొమ్మిది రోజుల తరవాత ముగుస్తుంది.

**జయ** : గౌరీమాతకు పూలంటే ఇష్టం. అందుకని శరదృతువులో వచ్చే ఈ పండుగలో బతుకమ్మను పూలతో పేరుస్తారు. బతుకమ్మ అంటే సాక్షాత్తు గౌరమ్మే కదా! నా కిద్దరు అన్నలు టీచర్! ఈ పండుగ రోజుల్లో ప్రతి రోజునా వాళ్ళు చాలా పూలు తెస్తారు. చాలా చాలా పూలు తెస్తారు. వాటి పేర్లు నాకు తెలియవు. మీరు చెప్తరా టీచర్?

**టీచరు** : బతుకమ్మను పేర్చడానికి తంగేడుపూలు, బంతిపూలు, గునుగుపూలు, కనకాంబరాలు, గన్నేరు, గోరెంక, సలిమల్లె, మంకెన, గులాబి, గుమ్మడి పూలు వాడతారు. తెచ్చిన పూలను పళ్ళెంలో గుండ్రంగా అంచు వెంబడి గోడ కట్టినట్లు పేరుస్తారు. బతుకమ్మ నిలవడానికి మధ్యలో ఆముదపు ఆకులు, గుమ్మడి, కాకర, బీరతీగ ఆకులు ముక్కలు చేసి నింపుకుంటూ పూలను గోపురంలాగా నిలబెడతారు. మొట్టమొదటి బతుకమ్మను **'ఎంగిలిపువ్వు బతుకమ్మ'** అంటారు. ఆ తర్వాత వరసగా మరో ఎనిమిది రోజులు బతుకమ్మను పేరుస్తారు. చివరి రోజు అష్టమి నాడు పెద్దగా పేర్చే బతుకమ్మను **'పెద్ద బతుకమ్మ'** లేదా **'చద్దుల బతుకమ్మ'** అంటారు. బతుకమ్మ అంటే బతుకు నిచ్చే తల్లి అని అర్థం.



**వనిత** : నాకు తెలుసు టీచర్! మా ఇంట్లో ముందరి గుమ్మానికి ఎదురుగా ఉన్న గోడదగ్గర పీటవేసి బతుకమ్మను ఉంచుతాం. అగరొత్తులు ముట్టిస్తాం. ఎదురుగా పళ్ళెంలో పసుపుముద్ద పెడ్తాం. పసుపుముద్దనే గౌరమ్మ అంటాం.



**కిరణ్** : ఔను ! ఇంట్లో ఉన్న పప్పులు, నువ్వులతో ఫలహారాలు చేసి దేవతకు పెడతారు కదా టీచర్!

**టీచరు** : బాగానే గమనించావు కిరణ్! ఇలా చద్దుల బతుకమ్మను తీసుకొని ఊళ్ళోని

© SCERT not to be republished

అమ్మలక్కలు అందరూ  కలిసి చెరువుకట్ట దగ్గరకో, గుడి దగ్గరకో చేరతారు. బతుకమ్మ చుట్టూ చేరి చప్పట్లు కొడుతూ, పాడుతూ, ఆడతారు. తరవాత బతుకమ్మలను చెరువు నీటిలో విడిచిపెడతారు. బతుకమ్మ నీళ్ళమీద తేలుకుంటూ పోతుంది.

**వనిత** : బతుకమ్మ దేవతను పూజిస్తే కలిగే లాభం ఏమిటి?

**టీచరు** : బతుకమ్మను కొలిస్తే వాళ్ళ కోరికలు తీరుతాయనీ, ఆయుర్దాయం, సకల సంపదలు  కలుగుతాయనీ ఆడవాళ్ళ నమ్మకం. నీళ్ళలో వదిలే ముందు పాడే బతుకమ్మ పాట చాలా బాగుంటుంది.

**అందరు** : మీరు పాడండి టీచర్! మేమందరం వింటాం.

**టీచరు** : అయితే వినండి!



| | |
|---|---|
| **బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో !** | **బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో** |
| **శ్రీ గౌరి నీ పూజ ఉయ్యాలో** | **చేయ బూనితినమ్మ ఉయ్యాలో** |
| **కాపాడి మమ్మేలు ఉయ్యాలో** | **కైలాసరాణివే ఉయ్యాలో** |
| **శాంకరీ పార్వతి ఉయ్యాలో** | **శంభుని రాణివే ఉయ్యాలో** |
| **తల్లి నిన్నిప్పుడు ఉయ్యాలో** | **ధ్యానింతుమమ్మరో ఉయ్యాలో** |
| **కలహంస నడకల ఉయ్యాలో** | **కలికిరాణీవమ్మ ఉయ్యాలో** |
| **సింహపీఠంబున ఉయ్యాలో** | **చెలియకూర్చుందమ్మ ఉయ్యాలో** |

అంటూ పాడతారు. ఇలాంటి పాటలు చాలా ఉన్నాయి. ఈ పాటలో 'ఉయ్యాలో' వంటి మాటలు మళ్ళీ మళ్ళీ చేర్చి పలకడంవల్ల పాటకు లయ వస్తుంది.

**వనిత** : టీచర్ ! ఈ పాటలు వింటూంటే ఎప్పుడెప్పుడు ఈ ఆటను చూద్దామా అనిపిస్తున్నది. ఎప్పుడు ఆడతారు?

**టీచరు** : సాయంత్రం అందరం కాలవ గట్టుకు వెళ్దాం. అక్కడ చాలా బతుకమ్మలను చూడవచ్చు. వాళ్ళతో కలిసి మనం పాడవచ్చు, ఆడవచ్చు.

**వనిత** : సరే టీచర్!



3rd Telugu FL initial pages fina76 76 28-08-2012 13:33:03

## ఇవి చేయండి

### I వినండి - ఆలోచించి చెప్పండి



(అ) పాఠం చిత్రం చూడండి. చిత్రంలో పిల్లలు టీచరుతో ఏం మాట్లాడుతున్నారో ఊహించండి.

(ఆ) బతుకమ్మ పండుగను గురించి విన్నారు కదా ! మీరు ఏయే పండుగలు ఎలా జరుపుకొంటారో చెప్పండి ?

(ఇ) పాఠంలో దసరా సెలవుల్లో పిల్లలు ఎవరెవరు ఎక్కడ గడపడానికి వెళుతున్నారు? మీరైతే ఎక్కడికి వెళతారు ?

(ఈ) బొమ్మల కొలువులలో ఏ ఏ బొమ్మలు పెట్టుకుంటారు ?

(ఉ) పాఠంలో ఉన్న బతుకమ్మ పాటను లయబద్ధంగా పాడండి.

### II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి. రాయండి.



(అ) పాఠాన్ని బాగా చదవండి. పాఠంలో పండుగ గురించి చెప్పిన వాక్యాల కింద గీతలు గీయండి.

(ఆ) కింది మాటలు ఎవరు ఎవరితో అన్నారు ?

(1) అజ్మీర్ దర్గా షరీఫ్ ఉర్సుకు పోయాను.

(2) గౌరీమాతకు పూలంటే ఇష్టం.

(3) దసరా పండుగలో బొమ్మల కొలువు పెడతారు.

(4) పప్పులు, నువ్వులతో ఫలహారాలు చేసి దేవతకు పెడతారు.

(5) బతుకమ్మను బతుకునిచ్చే తల్లి అంటారు.

(6) అక్కడ మేరీమాత గుడి ఉంది.



(ఇ) పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?

(1) అజ్మీర్ దర్గా ఉర్సు ఎప్పుడు జరుగుతుంది?

(2) దసరా సెలవుల్లో ఏ ఏ ప్రాంతం వారు ఏ ఏ పండుగలు జరుపుకుంటారు?

(3) బతుకమ్మను ఏ ఏ పూలతో తయారు చేస్తారు?

(4) మేరీమాత గుడులు ఎక్కడెక్కడ ఉన్నాయి?

(5) బతుకమ్మ పండుగరోజున ఏమేమి చేస్తారు?



© SCERT not to be republished

3rd Telugu FL initial pages fina77 77 28-08-2012 13:33:03

## III ఆలోచించి రాయండి



(అ) మీకు నచ్చిన పండుగను ఎలా జరుపుకొంటారో సొంతమాటల్లో రాయండి.

(ఆ) పండుగల రోజున మీరు, మీ ఇంట్లోవాళ్ళు ఏమేం చేస్తారు ?

(ఇ) వచ్చే దసరా సెలవులకు మీరెక్కడికి వెళ్ళాలనుకొంటున్నారు? ఏం చేయాలనుకుంటున్నారో రాయండి ?

## IV పదజాలం





(అ) కింది పండుగల పేర్లు చదవండి. వాటిలో మీరు జరుపుకొనే పండుగలకు '◯' చుట్టండి. వాటితో ఒక వాక్యం రాయండి.

| | | | |
|---|---|---|---|
| వినాయక చవితి | బక్రీద్ | గుడ్ ఫ్రైడే | శ్రీరామనవమి |
| రంజాన్ | దీపావళి | క్రిస్మస్ | మొహర్రం |
| రాఖీపున్నమి | సంవత్సరాది | దసరా | |
| హోలీ | బతుకమ్మ | సంక్రాంతి | |



ఉదా : వినాయక చవితి రోజున వినాయకుని పూజిస్తారు.

ఆ) వాక్యంలో దాగి ఉన్న పదాలను గుర్తించండి. రాయండి.



ఉదా : బలపాలులో 'తాగేవి' పాలు

1. పకోడిలో 'గుడ్లు' పెట్టేది ...........
2. భాగహారంలో 'నగ' ...........
3. అరవిందు ఇంటికి వచ్చాడులో 'విశేష భోజనం' ...........

## V సృజనాత్మకత



(అ) ఈ కింది పాటను చూడండి. పొడిగించి రాయండి.

ఒక్కేసి పూవేసి చందమామ
ఒక్క ఝాము ఆయే చందమామ
ఒక్క ఝాము ఆయే చందమామ
శివపూజ వేళాయే చందమామ
శివపూజ వేళాయే చందమామ
శివుడింక రాడాయే చందమామ
రెండేసి ____________
రెండు ఝాములు ____________

©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina78 78 28-08-2012 13:33:03



(ఆ) ఒక చార్టు మీద మీకు నచ్చిన బొమ్మ గీయండి. దానిమీద పూలను అతికించండి. దాన్ని గురించి గేయం రాయండి.

ఉదా : అందమైనది మా బొమ్మ

రంగురంగుల మా బొమ్మ

................................

................................



## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



(అ) ఉయ్యాల పదాలతో వచ్చే పాటలను సేకరించండి. పాడండి.

(ఆ) మీ స్నేహితుల ఇళ్ళకు వెళ్ళి పండుగ శుభాకాంక్షలు ఎలా చెబుతారు ?

(ఇ) మీ స్నేహితులు ఎవరెవరు ఏ ఏ పండుగలు జరుపుకొంటారో వివరాలు సేకరించి రాయండి ?

## VII భాషను గురించి తెలుసుకుందాం



అ) పాఠంలో ఎక్కడెక్కడ కామా ( , ) గుర్తు వచ్చిందో చూడండి. ఆ మాటలకింద గీత గీయండి.

ఆ) కింది పేరా చదవండి. ( , ) గుర్తును సరైన చోట ఉంచండి.

దీపావళి పండుగకు టపాకాయలు కొందామని సోము బజారుకు వెళ్ళాడు. అక్కడ కాకరపువ్వొత్తులు చిచ్చుబుడ్లు టపాసులు మతాబులు రాకెట్లు కొన్నాడు. తన స్నేహితులు ఆనంద్ అరవింద్ ఇషాన్ రాబర్టులను పిలిచాడు. అందరూ కలిసి టపాసులు కాల్చారు.



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | నాకు తెలిసిన పండుగలను గురించి చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పండుగల గురించి సొంతమాటలలో చెప్పగలను. | ఔను / కాదు |
| 3. | మేము జరుపుకునే పండుగల గురించి రాయగలను. | ఔను / కాదు |
| 4. | పాఠంలోని గేయాన్ని పాడిగించగలను. బొమ్మ వేయగలను. | ఔను / కాదు |

**మతమేదైనా మనిషిలోని మంచితనాన్ని పెంచాలి - నారాయణగురు**

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina79 79 28-08-2012 13:33:03

యూనిట్ 2

# కాకుల లెక్క

చదువు - ఆనందించు



అక్బర్‌కు బీర్బల్‌తో కబుర్లు చెప్పడమంటే చాలా ఇష్టం. ఏ విషయాన్ని గురించి అయినా బీర్బల్ ఇట్టే విడమరిచి చెప్పేవాడు. తన తెలివయినమాటలతో రాజుగారిని నవ్వించేవాడు. సమయస్ఫూర్తితో నడుచుకొనేవాడు.

బీర్బల్‌ను చూసి తక్కిన పరివారం ఈర్ష్యపడేవారు. "రాజు బీర్బల్‌ను మాత్రమే ఎప్పుడూ సలహాలు అడుగుతూంటాడు. ఆ మాత్రం సహాయం చేయలేని మూర్ఖులమా మనం ?" అని ఒకరితో ఒకరు అనుకొనేవారు. ఆ మాటే రాజును అడుగుదామని అనుకున్నారు. ఒక రోజు బీర్బల్ ఆస్థానానికి రాకముందే తక్కిన పరివారం అంతా రాజు దగ్గరికి వెళ్ళారు.

"రాజా! తమరు ఎప్పుడు ఏ సలహా కావలసివచ్చినా బీర్బల్‌నే అడుగుతారు ఎందుకు ? ఆ మాత్రం సహాయం మేము చేయలేమని మీరు అనుకొంటున్నారా?" అని అడిగారు.

ఇంతలో బీర్బల్ ఆస్థానంలోకి ప్రవేశించి రాజుకు వందనం చేశాడు. అక్బర్ అప్పుడు అందరినీ చూసి ఇలా అన్నాడు;

"ఢిల్లీ నగరంలో ఎన్ని కాకులున్నాయో ఎవరైనా చెప్పగలరా?" విన్నవాళ్ళంతా ఆ ప్రశ్న విని తెల్లబోయారు. ఆ విషయాన్ని గురించి వాళ్ళు ఎప్పుడూ ఆలోచించలేదు. అందరూ ఒకే మాటగా, "మాకు తెలియదు," అన్నారు. "బీర్బల్! నువ్వు చెప్పు; ఢిల్లీలో ఎన్ని కాకులున్నాయి?" "ఏభైవేల, ఏడువందల ముప్పై రెండు," అని ఠకీమని సమాధానం ఇచ్చాడు బీర్బల్. అక్కడ ఉన్నవాళ్ళంతా ఆశ్చర్యపోయారు. బీర్బల్ అంత ఖచ్చితంగా ఎలా చెప్పాడో వాళ్ళకు అర్థంకాలేదు.

"మీకు అంత ఖచ్చితంగా ఎలా తెలుసు? ఒకవేళ మీరు చెప్పిన దానికన్నా ఎక్కువ కాకులు ఉంటేనో?" అని సభలో ఒకరు అడిగారు. "నిజమే! మీరన్నట్టు ఇంకా ఎక్కువ కాకులు కూడా ఉండవచ్చు. కారణం ఏమంటే ఇతర ఊళ్లలో ఉన్న కాకులు కొన్ని ఢిల్లీలో ఉంటున్న తమ బంధువులను చూడ్డానికి వచ్చి ఉండవచ్చు. వాటిని మాత్రం నేను లెక్కపెట్టలేదు. ఎందుకంటే, అవి మళ్లీ తిరిగి వెళ్లిపోతాయి కదా!" అని అన్నాడు బీర్బల్.

"మీరు చెప్పిన సంఖ్యకన్నా తక్కువ కాకులు ఉంటేనో?" అని అడిగారు మరొకరు. "అది కూడా నిజమే! మన ఢిల్లీ నగరంలోని కాకులు దూరప్రాంతాలలో ఉన్న వాటి బంధువుల్ని, స్నేహితుల్ని కలుసుకోడానికి వెళ్ళి ఉండవచ్చు. వాటిని నేను లెక్క పెట్టలేదు," తడుముకోకుండా అన్నాడు బీర్బల్.

"చూశారా! బీర్బల్ బుద్ధికుశలత, సమయస్ఫూర్తి ఎలాంటిదో!" అంటూ సభలోని వారి వంక చూసి చిరునవ్వు నవ్వాడు అక్బర్. వచ్చినవాళ్ళందరూ బుద్ధితెచ్చుకున్నారు. తమ అసూయకు సిగ్గుపడ్డారు.







3rd Telugu FL initial pages fina80 80 28-08-2012 13:33:03

యూనిట్ 3

# 10. మా ఆటలు

## చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



★ చిత్రంలో ఏమేమి ఉన్నాయి? ఏమి చేస్తున్నాయి?

★ చిత్రంలో జంతువుల ఏమేమి ఆటలు ఆడుతున్నాయి?

★ మీరు ఇవే ఆటలు ఆడతారా? ఇంకా ఏవేవి ఆడతారు?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు – అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



3rd Telugu FL initial pages fina81 81 28-08-2012 13:33:03

భలె భలె భలె భలె బాలలమండి
భలేగ ఆటలు ఆడెదమండి





చెట్లు చేమలు ఎక్కేస్తాం
కోతికొమ్మచ్చులు ఆడేస్తాం
చెమ్మా చెక్కా, చిర్రాగోనె
చెడుగుడు ఆటలు ఆడేస్తాం!

బొంగరాలు భలే తిప్పేస్తాం
బొమ్మరిళ్ళనే కట్టేస్తాం
పరుగుపందెం, పచ్చీసాట
పతంగులను మేం ఎగరేస్తాం!

బంతీ బ్యాటూ పట్టేస్తాం
సిక్సర్లు, ఫోర్లు కొట్టేస్తాం
రాజు - రాణి, దొంగ - పోలీస్,
దాగుడుమూతలు ఆడేస్తాం!





అష్టాచెమ్మా ఆడేస్తాం
బస్సు, రైలు నడిపేస్తాం
కళ్ళగంతలు, కప్పగంతులు
ఒప్పులకుప్ప ఆడేస్తాం!

దూకుళ్లాటలో దూకేస్తాం
కుంటుళ్ళాటలో ముందొస్తాం
దస్తీలాట, కుస్తీలాట
దిగుడుపుల్ల ఆడేస్తాం!



© SCERT
not to be republished



3rd Telugu FL initial pages fina82 82 28-08-2012 13:33:03



గోళీలతో గురిపెట్టేస్తాం
బొమ్మా బొరుసు వేసేస్తాం
తాకుళ్ళాట, తొక్కుడుబిళ్ళ
ముక్కుగిల్లుడు ఆడేస్తాం!



ఊడల ఊయల లూగేస్తాం
ఊహల్లో మేం విహరిస్తాం
గవ్వలాటలు, గుజ్జెనగూళ్ళు
వామనగుంటలు ఆడేస్తాం!



కత్తిపడవలు చేసేస్తాం
వాగులు వంకలు విహరిస్తాం
వేలిముద్రలతో చిత్రాలూ
మట్టితో బొమ్మలు చేసేస్తాం!

సమతా మమతలు పంచేస్తాం
సమభావంతో మెలిగేస్తాం
నేస్తాలతో మేం సర్దుకుపోతూ
చెలిమిని చక్కగ చేసేస్తాం!

అభినందిస్తే ఆనందిస్తాం
ప్రేమను పంచితే స్వాగతిస్తాం
స్వేచ్ఛను మాకు మీరిస్తే
చంద్రమండలమే చుట్టొస్తాం!





© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina83 83 28-08-2012 13:33:03

## ఇవి చేయండి

### I వినండి - ఆలోచించి చెప్పండి



అ) చిత్రం చూడండి. ఎవరు ఏం చేస్తున్నారో చెప్పండి ?

ఆ) గేయాన్ని రాగంతో పాడండి, అభినయించండి.

ఇ) ఈ గేయం దేన్ని గురించి ఉంది? ఈ గేయం పాడితే మీకెలా అనిపించింది?

ఇ) మీకు ఇష్టమైన ఆటలు ఏవి? అవి ఎలా ఆడతారో చెప్పండి.

ఈ) ఈ గేయంలో ఏ ఏ ఆటలు ఆడేస్తామని పిల్లలు చెబుతున్నారు?

### II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి. రాయండి.



అ) గేయం చదవండి. "ఎక్కేస్తాం, ఆడేస్తాం" వంటి పదాలు ఇంకా ఏమేమి ఉన్నాయో చదవండి. రాయండి.

.......................... .......................... ..........................

.......................... .......................... ..........................



.......................... .......................... ..........................

.......................... .......................... ..........................



ఆ) గేయం చదివి కింది వాక్యాలను సరిచేసి రాయండి.



కత్తిపడవలు విహరిస్తాం ..........................................

వాగులు వంకలు చేసేస్తాం ..........................................

వేలిముద్రలతో చేసేస్తాం ..........................................

మట్టితో బొమ్మలు చిత్రాలూ ..........................................

ఇ) గేయం చదవండి. కింది పదాలను జతపరచి వాక్యాలుగా రాయండి.



| | | |
|---|---|---|
| 1. | గోళీలతో | ఎగరేస్తాం |
| 2. | చెట్లు చేమలు | పట్టేస్తాం |
| 3. | కత్తిపడవలు | గురిపెట్టేస్తాం |
| 4. | చంద్రమండలమే | ఎక్కేస్తాం |
| 5. | బ్యాటు బంతి | చేసేస్తాం |
| 6. | పతంగులను మేం | చుట్టొస్తాం |

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina84 84 28-08-2012 13:33:03

ఉదా : గోళీలతో గురిపెట్టేస్తాం



..........................................



..........................................

..........................................



..........................................

..........................................

## III ఆలోచించి రాయండి



అ) గేయసారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

ఆ) మీకు ఆటలంటే ఇష్టం కదా! మీకు ఇష్టమైన ఒక ఆటను ఎలా ఆడతారో రాయండి.

ఇ) "నేస్తాలతో మేం సర్దుకుపోతూ చెలిమిని చక్కగా చేసేస్తాం" అని ఉంది కదా? దీనివల్ల మీరేం నేర్చుకున్నారు?

ఈ) ఈ గేయంలో మీకు బాగా నచ్చిన వాక్యాలు ఏవి? ఎందుకో రాయండి.

## IV పదజాలం



అ) కింది గళ్ళలోని అక్షరాలలో ఆటల పేర్లు దాగున్నాయి. వాటిని వేరుచేసి కింది గీతల మీద రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆ | అ | గో | దా | క | కో |
| ష్టా | క్రి | ట | మూ | తి | గు |
| కె | లీ | మ్మా | త | బ | కొ |
| చె | ట్ | ద | మ్మ | గ | డ్డీ |
| కు | స్తీ | లా | గం | ళ్ళ | చ్చి |
| ళ్ళు | జ్జె | గూ | లు | డు | న |



ఇద్దరు ఆడే ఆటలు

1..............................

2..............................

3 ..............................

4..............................

జట్లలో ఆడే ఆటలు

1..............................

2..............................

3..............................

4..............................



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

© SCERT not to be republished

3rd Telugu FL initial pages fina85 85 28-08-2012 13:33:03

**ఆ) కింది పదాలను చదవండి వాటితో అర్థవంతమైన వాక్యాలను రాయండి.**

తెచ్చేస్తాం, వచ్చేస్తాం, చదివేస్తాం, పాడేస్తాం, లేచేస్తాం, మురిపిస్తాం

ఉదా : పొద్దున మేము లేచేస్తాం.

వేళకు బడికి వచ్చేస్తాం.



............................

............................

............................

............................

............................

**ఇ) అంత్యాక్షరి**




- పిల్లలందరూ రెండు జట్లుగా ఏర్పడాలి.
- ప్రతి జట్టులోనుంచి మొదటి పిల్లవాడు ఒక పదాన్ని నల్లబల్లమీద రాయాలి.
- మొదటి పదంలోని చివరి అక్షరంతో రెండో విద్యార్థి మరొక పదాన్ని రాయాలి.
- ఇలా గ్రూపులోని అందరు పిల్లలూ అంత్యాక్షరి ఆధారంగా పదాలను రాయాలి.
- ముందుగా తప్పులు లేకుండా సరిగా పది పదాలను రాయడం పూర్తిచేసిన జట్టు గెలిచినట్టు.

**(ఈ) గేయంలో ఒత్తున్న పదాలను వెతికి రాయండి .**

ఉదా ॥ ఎక్కేస్తాం ---------- ----------

---------- ---------- ----------

## V సృజనాత్మకత



**అ) ఆడుకొనే వస్తువుల బొమ్మలు గీయండి. వాటిని గురించి రాయండి.**

**ఆ) కాగితాలతో బొమ్మలు చేయండి. వాటిని గురించి రాయండి.**



**ఈ) వేలిముద్రలతో బొమ్మలు వేయండి. వాటితో కథ రాయండి.**

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina86 86 28-08-2012 13:33:03

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు





అ) వేలిముద్రలతో బొమ్మలు వేసి ఆల్బం తయారుచేయండి.

ఆ) మీ స్నేహితులు ఆటల పోటీలో గెలిస్తే వాళ్ళను ఎలా అభినందిస్తారు? ఓడిపోతే ఏం చెబుతారు?

## VII భాషను గురించి తెలుసుకుందాం



అ) కింది పేరాను చదవండి.

రాజు, రఫీ, మోషె, శ్రావణి, రాధిక, సుల్తానా, హైదరాబాదులో జరిగే బాలల మేళాకు వచ్చారు . వీరు కరీంనగర్, గుంటూరు, బాసర, కాకినాడ, అనంతపురం ఇలా రకరకాల ప్రాంతాలనుంచి వచ్చారు. అందరూ వాళ్ళవాళ్ళ ఊళ్ళనుంచి వచ్చేటప్పుడు రకరకాల పండ్లు తెచ్చారు. ఒకరేమో అరటి, ఆపిల్, మరొకరు బత్తాయి, సపోటా అలా ఒక్కొక్కరు ఒక్కొక్క రకం పండు తెచ్చారు. అందరూ కలసి ఆ పండ్లను తిన్నారు. వాళ్ళందరూ మంచి స్నేహితులయ్యారు.

పై పేరాలో గీత గీసిన పదాలను గుర్తించండి. వాటిలో వ్యక్తుల పేర్లు, ఊళ్ళ పేర్లు, పండ్ల పేర్లు ఉన్నాయి కదా! ఇలా పేర్లను తెలిపే వాటిని **"నామవాచకాలు"** అంటారు.



మీరిప్పుడు మీ తరగతిలోని స్నేహితుల పేర్లు, మీకు తెలిసిన ఊళ్ల పేర్లు రాయండి.

| స్నేహితుల పేర్లు | ఊళ్ళ పేర్లు |
|---|---|
| .......................... | ............................... |
| .......................... | ............................... |
| .......................... | ............................... |





### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | గేయాన్ని రాగంతో పాడగలను. | ఔను / కాదు |
| 2. | గేయాన్ని ధారాళంగా చదవగలను. సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 3. | ఇష్టమైన ఆటలను గురించి రాయగలను. | ఔను / కాదు |
| 4. | కాగితాలతో బొమ్మలు చేయగలను. వేలిముద్రలతో బొమ్మలను గీయగలను. | ఔను / కాదు |

**శరీరానికి వ్యాయామం ఎలాంటిదో మనసుకు చదువు అలాంటిది.**

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina87 87 28-08-2012 13:33:03

యూనిట్ 3

# వింత లోకం

చదువు - ఆనందించు

అనగా అనగా ఒక రాజు. ఆ రాజుగారి రాజ్యంలో ఒక తోట ఉంది. ఆ తోటకు కాపలాదారు రామయ్య. అతని భార్య కాంతమ్మ. వాళ్ళు తోటలోనే కాపురం ఉండేవాళ్ళు.



ఒకరోజు ఉదయం రామయ్య తోటలో తిరుగుతున్నాడు. ఒక వైపున చెట్లు విరిగి ఉండటం గమనించాడు. రాజుగారికి ఇది తెలిస్తే శిక్ష తప్పదేమోనని భయపడ్డాడు. తోటంతా తిరిగాడు. కంచె అంతా బాగానే ఉంది. మరి జంతువులు లోపలికి ఎలా వచ్చాయో? రామయ్యకు అర్థం కాలేదు.

ఆ రోజునుండి ప్రతి రాత్రీ రామయ్య మాటువేసి కాపలా కాశాడు. పున్నమి రాత్రి వచ్చింది. వెన్నెల పిండి ఆరబోసినట్లు ఉంది. రామయ్య జాగ్రత్తగా చూస్తున్నాడు. ఇంతలో ఒక అద్భుతం జరిగింది. ఆకాశంనుంచి ఒక కాంతి నెమ్మదిగా తోటలోకి దిగింది. అది ఒక అందమైన రెక్కల ఏనుగు కనిపించింది అది మిలమిలా మెరుస్తున్నది. రామయ్య ఆశ్చర్యానికి అంతు లేదు.

ఆ ఏనుగు తోటంతా తిరిగింది. తనకు ఇష్టమైన చెట్ల కొమ్మలను పట్టి విరిచింది. ఆకులన్నీ మేసింది. రామయ్య ఏనుగును నెమ్మదిగా వెంటాడాడు. ఉదయం కావస్తోంది. ఏనుగు ఒక్కసారిగా ఘీంకరించింది. వెంటనే పైకి ఎగిరింది.

రామయ్య గబుక్కున దాని తోక పట్టుకున్నాడు. ఆకాశంలోకి ఎగిరిపోయాడు. ఏనుగుతోపాటు ఓ వింతలోకానికి చేరాడు. అక్కడ ఎటు చూసినా రత్నరాశులే. భవనాలన్నీ బంగారుమయం. జంతువులు ఆకాశంలో ఎగురుతున్నాయి. పక్షులు మాట్లాడుతున్నాయి. చేపలు నేలమీద తిరుగాడుతున్నాయి. పాములు తోకల మీద లేచి పడగలు విప్పి నాట్యం చేస్తున్నాయి. చెట్లు నడుస్తున్నాయి. గుట్టలు, కొండలు గాలిలో తేలుతున్నాయి. రామయ్యకు ఆకలయింది. ఏది తలుచుకుంటే అది ప్రత్యక్షమవుతోంది. బూరెలు, గారెలు, లడ్లు, పరమాన్నం వంటివి కోరుకున్నాడు. కోరుకున్నది కోరిందే తడవుగా దగ్గరకు వచ్చింది. వాటిని తనివి తీరా తిన్నాడు. బోలెడు బంగారం కావాలనుకున్నాడు. ఆశ్చర్యంగా వెంటనే బోలెడు బంగారం అతని దగ్గరికి వచ్చేసింది. రత్నరాశులు కావాలని కోరాడు. అవి కూడా వెంటనే వచ్చేశాయి. తనకు కావలసినవన్నీ మూటకట్టుకున్నాడు. మళ్ళీ నెల రోజులకు పున్నమి రోజు వచ్చింది. ఏనుగు తోక పట్టుకొని రామయ్య భూలోకం చేరాడు.

తాను చూసిన వింతలన్నీ రామయ్య ఊరంతా చెప్పాడు. వింత వస్తువులన్నీ చూపాడు. కొంతమంది ఇతని మాటలు నమ్మలేదు. వారందరినీ వింతలోకం తీసుకుపోతానన్నాడు. పున్నమిరోజు రాత్రి వారందరినీ తోటకు రమ్మన్నాడు.

పున్నమిరోజు రానే వచ్చింది. అందరూ చూస్తుండగా రెక్కల ఏనుగు తోటలో దిగింది. తనకు కావలసిన మేత మేసింది. ఉదయం కాబోతుండగా ఘీంకరించి పైకి ఎగిరింది. రామయ్య దాని తోక పట్టుకున్నాడు. అతని కాలిని కాంతమ్మ, ఆమె కాలిని మరొకరు ... ఇలా ఒకరి కాలు పట్టుకొని మరొకరు వేలాడుతూ అందరూ ఆకాశంలో ప్రయాణించారు.

చివరిలో శాంతమ్మ వేలాడుతున్నది. ఆమెకు ఒక సందేహం వచ్చింది. ఓపిక పట్టలేకపోయింది. "వింత లోకంలో గుమ్మడికాయలు ఎంత పెద్దగా ఉంటాయి ?" అని తన పైనున్న వ్యక్తిని అడిగింది. అతను తనపైనున్న వారిని అడిగాడు. అలా ఒకరిని ఒకరు అడిగారు. అందరికంటే పైనున్న రామయ్య వరకు చేరింది. రామయ్య ఉత్సాహాన్ని ఆపుకోలేకపోయాడు. గుమ్మడికాయలు ఇంత పెద్దగా ఉంటాయని చూపుతూ రెండు చేతులను పక్కలకు చాచాడు. తర్వాత ఏమైందో కథను ఊహించండి.

యూనిట్ 3

# 11. లడ్డూ బాధ

## చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి




- ★ పిల్లల చేతుల్లో ఏమున్నాయి?
- ★ పిల్లలు అలా ఎందుకు చూస్తున్నారు?
- ★ లడ్డూ, ఐస్క్రీంలు పిల్లలతో ఏమంటున్నాయి?

**పిల్లలకు సూచనలు :**

- ★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.
- ★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.
- ★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



3rd Telugu FL initial pages fina89 89 28-08-2012 13:33:03

ఉన్నట్లుండి బెల్లంలడ్డుకు
ఉడుకుబోత్తనం వచ్చేసింది.
రెక్కలు కట్టుక విధాత దగ్గర
కొక్క పరుగులో వచ్చిపడింది.



ఎగా దిగా ఆశ్చర్యంతో
చూచెను దేవుడు బెల్లంలడ్డును
విశేషమేమని అడిగేలోగా
విసురుగా ఏకరుపెట్టెను లడ్డు

**బెల్లం లడ్డు :** మూలన జేరిన ముసలమ్మలకీ
దంతాలూడిన తాతయ్యలకీ
ముసిముసి నవ్వుల పసిపిల్లలకీ
ఎల్లవారికీ నేనే లోకువ



ఇతరుల జోలీ శొంఠీ ఎరుగక
కుదురుగ గూట్లో కూర్చుని ఉంటే
వచ్చే పోయే ప్రతివాళ్ళూ నను
నోట్లో వేసుక పోవడమేనా?

మానవులెవ్వరు మర్యాదెరుగరు
మునుముందుగ నా అనుమతి కోరరు
గోళ్లని గిల్లీ పళ్లను కొరికీ
నే నగుపిస్తే నిలువు దోపిడీ!



ఈగలు, చీమలు, దోమలు, నుసమలు
యాక్కురారీ పెను బొద్దెంకలు
సకల కీటములు యథాశక్తి నను
సతాయించుకొని తింటూ ఉంటవి.

© SCERT not to be republished

బుద్ధీ, జ్ఞానం లేని కీటముల
పద్ధతి ఇంతే లెమ్మనుకుందాం
జ్ఞానం కలిగిన మానవజాతికి
సైత మిదెక్కడి పొయ్యేకాలం?



బుగ్గలలోపల మగ్గుచునుందును
నోటిరోటిలో నుగ్గగుచుందును
ఎవ్వరికెన్నడు నెగ్గదలంపని
నను వేధించుట సబబంటావా?

సమస్త వస్తు ప్రపంచకంబును
పరికల్పించిన బ్రహ్మదేవుడా!
నా ఆక్రోశము నాలకింపవా?
ఈ అన్యాయము నాపజాలవా?



**బ్రహ్మదేవుడు :** "పసిడి ఛాయలో మిసమిసలాడే
పేరు వినగనే నోరూరించే
ఏడుపు నవ్వుగా ఇట్టే మార్చే
పిల్లలు మెచ్చే బెల్లంలడ్డూ!

ఎల్లరు మెచ్చే బెల్లంలడ్డూ
వెళ్లవె త్వరగా ఇక్కడినుంచి
వెళ్ళకపోతే నిన్ను నోటిలో
వేసుకొనాలనిపించును, నాకే."



డా॥ మహీధర నళినీమోహన్

**మూలం :** కోతి తపస్సు గేయ కథలు - బాలల అకాడమీ



3rd Telugu FL initial pages fina91 91 28-08-2012 13:33:03

## ఇవి చేయండి

## I వినండి - ఆలోచించి చెప్పండి



అ) ఈ గేయం దేన్ని గురించి ఉంది? ఈ గేయం చదివితే మీకేం అనిపించింది?

ఆ) చిత్రం చూడండి. బెల్లంలడ్డూ ఏం చెబుతున్నదో చెప్పండి.

ఇ) బ్రహ్మదేవునికి బెల్లంలడ్డూ తన బాధని ఏమని వివరించిందో మీ మాటల్లో చెప్పండి.

ఈ) బెల్లంలడ్డూకు జరిగిన అన్యాయానికి మీరైతే ఏం సమాధానం చెప్తారు ?

ఉ) బ్రహ్మదేవుడు చెప్పిన మాటలు విని మళ్ళా లడ్డూ ఏం చెప్పి ఉంటుందో ఊహించి చెప్పండి.

## II ధారాళంగా చదవండి - అర్థం చేసుకొని చెప్పండి. రాయండి



అ) గేయం చదవండి. పాఠంలోని సంయుక్త పదాలకింద గీత గీయండి.

ఆ) కింది వాక్యాలు తారుమారైనాయి. గేయకథాక్రమంలో వాటిని ఉంచండి.

1. నా బాధను వినవా ? ఈ అన్యాయమును ఆపవా ?
2. ఏమిటి విశేషాలు అని అడిగేలోపే విసురుగా బెల్లంలడ్డూ తన గోడు చెప్పింది.
3. ఉన్నట్టుండి బెల్లంలడ్డూకు ఉడుకుబోతుతనం వచ్చేసింది.
4. వచ్చే పొయ్యే ప్రతివాళ్ళు నన్ను నోట్లో వేసుకపోవడమేనా ?
5. ఎగా దిగా బ్రహ్మదేవుడు బెల్లంలడ్డును చూశాడు.
6. ఒక్క పరుగులో బ్రహ్మదేవుడి దగ్గరికి రెక్కలు కట్టుకుని వచ్చింది.

ఇ) గేయం చదవండి. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.



1. "రెక్కలు కట్టుకు వచ్చి" అనే మాట ఉంది కదా! దీనికి అర్థం ఏమిటి?
2. బెల్లంలడ్డూ మనుషుల గురించి ఏమని చెప్పింది?
3. బెల్లంలడ్డు తనను అందరూ ఎలా తింటారని చెప్పింది?
4. బెల్లంలడ్డు ఏమని బ్రహ్మదేవుని వేడుకుంది?
5. బ్రహ్మదేవుడు బెల్లంలడ్డూను ఏమని పొగిడాడు ?

© SCERT not to be republished

## III ఆలోచించి రాయండి



అ) బెల్లంలడ్డు తన బాధను బ్రహ్మదేవునికి చెప్పింది కదా ! మీ ఇష్టాలు, కష్టాలు మీరు ఎవరికి చెప్తారు ? ఏమని చెప్తారో రాయండి ?

ఆ) బెల్లంలడ్డూకు ఎందుకు అంత కోపం వచ్చింది? తనకు జరిగిన అన్యాయానికి మీరైతే ఏమి చేస్తారు?

ఇ) చివరికి బ్రహ్మదేవుడు బెల్లంలడ్డూను అలా అనడం సరైనదేనా ?

ఈ) బెల్లంలడ్డు మనుషులందరికీ మర్యాదలేదని ఎందుకు అన్నది?

## IV పదజాలం



అ) గేయంలో ( ?, ! ) గుర్తులకు ముందున్న పదాలను గుర్తించండి. వాటితో మరో వాక్యాన్ని సొంతమాటల్లో రాయండి.

ఉదా : పోవడమేనా?

నువ్వు నాతో చెప్పకుండా అలా పోవడమేనా ?

..........................................................................

..........................................................................



ఆ) బెల్లంలడ్డూలాగ తియ్యగా ఉండే పదార్థాల పేర్లు రాయండి.



.................... .................... ....................

.................... .................... ....................

ఇ) మీకిష్టమైన ఆహార పదార్థాలను కింది పట్టికలో రాయండి.

| తీపి వంటకాలు | కూరలు | వంటకాలు |
|---|---|---|
| ఉదా :జిలేబి | క్యాబేజి | బిర్యాని |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

©SCERT not to be republished





ఈ) కింది పదార్థాలు ఏవేవి ఎలా తింటారో రాయండి.






| | |
|---|---|
| పాయసం .......................... | సపోటా .......................... |
| చాక్లెట్.......................... | సీతాఫలం .......................... |
| బిస్కెట్ .......................... | ఐస్ క్రీం .......................... |
| మామిడిపండు ................. | దోసెలు .......................... |



## V సృజనాత్మకత



అ) పాఠంలో ఉన్న గేయాన్ని పొడిగించండి. నాటకీకరణ చేయండి.

ఆ) లడ్డూ తన బాధను దేవుడికి చెప్పింది కదా ! మీరు బాగా ఇష్టంగా తినేది ఏది ? అది తన బాధను దేవుడితో ఏమని చెప్పుకుంటుందో ఊహించి రాయండి.

ఇ) బ్రహ్మదేవుడి స్థానంలో మీరే ఉంటే ఏ సమాధానం చెప్తారో రాయండి ?

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



అ) బెల్లంతో చేసే వంటకాల వివరాలు సేకరించి రాయండి.

ఆ) బెల్లం, చక్కెర వంటి కిరాణా సామాన్ల పదాలను ఇంగ్లీషులో ఏమంటారో తెలుసుకొని రాయండి.

© SCERT not to be republished

## VII భాషను గురించి తెలుసుకుందాం



అ) కింది వాక్యాలు చదవండి. నామవాచక పదాల కింద గీతగీయండి.

రమణయ్య మంచి రైతు. అతడు వరి, చెరుకు, మిరప పంటలు పండిస్తాడు. రాజమ్మ అతని భార్య. ఆమె భర్తకు పనులలో సహాయం చేస్తుంది. జ్యోతి, జగ్గు వాళ్ళ పిల్లలు. వాళ్ళు చక్కగా బడికి పోతారు.



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | కథాగేయాన్ని రాగంతో పాడగలను. | ఔను / కాదు |
| 2. | గేయకథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 3. | బెల్లంలడ్డూ బాధను సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | నేను ఇష్టంగా తినే పదార్థం చెప్పుకొనే బాధలను గురించి రాయగలను. | ఔను / కాదు |

**ఇతరుల గురించి మంచిగా మాట్లాడితే నీ గురించి మాట్లాడుకున్నట్లే – లాటిన్ సూక్తి**



3rd Telugu FL initial pages fina94 94 28-08-2012 13:33:03

యూనిట్ 3

# 12. గాలిపటం

## చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



★ చిత్రంలో ఎవరెవరున్నారు?

★ పిల్లలు ఏం మాట్లాడుతున్నారు?

★ బ్యాట్ తనను గురించి తాను ఏమి చెబుతున్నది?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ
3rd Telugu FL initial pages fina95 95 28-08-2012 13:33:03



ప్రియమైన బాలలూ!

మీ కందరికీ శుభోదయం. నన్ను గుర్తుపట్టగలరా?

**నింగిలో ఎగురుతానుగానీ పక్షిని కాను**

**తోక ఉన్నదిగానీ జంతువును కాను**

**రెక్కలు లేవుగానీ పైకెగరగలను**

**ఎవరినీ నేనెవరిని?**

శభాష్ పిల్లలూ! నన్ను గాలిపటమని భలేగా గుర్తించారే! మీ కందరికీ నాతో ఆడుకోడమంటే ఇష్టం కదా! మీతో ఆడుకోడం నాక్కూడా చాలా ఇష్టం. సాయంత్రం మీ బడి అయిపోగానే మీరు ఎప్పుడు నాతో ఆడతారా అని ఎదురుచూస్తూ ఉంటాను. మీరు నన్ను గాలిలోకి ఎగరేయగానే ఎంత ఆనందంగా ఉంటుందో తెలుసా! గాలితో పోటీపడుతూ పైపైకి ఎగురుతూ పోతాను. మబ్బులను తాకుతాను. పైనుంచి మిమ్మల్ని చూస్తుంటే మీరు చీమల్లాగ చిన్నగా కనిపిస్తారు. పెద్ద పెద్ద భవనాలవంటివన్నీ కూడా అగ్గిపెట్టెల్లాగ చిన్నగా కనిపిస్తూంటాయి. ఇలా చూస్తుంటే నాకు భలే సరదాగా అనిపిస్తుంది. మీరు నాతో ఆడకుంటే ఒంటరిగా ఏ మూలో ఉండిపోతాను.

పూర్వకాలంలో మా తాతముత్తాతలు చైనాలో ఎక్కువగా ఉండేవారట. ఇప్పటికీ



ఆ దేశంలో "గాలిపటాల పండుగ" ప్రత్యేకంగా జరుపుకుంటూ ఉంటారు. తరవాత ఎప్పుడో ఈ దేశానికి వచ్చాను. మీలాగే మీ పెద్దలు కూడా నాతో ఆడుకున్నారు. సంక్రాంతి పండుగ అంటే నాకు చాలా

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina96 96 28-08-2012 13:33:03



ఇష్టం. ఎందుకో తెలుసా? భోగిపండుగ రోజున మీరు నన్ను రకరకాల ఆకారాలతో అందంగా అలంకరించి పోటీలు పడి ఎగరేస్తూ ఉంటారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నాలో కూడా చాలా మార్పులు వచ్చాయి.

ఇప్పుడు మీరు చూస్తున్నారుగా! మాలో కొందరికి తోకలు లేవు. కొందరివి పెద్ద పెద్ద తోకలు. కొందరికి చారెడేసి కళ్ళు. కొందరివి డ్రాగన్ లాంటి వింత ఆకారాలు. ఐనా అందరం ఆకాశంలో స్వేచ్ఛగా ఎగురుతూనే ఉంటాం.

మేము ఎంత పైకి ఎగిరినా మా ప్రాణం మీ గుప్పిట్లోనే ఉంటుంది. అదేమిటో చెప్పుకోండి. దాన్ని కొందరు 'మాంజా' అంటారు. మాంజా అంటే గాలిపటాలకు ఉపయోగించే ప్రత్యేక దారం. మాంజా తయారీలో కోడిగుడ్డు సొన, గాజుముక్కల పొడి, సన్న ఇసుక, జిగురు పదార్థాలను కలిపి దారానికి పూస్తారు. దారం గట్టిపడుతుంది. మీరు నన్ను ఎగరవేసేటప్పుడు విశాలమైన ప్రదేశాలనుంచి ఆటస్థలాల్లో ఎగరవేయండి. ఇళ్ళ పైనుంచి ఎగురవేయకండి. ప్రమాదాలు జరుగుతాయి.

మీలో మీరు పోటీలు పడి ఆడుతున్నప్పుడు బలహీనమైన దారాన్ని బలమైన మాంజా కోసేస్తుంది. మా ఆధారం కాస్తా పుటుక్కున తెగిపోతుంది. దిక్కూ మొక్కూ లేక చెట్టుకొమ్మలకో, కరెంటు తీగలకో చిక్కుకుపోతాం. ఆటలో ఓడిన మీరు బాధపడతారు. ఎక్కడో చిక్కుకుపోయి మేమూ బాధపడతాం. నన్ను కిందికి దింపడానికి మీరు చెట్లు, గోడలు ఎక్కేస్తారు. ఆ పని మాత్రం చేయకండి. కాలు జారిందంటే ఎంత ప్రమాదమో! అయినా ఏం చేస్తాం? గెలుపయినా, ఓటమి అయినా సహజమేనని అనుకోవాలి. చాలామంది మమ్మల్ని బజారులో కొనుక్కొంటారు. కొందరు మాత్రం సొంతంగా తయారు చేసుకొంటారు. నన్ను ఎలా తయారు చేస్తారో మీకు తెలుసా? ఎలా చేస్తారో చెపుతా వినండి.



© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina97 97 28-08-2012 13:33:03



ముందుగా ఒక రంగు కాగితాన్నో, వార్తాపత్రికనో తీసుకోండి. దాన్ని నలుచదరంగా కత్తిరించండి. అంటే నాలుగు మూలలూ సమానంగా ఉండేలా కత్తిరించండి. ఇదుగో ఈ బొమ్మలో చూపించినట్లుగా చెయ్యండి.



ఇప్పుడు సన్నని వెదురు పుల్లల్ని కానీ, కొబ్బరి ఈనెలను కానీ తీసుకోండి. వీటిలో ఒక ఈనెను లేదా పుల్లను కాగితంమీద ఒక మూలనుంచి ఇంకో మూలకు సమానంగా ఉండేలా చూడండి. పుల్లమీద చిన్న చిన్న కాగితం ముక్కలను అతికించండి.



రెండో పుల్లను తీసుకోండి. మొదటి దానికన్నా కొద్దిగా పొడవుగా ఉండే దాన్ని తీసుకోండి. ఈ పుల్లను బాణం ఆకారంలో వంచి మూలలను కాగితపు ముక్కలతో అతికించండి. రెండు పుల్లలూ కలిసిన చోట దారంముక్కతో గట్టిగా కట్టి వెనక వైపునకు వదలండి.



దానికి కొద్దిగా కిందుగా నిలువు పుల్లకు మరో దారం ముక్కను కట్టి దాని కొనను కూడా వెనుకకు వదలండి. ఇప్పుడు వెనుకకు వదిలిన రెండు దారపు కొసలనూ కలుపుతూ మాంజా ముడి వేయండి. ‘కళ్ళు’ గీయండి.



కింది వైపున రిబ్బన్ ఆకారంలో కాగితం కత్తిరించి తోకను అతికించండి. ఇక నేను తయారయిపోయినట్టే! ఎగరడానికి నేను సిద్ధం! మీరు నాకు ఎంత పొడుగు మాంజాను ఇస్తే నేనంత ఎత్తుకు ఎగురుతాను.

ఇక వదలండి నన్ను ! ఆడుతూ పాడుతూ ఎగిరి గంతులు వేయండి !



© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina98 98 28-08-2012 13:33:03

## ఇవి చేయండి

### I విననండి - ఆలోచించి చెప్పండి



అ) పాఠం చిత్రం చూడండి. చిత్రంలో గాలిపటం పిల్లలతో ఏం మాట్లాడుతున్నదో చెప్పండి.

ఆ) గాలిపటాన్ని ఎలా తయారు చేస్తారో చెప్పండి.

ఇ) నువ్వు గాలిపటాన్ని కొనడానికి వెళ్తే దుకాణదారునితో ఎలా మాట్లాడతావు?

ఈ) గాలిపటాన్ని ఎగరవేస్తూ మీ స్నేహితులతో మీరు ఎలా మాట్లాడతారు?

### II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి. రాయండి



అ) "పూర్వకాలంలో మా తాతముత్తాతలు చైనాలో ఉండేవారు," అని తెలిపే పేరా చదవండి. మీ మాటల్లో చెప్పండి.

ఆ) రవి 'టీ' పెట్టాలని అనుకున్నాడు. 'టీ' ఎలా తయారుచేయాలో కింది వాక్యాలలో ఉంది. అవి తారుమారయాయి. వాటిని సరైన క్రమంలో రాయండి.

గ్లాసులో పోయాలి

పాలు కలపాలి.

పొయ్యిమీద పెట్టి మరిగించాలి.

పంచదార వెయ్యాలి.

గిన్నెలో నీళ్ళు పెట్టాలి.

నీళ్ళలో టీ పొడి వేయాలి.



ఇ) కింది పొడుపు కథను వినండి. ప్రశ్నలకు సమాధానం చెప్పండి.



ఆకాశంలో ఎగురుతాను, పక్షిని కాను,
తోక ఉన్నది కానీ కోతిని కాను.
రెక్కలు లేవు గానీ పక్షిలా పైకి ఎగరగలను
నేనెవరో మరి చెప్పండి.



1. ఆకాశంలో ఎగిరేవి ఏవి ?
2. తోక ఉన్న జంతువుల పేర్లు చెప్పండి.
3. గాలిపటాన్ని వేటితో పోల్చి చెప్పారు?
4. విన్న పొడుపు కథను మీ మాటల్లో చెప్పండి.

©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina99 99 28-08-2012 13:33:03

**ఇ) పొడుపు కథలు చదివి, సరైన సమాధానంతో జతపరచండి.**

1) పాకాల చెరువులో పది గుంజలు
ఊపితే ఊగుతాయి పీకితే రావు. **పోస్టుకార్డు**

2) కిట కిట తలుపులు కిటారు తలుపులు
ఎప్పుడు తీసినా చప్పుడు కావు **పనసపండు**

3) అమ్మ అంటే కలుస్తాయి
నాన్న అంటే కలవవు. **చేతివేళ్ళు**

4) తోకలేని పిట్ట
తొంభై ఆమడలు పోతుంది. **కనురెప్పలు**

5) తండ్రి గర గర తల్లి పీచు పీచు
బిడ్డలు రత్నమాణిక్యాలు. **పెదవులు**

## III ఆలోచించి రాయండి



**అ) గాలిపటం తనను గురించి ఏం చెప్పిందో రాయండి.**

**ఆ) మీరు గాలిపటాన్ని ఎలా తయారు చేస్తారో రాయండి.**

**ఇ) గాలి పటం లాగా ఇంకా మీరు వేటిని తయారు చేయగలరు? వాటితో ఏమేమి ఆటలు ఆడతారు?**

**ఈ) "మేము ఎంత పైకి ఎగిరినా మీ గుప్పిట్లోనే ఉంటుంది మా ప్రాణం" అని గాలిపటం ఎందుకన్నది?**

## IV పదజాలం



**అ) పాఠంలో ఒక హల్లు కింద వేరొక హల్లు ఒత్తుగా చేరిన పదాలను వెతికి రాయండి.**

ఉదా : ఇష్టం ................ ................

................ ................ ................

**ఆ) కింద గీత గీసిన పదానికి వ్యతిరేకార్థంలో వాక్యం రాయండి.**



1) నేను పక్షిలా ఎగరగలను.
ఉదా: నేను పక్షిలా ఎగరలేను.

2) నేను గాలిపటం తయారు చేయలేను.

..............................................................

3) మేము ఇంటి దగ్గర ఆడుకోం.

..............................................................



© SCERT not to be republished



4) నాకు ఆటలంటే <u>ఇష్టం</u> లేదు.

..............................................................

5) మేము అన్ని పండుగలనూ జరుపుకొంటాం.

..............................................................

**ఇ) కింది వాక్యం చూడండి. వచనం మారినప్పుడు వాక్యంలో ఎలాంటి మార్పులు వస్తున్నాయో గుర్తించండి.**



ఉదా: ఆకాశంలో <u>గాలిపటం</u> ఎగురుతున్నది.

ఆకాశంలో గాలిపటాలు ఎగురుతున్నాయి.

**ఈ) ఇలాగే కింది వాక్యాలను మార్చి రాయండి.**

1) గాలిలో <u>పక్షి</u> ఎగురుతుంది.

..............................................................

2) గంపకింద <u>కోడి</u> ఉంది.

..............................................................

3) చెట్టుపైన కాకి ఉంది

..............................................................

4) చెరువులో చేప ఈదుతున్నది.

..............................................................

© SCERT not to be republished

## V సృజనాత్మకత

**అ) గాలిపటం తనను గురించి తాను చెప్పుకొన్నది గదా! మీ గురించి మీరు రాయండి.**



నా పేరు ....................

నేను .................... ఊరిలో ఉంటాను.

మా అమ్మ పేరు ....................

మా నాన్న పేరు ....................

నేను .................... తరగతి చదువుతున్నాను.

నా మిత్రులు ....................

మేమంతా రోజూ ....................



నేను ప్రతి రోజూ నా మిత్రులతో ......................

నేను రోజూ బడిలో ............................

నాకు ................... అంటే కూడా ఇష్టం

కాని ...............................................



## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



**అ) గాలిపటాన్ని తయారు చేయండి.**

**ఆ) గాలిపటం చిత్రాన్ని మీకు నచ్చిన విధంగా గీసి రంగులు వేయండి.**

**ఇ) గాలిపటాల పాటలు సేకరించి పాడండి.**

## VII భాషను గురించి తెలుసుకుందాం

**అ) కింది వాక్యాలను చదవండి. గీత గీసిన పదాలను చూడండి.**



ఉదా: <u>లక్ష్మి</u> తెలివైన బాలిక. ఆమె రోజూ కథల పుస్తకాలు చదువుతుంది.

మొదటి వాక్యంలో **'లక్ష్మి'** నామవాచక పదం కదా! రెండవ వాక్యంలో **'ఆమె'** అనే పదాన్ని లక్ష్మికి బదులుగా వాడారు. ఇలా నామవాచకాలకు బదులుగా వాడే పదాలను **"సర్వనామాలు"** అంటారు.

**ఆ) కింది వాక్యాలలో సర్వనామాలను గుర్తించండి. వాటి కింద గీయండి.**

1) ఫాతిమా చక్కగా పాడుతుంది. ఆమె రోజూ పాడడం అభ్యాసం చేస్తుంది.

2) వేణు, కిశోర్ స్నేహితులు. వాళ్లు కలిసిమెలిసి ఉంటారు.

3) రామయ్య పొలంలో పనిచేస్తున్నాడు. ఆయన పొలం నుండి సాయంత్రం ఇంటికి వస్తాడు.

4) పిల్లి పాలు తాగుతుంది. అది రోజూ పాలకోసం వెదుకుతుంది.

5) హైదరాబాదు చాలా పెద్ద నగరం. అక్కడ విశాలమైన రోడ్లు, భవనాలు ఉన్నాయి.

© SCERT not to be republished



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | గాలిపటం ఆత్మకథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠాన్ని ధారాళంగా చదవగలను. సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 3. | గాలిపటం గురించి సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | గాలిపటాన్ని సొంతంగా తయారుచేయగలను. | ఔను / కాదు |

**పట్టుదల, ఏకాగ్రత, బుద్ధిబలం, దక్షత గలవారినే విజయం వరిస్తుంది.**



3rd Telugu FL initial pages fina102 102 28-08-2012 13:33:03

యూనిట్ 3

# 13. కోతి - పెన్సిల్

## చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి




★ చిత్రంలో ఏమేమి ఉన్నాయి? ఏమి చేస్తున్నాయి?

★ చిత్రంలో జంతువులు ఏమేమి ఆటలు ఆడుతున్నాయి?

★ మీరు ఇవే ఆటలు ఆడతారా? ఇంకా ఏవేవి ఆడతారు?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.




3rd Telugu FL initial pages fina103 103 28-08-2012 13:33:04

ఒక ఆకతాయి  ఉంది. దానిపేరు చట్‌పట్. రోజంతా ఒక  మీది నుంచి మరొక  మీదికి దూకుతూ, చెట్లనుంచి వేలాడుతున్న  పళ్ళూ,  కాయలూ,  పళ్ళూ తింటూ ఉండేది. ఒక రోజు, అలా చెట్లమీద కొమ్మల మధ్య ఎగురుతూ ఆడుకుంటూ ఒక ఇంటికి వచ్చింది. అక్కడ  కి తెరిచి ఉన్న ఒక  కనిపించింది.  లోపలి వైపు మెరుస్తున్న వస్తువు ఏదో కనిపించింది. వెంటనే   దగ్గరకు చేరింది. ఆ మెరిసే వస్తువు, ఎరుపు, పసుపు రంగుల .  చుట్టూ చూసింది. తనని ఎవరూ గమనించడం లేదని తెలుసుకుంది. ఆ  ను పట్టుకుని పారిపోయింది.  గబగబా ఒక  ఎక్కి కొమ్మల మధ్య కూర్చుంది.

"చూడ్డానికే ఇంత బాగుంది. దీని రుచి ఎలా ఉంటుందో!" అని ఊహించుకుంటూ ,  ను నోట్లో పెట్టుకుని కొరికింది. రుచిగా అనిపించలేదు. "థూ!" అని ఉమ్మేసింది. "మరి దీన్నేం చెయ్యనూ?" అని ఆలోచించింది.  కి చటుక్కున ఒక ఆలోచన తట్టింది. "అరే! నేను దీంతో నాకు అందని ఈ  పళ్ళు కోసుకోవచ్చు కదా," అని అనుకుంది; వెంటనే అమలు చేసింది. ఆ  తో ఎన్నో  పళ్ళను నేల రాల్చింది. తినగలిగినన్ని పళ్ళని తింది. కడుపు నిండింది.

అప్పుడు దానికి  నములుతున్న  కంటపడింది. నెమ్మదిగా వెళ్ళి  తో దానితోక మీద మెల్లగా కొట్టింది .  పప్పుని అక్కడే వదిలేసిన  పరుగే పరుగు! దాన్ని చూసిన  కి భలే తమాషా అనిపించింది. తరవాత  కింద గుర్రుపెట్టి నిద్రిస్తున్న  కనిపించింది  కి.  తో దాని తొండాన్ని గీకింది.  ఉలిక్కిపడి కళ్ళు తెరిచి చూసింది.  కు కోపం వచ్చిందేమోనని భయపడిన  ఒక్క ఉరుకులో పక్కకి తప్పుకుంది. ఇంకో  కొమ్మ ఎక్కి కూర్చొని, "ఇప్పుడేం చెయ్యను?" అని ఆలోచించింది .

© SCERT not to be republished

ఇంతలోనే కింద నిలబడి ఉన్న  కనిపించింది. అది  పైనున్న  ను ఆశగా చూస్తోంది. ఇది గమనించిన  కి మరొక ఆలోచన తట్టింది.  ను  తో కదిపింది. మరుక్షణం  బయటికి ఎగిరి వచ్చాయి. తేనె నేలమీదకి జాలువారింది.  సంబరంగా దాన్ని జుర్రుకుంది. ఈలోగా   ని చుట్టుముట్టాయి. కనిపించిన చోటల్లా కుట్టాయి.  నొప్పితో అరిచింది. ఆ ఏడుపు విన్న ఇతర కోతులు సహాయం చెయ్యడానికి వచ్చాయి.  ఒంటిమీద బాగా దుమ్ము ఎత్తిపోశాయి; నేలమీద బాగా పొర్లమని చెప్పాయి. చెప్పినట్టే చేసింది .  దాన్ని కుట్టడం మానేశాయి. అసలేమైందని  ని వాళ్ళమ్మ అడిగింది. తను తెచ్చిన ఈ రంగుల పుల్ల మూలంగా ఇదంతా జరిగిందని చెప్పింది . "వెంటనే వెళ్ళి ఎక్కడ్నించి తీశావో అక్కడే పెట్టేయ్," అని  ని వాళ్ళ అమ్మ కోప్పడింది. "ఎప్పుడూ నీది కాని వస్తువేదీ తియ్యవద్దు," అని చెప్పింది. ఇష్టం లేకపోయినా  లేచింది. దానికి కిటికీ అందేలాగ  దాన్ని వీపుమీదికి ఎక్కించుకుంది. " నేను దీన్ని తీసిన సంగతి ఎవరికీ తెలియకపోవడం మంచిదే అయింది" అనుకుంటూ  ను తిరిగి పెడుతూ  ఆనందించింది.

ఇంతలోనే ఒక చిన్న అబ్బాయి కిటికీ దగ్గరికి రావడం చూసింది .  ని చూడగానే, "అరే, ఇది నాదే!" అంటూ  తీసి బొమ్మలు గీయడం మొదలుపెట్టాడు ఆ అబ్బాయి. చూస్తే, ఆ అబ్బాయి గీసింది ఒక కోతి బొమ్మని.  కి భయంవేసి ఒక్క పరుగులో అక్కడినుంచి మాయమైంది. ఆ పుల్లముక్కకి ఏదో గారడీ మహిమ ఉందనుకుంది. ఎవరు దొంగిలించారో  చెప్పగలదు కాబోలు అని  అనుకుంది. "నాది కాని ఏ వస్తువును నేను ఎప్పుడూ తీసుకోను," అని ఒట్టు పెట్టుకుంది . ఒక్క ఉరుకులో పక్కనున్న చెట్టు పైకి చేరిపోయింది.

©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina105 105 28-08-2012 13:33:04

## ఇవి చేయండి

### I వినండి - ఆలోచించి చెప్పండి



అ) కథలో కోతి చేసిన అల్లరిపనులు ఏవి?

ఆ) కోతి ఇంకా ఏమేమి అల్లరిపనులు చేస్తుంది?

ఇ) కోతి కిటికీలోంచి చూసినప్పుడు ఇంట్లో ఏ ఏ వస్తువులు కనిపించి ఉంటాయో చెప్పండి.

### II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి. రాయండి.



అ) పాఠంలోని మొదటి పేరా చదవండి. బొమ్మ బదులు పదం ఉంచి పేరా తిరిగి రాయండి.

ఆ) కింద ఇచ్చిన పదాలతో ఖాళీలను పాఠం ఆధారంగా పూరించండి.

(ఉలిక్కిపడి, తియ్యవద్దు, చుట్టుముట్టాయి, నచ్చింది, చటుక్కున)



1. రంగురంగులుగా మెరుస్తున్న ఈ చెక్కముక్క చెట్‌పట్‌కి ఎంతో ...............
2. చట్‌పట్‌కు ................................ఒక ఆలోచన తట్టింది.
3. ఏనుగు................................కళ్ళు తెరిచి చూసింది.
4. తేనెటీగలు చట్‌పట్‌ని.......................................
5. ఎప్పుడూ నీదికాని వస్తువేదీ.......................................

ఇ) పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. చట్‌పట్ అంటే ఎవరు? అది రోజూ ఏం చేసేది?
2. చట్‌పట్‌కు పెన్సిలు ఎక్కడ కనిపించింది? ఆ పెన్సిలు ఎలా ఉంది?
3. చట్‌పట్‌తో వాళ్ల అమ్మ ఏమని చెప్పింది?
4. చట్‌పట్ చివరికి ఏమని అనుకుంది?

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina106 106 28-08-2012 13:33:04

## III ఆలోచించి రాయండి



అ) కోతి పెన్సిలుతో ఏమేమి చేసింది? మీరైతే ఏమేమి చేస్తారో రాయండి.

ఆ) పాఠం ఆధారంగా కోతి స్వభావాన్ని వివరించండి.

ఇ) "ఎప్పుడూ నీది కాని వస్తువేదీ తీయవద్దు" అని చటపటతో వాళ్ల అమ్మ అంది కదా! దీన్ని గురించి మీరేం తెలుసుకున్నారు?



ఈ) ఈ కథకు ఇంకా ఏ పేరు పెట్టవచ్చు? ఎందుకు?

ఉ) కోతి – పెన్సిల్ కథను సొంతమాటల్లో రాయండి.

## IV పదజాలం



అ) కింది వరసలలో సంబంధంలేని పదాన్ని గుర్తించి దానికి '⬭' చుట్టండి. ఇలాంటివి మరికొన్ని రాయండి.

ఉదా : చిలక, పావురం, కాకి, (కుక్క)







1. కోకిల, కుందేలు, ఎద్దు, గొర్రె
2. ఆవు, మేక, గాడిద, కోడి
3. వేపచెట్టు, తాటిచెట్టు, కొబ్బరిచెట్టు, ఈతచెట్టు.
4. జామపండు, మామిడిపండు, అరటిపండు, విభూతిపండు.





ఇ) కింది పదాలు చదవండి. గీత గీసిన పదాలను గమనించండి.

చటపట్ హైదరాబాద్ శంకర్

'ౕ' ను 'పొల్లు' అంటారు. ఇలా 'ౕ' ఉండేలా మరికొన్ని పదాలు రాయండి.

ఉదా : క్యారెట్ ఆదిలాబాద్ చార్మినార్

................ ................ ................

................ ................ ................

................ ................ ................

................ ................ ................

## V సృజనాత్మకత



అ) కోతికి ఒకవేళ సెల్‌ఫోన్ దొరికితే ఏమి చేసి ఉండేదో ఊహించి కథ రాయండి.

 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ

© SCERT not to be republished

3rd Telugu FL initial pages fina107 107 28-08-2012 13:33:04

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



అ) కోతి- పెన్సిలు వంటి చిత్రకథలను పత్రికలనుంచి సేకరించండి. చదవండి. ప్రదర్శించండి.



ఆ) కథలో కోతి పెన్సిలుతో ఆడింది కదా ! పెన్సిలు అనేది ఆంగ్లపదం. ఇలాంటి ఆంగ్లపదాలు నిత్యజీవితంలో చాలా ఉపయోగిస్తుంటాం. మీ తరగతిలో మీరు మాట్లాడే ఇలాంటి పదాలు మరికొన్ని రాయండి.

## VII భాషను గురించి తెలుసుకుందాం



అ) కింది వాక్యాలు గమనించండి.



1. తాతయ్య గుడికి **వెళ్ళాడు.**
2. నాన్న పొలంనుంచి **వచ్చాడు.**
3. రాధ పుస్తకం **చదువుతూంది.**
4. పిల్లలు ఆటలు **ఆడుతున్నారు.**

పైన గీత గీసిన పదాలు తాతయ్య, నాన్న, రాధ, పిల్లలు చేసిన పనిని తెలియజేస్తున్నాయి కదూ! ఇలాంటి పనిని తెలియజేసే పదాలను **'క్రియాపదాలు'** అంటారు. ఈ క్రియాపదాలను పాఠంలో గుర్తించి రాయండి.

.................. .................. ..................

.................. .................. ..................

.................. .................. ..................

© SCERT not to be republished



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | కోతి – పెన్సిలు కథను సొంతమాటలలో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠాన్ని ధారాళంగా చదవగలను. | ఔను / కాదు |
| 3. | కోతి–పెన్సిల్ కథను సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. | 'కోతికి సెల్‌ఫోన్ దొరికితే' కథను ఊహించి రాయగలను. | ఔను / కాదు |

**అన్ని కళల్లోకి గొప్పకళ అందమైన నడవడిక – ఎమర్సన్**



3rd Telugu FL initial pages fina108 108 28-08-2012 13:33:04

యూనిట్ 4

# 14. పిల్లలమర్రి

## చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



★ చిత్రంలో ఏమేమి ఉన్నాయి?

★ చెట్టు ఎలా ఉన్నది? అది ఏ చెట్టయి ఉండవచ్చు?

★ ఇలాంటి చెట్టు మీరు ఎప్పుడైనా చూశారా?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



3rd Telugu FL initial pages fina109 109 28-08-2012 13:33:04

పిల్లలందరూ బస్సు దగ్గరకు చేరారు. అక్కడ ఉన్న టీచర్లు పిల్లలందరినీ లెక్కపెట్టారు. "ఇంకా ఐదుగురు రావాలి. వాళ్ళేరి?" అంటూ ఉండగానే గోపి, మైత్రేయి, జాన్, ఇక్బాల్ పరుగున బస్సు దగ్గరికి వచ్చారు. "ప్రసాద్ రాలేదా?" అని అడిగారు ఒక టీచరు. "అతనికోసం వెళ్ళాం టీచర్! వాళ్ళ అమ్మా నాన్నా అతన్ని పంపడానికి ఒప్పుకోలేదు."

"సరే! ఇంకా సమయముంది. నేను వాళ్ళ ఇంటికి వెళ్ళి తీసుకువస్తాను. ప్రసాద్ పోలియోవల్ల సరిగా నడవలేడు కదా! కాబట్టి వాళ్ళ తల్లిదండ్రులు విహారయాత్రకు పంపడానికి ఒప్పుకొని ఉండరు," అంటూ రవి పరుగెత్తుకెళ్ళాడు. ప్రసాద్ తల్లిదండ్రులతో మాట్లాడి అతన్ని తీసుకువచ్చాడు.

"త్వరగా బస్సు ఎక్కండి" అని టీచర్లు చెప్పగానే పిల్లలంతా ఒకరినొకరు పలకరించుకొంటూ బస్సు ఎక్కారు. అందరూ కిటికీపక్కకు కూర్చోడానికి ప్రయత్నించారు. టీచర్లు పిల్లలందరినీ కూర్చోబెట్టారు. బస్సు బయలుదేరింది.

బస్సు బయలుదేరిన కాసేపటికి బస్సుకు అడ్డంగా రోడ్డుమీద గొర్రెలు వెళ్తున్నాయి. డ్రైవర్ హారన్ మోగించాడు. "పోయ్, పోయ్" మని హారన్ మోగుతుంటే బస్సులో ఉన్న పిల్లలు కూడా "పోయ్ ... పోయ్" అని అనడం మొదలెట్టారు. అంతలోనే ఒక గడుగ్గాయి "భౌ భౌ" అనగానే మిగతా పిల్లలు "మ్యావ్ మ్యావ్" అంటూ గోల గోల చేశారు. వాళ్ళకి భలే సరదాగా ఉందీ ప్రయాణం. బస్సు మెల్లగా వెళుతోంది. పిల్లలంతా కిటికీలోంచి



© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina110 110 28-08-2012 13:33:04

బయటకు చూస్తున్నారు. వెనకకు పోతున్న చెట్లు, కొండలు, చిన్న చిన్న ఇళ్ళు చాలా ఆసక్తిగా గమనిస్తున్నారు. గోపీ, జాన్ వాళ్ళు తెచ్చిన చాక్‌లెట్లను పిల్లలకూ టీచర్లకూ ఇచ్చారు. అందరూ వాళ్ళు తెచ్చుకున్న అప్పచ్చులు తింటూ కబుర్లు చెప్పుకోడం మొదలుపెట్టారు.

ఇంతలో బస్సు హఠాత్తుగా ఒక్క కుదుపుతో ఆగింది. బస్సుకు అడ్డంగా ఒక కుక్క రావడంతో డ్రైవర్ బ్రేక్ వేశాడు. పిల్లలందరూ ఒక్కసారి ముందుకు తూలి మళ్ళీ సరిగ్గా సర్దుకుని కూర్చున్నారు.

మళ్ళీ బస్సు వేగం పెరిగింది. మహబూబ్‌నగర్ చేరింది. మహబూబ్‌నగర్‌నుంచి పిల్లల మర్రి నాలుగు కిలో మీటర్లు. "దగ్గరకు వచ్చేశాం!" అని పిల్లలు కేరింతలు కొట్టారు. ఇంతలో సుశీలా టీచర్, "పిల్లలూ! అటు చూడండి," అంది. పిల్లలంతా చూశారు. "అదుగో పచ్చని గొడుగులా కనపడుతూందే, అదే పిల్లలమర్రి," అన్నారు. పిల్లలు ఆశ్చర్యంగా చూశారు. బస్సు ఆగింది. "మీరు తెచ్చుకున్న సామాన్లతో జాగ్రత్తగా వరసగా దిగండి" అని రుకియా టీచర్ చెప్పారు. "అక్కడ చాలామంది పిల్లలు ఉన్నారు," అన్నాడు విజయ్. "మనలాగే వాళ్ళంతా పిల్లల మర్రిని చూడ్డానికి వచ్చారు. ఇది మూడువేల మందికి పైగా నీడనిస్తుంది. ఈ చెట్టుకు ఎన్ని ఊడలు ఉన్నాయో చూశారా?" అన్నారు టీచరు.

"టీచర్, ఇప్పుడు మనం ఇక్కడ ఏమేమి చూస్తాం?" అని అడిగింది మౌనిక. "ఈ చెట్టు గొప్పదనం ఏమిటి?" అడిగాడు ప్రసాద్. "చెప్తాను. ఈ పిల్లలమర్రి వయస్సు సుమారు 700ల సంవత్సరాలు. ఇది మూడు ఎకరాల స్థలంలో వ్యాపించి ఉండేది. ఇప్పుడు కొంత భాగం శిథిలమైంది. ఈ చెట్టు పక్కనే పురావస్తు ప్రదర్శనశాల ఉంది. ఇక్కడ ఎన్నో ప్రాచీన శిల్పాలు ఉన్నాయి. ఈ చెట్టుకుముందు పిల్లల పార్కు ఉంది. అక్కడ మీరంతా ఆడుకోవచ్చు. ఆ పక్కనే శైవ, జైన, బౌద్ధ ఆలయాలు ఉన్నాయి. నగిషీలు చెక్కి ఉన్న పెద్ద నంది ఆకర్షణీయంగా ఉంటుంది. ఇక్కడ ఆ పక్కన ఒక వాగు ఉంది. ఆ వాగుపక్కన జింకల పార్కు ఉంది. పక్షుల సంరక్షణకేంద్రం కూడా ఉంది. అలాగే పూలు – పండ్ల నర్సరీ ఉంది," అని చెప్పారు సుశీలాటీచరు.

"ఇవన్నీ చూసే వెళ్దాం టీచర్!" అంది నందిని.





© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina111 111 28-08-2012 13:33:04

మధ్యాహ్నం వరకు ఆనందంగా పిల్లలు అన్నీ చూశారు. ఊడలు పట్టుకుని ఊగారు. “ఇంత పెద్ద మర్రిచెట్టు నేనెక్కడా చూడలేదు,” అన్నాడు నవీన్. “ఇలాంటి మర్రిచెట్లు మన దేశంలో ఇంకా కొన్ని ఉన్నాయి. అనంతపురం జిల్లా కదిరి పట్టణానికి సమీపంలో తిమ్మమ్మ మర్రిమాను, చెన్నై నగరంలోని అడయార్ ప్రాంతంలో మర్రిచెట్టు ఎంతో పెద్దవని పేరు పొందాయి,” అని విజయలక్ష్మి టీచరు చెప్పారు.

పిల్లలంతా అన్నీ చూసి పార్కులో ఆడుకున్నారు. ఊడలను పట్టి ఊగారు. వాటిని విరవడానికి ప్రయత్నం చేశారు. ఇది చూసిన షబానా టీచరు, వాళ్లను దగ్గరకు పిలిచి, “చెట్లు మనకు నీడనిస్తాయి. చెట్లనుంచి వచ్చే గాలి మనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది. అలాంటివి మనం పాడుచేయవచ్చా?” అని అన్నారు.

“సారీ టీచర్!” అన్నారు పిల్లలిద్దరూ. పిల్లలంతా చుట్టూ మూగారు. “అందరూ కలిసి చెప్పండి. మొక్కలను పెంచుదాం. వాటిని కాపాడుకుందాం. అవి మనల్ని కాపాడతాయి,” అన్నారు టీచరు. పిల్లలందరూ, బిగ్గరగా చెప్పారు. మధ్యాహ్నం అయింది. అందరూ తినే ముందు చేతులు, కాళ్లు కడుక్కున్నారు. తెచ్చుకున్న పూరీలు, రొట్టెలు, పులిహోరా, ఇడ్లీలు, పెరుగన్నం, పండ్లు తిన్నారు. చెత్తనంతా బుట్టలో వేశారు. ఆ చెత్తనంతా దూరంగా ఉన్న గోతిలో వేశారు.

ఒక జట్టువారు కూర్చొని అంత్యాక్షరి ఆడడం ప్రారంభించారు. ముందు రహీం ‘కడప’ అని మొదలు పెట్టాడు. తర్వాత గణేశ్ ‘పడగ’ అన్నాడు. తర్వాత వంతు వచ్చిన ఉష ‘గంప’ అని చెప్పింది. ఇలా ఒకరి తరవాత ఒకరు పదం చెబుతూ అంత్యాక్షరి ఆడారు.

కొందరు పిల్లలు ఊడలు లెక్కపెడుతున్నారు. మరికొందరు ఊడలు పట్టుకుని ఊయల ఊగుతున్నారు. సమయం తెలీలేదు. అంతా ఉత్సాహంగా ఉన్నారు. ఇంతలో బస్సు హారన్ మోగింది. “ఇంత తొందరగా సాయంత్రం అయిపోయిందా?” అనుకున్నారు. పిల్లలంతా సంతోషంగా తిరుగు ప్రయాణమయ్యారు.



©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina112 112 28-08-2012 13:33:04

# ఇవి చేయండి

## I వినండి - ఆలోచించి చెప్పండి



(అ) పాఠంలో పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు ? ఇలా మీరు ఎప్పుడైనా, ఎక్కడికైనా వెళ్ళారా ? చెప్పండి.

(ఆ) ఏ ఊరైనా వెళ్ళాలంటే ఇంకా ఎలా వెళ్ళవచ్చో చెప్పండి.

(ఇ) పాఠంలో పిల్లలు పిల్లలమర్రికి వెళ్ళారు కదా ! మీరైతే ఎక్కడికి వెళతారు ?

(ఈ) పాఠంలో పిల్లలు పిల్లలమర్రికి వెళ్ళి ఏం చేశారో చెప్పండి.

## II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి. రాయండి.



(అ) కింది వాక్యాలను ఎవరు ఎవరితో అన్నారో చెప్పండి.

1. త్వరగా బస్సు ఎక్కండి.
2. అలాంటివి మనం పాడుచేయవచ్చా ?
3. సరే ! ఇంకా సమయముంది. నేను వాళ్ళ ఇంటికి వెళ్ళి తీసుకువస్తాను.
4. ఈ చెట్టు గొప్పదనం ఏమిటి?
5. మొక్కలను పెంచుదాం !
6. సారీ టీచర్.



(ఆ) పాఠం ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. ప్రసాద్ మొదట రాకపోవడానికి కారణం ఏమిటి ? ప్రసాద్ లాంటి పిల్లలు మీావెంట ఉంటే మీరెలా సహాయం చేస్తారు?
2. పిల్లలు చేసిన బస్సు ప్రయాణంలో మీకు నచ్చినదేమిటి ?
3. పిల్లలు ఏ ఏ ఆటలు ఆడారు? మీరైతే ఏ ఆట ఆడేవారు ?
4. పిల్లలు ఆహారపదార్థాలు తిన్నాక ఏమి చేశారు ?

(ఇ) పిల్లలు అంత్యాక్షరి ఆడిన పేరాను చదవండి. ఎలా ఆడారో చెప్పండి.

## III ఆలోచించి రాయండి



(అ) తినే ముందు చేతులు, కాళ్లు ఎందుకు కడుక్కోవాలి?

(ఆ) భోజనం చేసిన తరవాత పిల్లలు అక్కడ ఎలా శుభ్రం చేశారు?

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina113 113 28-08-2012 13:33:04

(ఇ) పిల్లలు పిల్లలమర్రికి ప్రయాణం ఎలా చేశారో రాయండి.

(ఈ) పిల్లలమర్రి విశేషాలు సొంతమాటల్లో రాయండి ?

(ఉ) పిల్లలమర్రి విశేషాలు తెలుసుకున్నారు కదా? మరి మీ గ్రామంలోని విశేషాలు రాయండి.

## IV పదజాలం



(అ) కింది పదాలకు అర్థాలు రాయండి. వాటితో సొంతవాక్యాలు రాయండి.

| | | |
|---|---|---|
| పలకరించు | ప్రయత్నం | సరదా |
| కబుర్లు | ఆశ్చర్యంగా | పేరుపొందు |

(ఆ) కింది వాక్యాలను చదవండి. గీత గీసిన పదాలను గమనించండి.

రాము **బండి** ఎక్కాడు. అలాంటి **బళ్ళు** వరసగా వెళుతున్నాయి.

పై ఏకవచన పదం **'బండి'**, బహువచనంలో **'బళ్ళు'**గా మారింది గమనించారా? కింది ఏకవచన పదాలకు బహువచనాలు రాయండి.

| | | |
|---|---|---|
| మడి ............ | కీలు ............ | రోలు ............ |
| పండు............ | గుండు ............ | గుడి ............ |
| కన్ను ............ | కాలు ............ | బడి ............ |

## V సృజనాత్మకత



(అ) చిత్రాన్ని చూడండి. పిల్లలు చేసిన చందమామ యాత్ర గురించి ఊహించి కథ రాయండి.





©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina114 114 28-08-2012 13:33:04

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



(అ) చెట్లను కాపాడాలని నినాదాలు తయారుచేయండి.

(ఆ) విహారయాత్రలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఏమిటి? చేయగూడని పనులు ఏమిటి? పట్టిక తయారుచేయండి.

## VII భాషను గురించి తెలుసుకుందాం



(అ) పాఠం చదవండి. క్రియాపదాలు గుర్తించి రాయండి.

ఉదా : లెక్కపెట్టారు. తీసుకొనివచ్చారు

........................ ........................

........................ ........................

........................ ........................

........................ ........................

(ఆ) కింది ఖాళీలను సరైన క్రియాపదాలతో నింపండి.



1. జ్యోతి పాట ......................................
2. హరీశ్ ఆటలు ....................................
3. అమ్మ బజారుకు ...................................
4. తాత కథలు .......................................
5. నేను రేపు ఊరికి ................................



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | వ్యాసం సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పగలను. | ఔను/కాదు |
| 2. | పాఠాన్ని ధారాళంగా చదవగలను. ఒక ప్రదేశాన్ని గురించి రాయగలను. | ఔను/కాదు |
| 3. | పిల్లలమర్రిని గురించి సొంతమాటల్లో రాయగలను. | ఔను/కాదు) |
| 4. | చిత్రం ఆధారంగా ఊహించి కథ రాయగలను? | ఔను/కాదు |

**వాసనలేని పూలు, బుద్ధిమంతులు లేని నగరం రెండూ దండగే – భర్తృహరి**

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina115 115 28-08-2012 13:33:04

**యూనిట్ 4**

# తిథులు

**చదువు - ఆనందించు**

**తాతయ్య** : శశాంకా, రమ్యా ఎక్కడ ఉన్నార్రా? రండి ఇటు.

**శశాంక్** : వస్తున్నాం తాతయ్యా! బయట వెన్నెల ఎంత బాగుందో!

**తాతయ్య** : అందుకే రమ్మన్నానురా!

**శశాంక్** : తాతయ్యా! వెన్నెల ఎప్పుడూ ఇలాగే ఉంటే ఎంత బాగుంటుందో!

**తాతయ్య** : వెన్నెల ప్రతి రోజూ ఇలా ఉండదురా! పూర్ణిమ వరకు ఉంటుంది.

**రమ్య** : తరవాత ఏమైపోతుంది తాతయ్యా?

**తాతయ్య** : పూర్ణిమ తరవాత వెన్నెల తగ్గుతూ ఉంటుంది. అమావాస్యకు పూర్తిగా చీకటి అవుతుంది. పూర్ణిమ, అమావాస్య రెండూ 15 రోజులకొకసారి వస్తాయి. అంటే నెలలో మొదటి 15 రోజుల తరవాత పూర్ణిమ వస్తే ఆ తరవాత 15 రోజులకు అమావాస్య వస్తుంది.

**రమ్య** : అంటే నెలకు 30 రోజులు గదా తాతయ్యా!

**తాతయ్య** : పాడ్యమినుంచి పూర్ణిమకు 15 రోజులు. పూర్ణిమ మరుసటిరోజున వచ్చే పాడ్యమినుంచి అమావాస్య వరకు 15 రోజులు.

**శశాంక్** : "పాడ్యమి" అంటే ఏమిటి తాతయ్యా?

**తాతయ్య** : ఓహో! పాడ్యమి అంటే కూడా నీకు తెలియదు! ప్రతి నెలలోను ఇంగ్లీషులో 1వ తేదీ, 2వ తేదీ, 3వ తేదీ మొదలయినవి 30లేదా 31వ తేదీ వరకు వస్తాయని మీకు తెలుసుకదా! కాని, తెలుగులో వీటిని తేదీలు అనరు; తిథులు అంటారు. పాడ్యమి, విదియ, తదియ అంటూ పూర్ణిమ లేదా అమావాస్య తిథి వరకు వచ్చే 15 తిథులను ఒకపక్షం అంటారు. ఒకటి శుక్ల పక్షం మరొకటి కృష్ణపక్షం. తెలుగులో ఒక్కోరోజును ఒక్కోతిథిగా పిలుస్తారుకూడా. పాడ్యమి, విదియ, తదియ, చవితి, పంచమి, షష్ఠి, సప్తమి, అష్టమి, నవమి, దశమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి, చతుర్దశి, పూర్ణిమ లేదా అమావాస్య.

**రమ్య** : తాతయ్యా! 15వ రోజును పూర్ణిమ లేదా అమావాస్య అని అంటారా?

**తాతయ్య** : ఔను. పాడ్యమినుంచి పూర్ణిమ వరకు ఉన్న 15 రోజుల్ని 'శుక్లపక్షం' అంటారు. అట్లాగే పున్నమి వెళ్ళిన పాడ్యమినుంచి అమావాస్య వరకు ఉండే 15 రోజుల్ని 'కృష్ణపక్షం' అంటారు.



© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina116 116 28-08-2012 13:33:04

యూనిట్ 4

# 15. చెట్టుకోరిక

## చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



★ చిత్రంలో ఏముంది?

★ ఏనుగు అలా ఎగరాలని ఎందుకు అనుకుని ఉంటుంది?

★ ఇలా ఏనుగు ఎగురుతున్నప్పుడు దానికి ఎలా అనిపించి ఉంటుంది? ఏమేమి చూసి ఉంటుంది?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.



3rd Telugu FL initial pages fina117 117 28-08-2012 13:33:04



©SCERT not to be republished

ఒక దట్టమైన అడవి మధ్యలో ఒక అందమైన బుజ్జిమామిడిచెట్టు ఉండేది. దాని సన్నని కొమ్మల మధ్యనుంచి దూరి వెళ్లడం అంటే గాలికి ఎంతో ఇష్టం. ఆ కొమ్మలమీద కూచోడం పక్షులకు ఇష్టం. ఒక్కొక్కప్పుడు కోతులు కొమ్మలను పట్టుకొని ఆడుకుంటూ, ఊగుతూ ఉండేవి. చెట్లతొర్రల్లో చీమలు కాపురం ఉండేవి. ఉడతలు పైకీ కిందికీ తిరుగుతూ సందడిచేస్తూ ఉండేవి. వీటన్నిటితో చెట్టు స్నేహంగా మెలిగేది. ఇవన్నీ చెప్పే కబుర్లు వినడం చెట్టుకు చాలా ఇష్టం.

ఒక రోజున చెట్టు, " మీరు ఎక్కడికి వెళ్ళి వస్తున్నారు?" అని పక్షులను అడిగింది. "గూడు కట్టడంకోసం గడ్డీ, పుల్లలూ ఏరుకొస్తున్నాను," అంది ఒక పక్షి. ఇంకొక పక్షి, "ఆహారంకోసం నేను తిరగని చోటు లేదు. చివరకు ఒక పాప తినడానికి కాసిన్ని గింజలు పెట్టింది," అని ఆనందంగా చెప్పింది.

కోతులు, "మేము ఈరోజు గుడికి వెళ్ళాం. అక్కడ అరటిపళ్ళూ కొబ్బరిచిప్పలూ పెట్టారు. దారిలో జామపళ్ళ తోటకు వెళ్ళాం. ఆ తోటలో పళ్ళు కోసుకొని తిన్నాం. అక్కడే టోపీలు అమ్ముతున్న అబ్బాయి దగ్గర టోపీలన్నీ లాక్కొచ్చాం. ఇవిగో మా తలలమీద చూడు," అంటూ టోపీలను చూపించాయి.

బుజ్జిచెట్టు నవ్వింది. "మీరు భలే తమాషా చేశారే! " అంది. అంతలో చీమలు బారులు కట్టి తొర్రలోకి రావడం చూసింది. చీమల్ని పలకరించింది. "మీరు ఎక్కడికి వెళ్లారు?" అని

అడిగింది. అందుకు చీమలు "రాబోయేది వానాకాలం కదా! ముందుచూపుతో తిండి సంపాదించుకొని తెస్తున్నాం," అని చెప్పాయి. "ఊళ్ళో పిల్లలకు ఉసిరికాయలు కోసి ఇచ్చాం; మేము కొన్ని తిని వస్తున్నాం," అని ఉడతలు కూడా చెప్పాయి.

అందరూ వెళ్ళిపోయాక ఒంటరిగా మిగిలిపోయిన బుజ్జిమామిడిచెట్టు నిట్టూర్చింది. "నేనెప్పుడూ ఎక్కడికీ వెళ్ళలేను," అని కన్నీళ్ళు పెట్టుకుంది. "ఏడవకే, నా బుజ్జిచెట్టా" అని పక్కనున్న పెద్దచెట్టు ఊరడించింది. మనం చెట్లం. ఒకచోట స్థిరంగా నిటారుగా నిలిచి ఉంటాం. మనం పక్షులకూ, ఉడతలకూ, చాలా జీవులకూ నివాసం కల్పిస్తాం. మనం ఇలా ఒక చోట నిలిచి ఉండకపోతే కాయలూ, పళ్ళూ ఎలా భరిస్తాం? మనం భూమిని పట్టుకొని ఉండకపోతే మట్టి కోసుకుపోదూ?" అంది పెద్దచెట్టు.

"వీటితో నాకేం సంబంధం?" అని బుజ్జిచెట్టు నిరాశచెందింది.

"నాకు కూడా పక్షుల్లా, కోతుల్లా, చీమల్లా తిరగాలని ఉంది. ఎగరాలని ఉంది," అని బుజ్జిచెట్టు అనుకుంది.

"నిజంగా అలా జరిగితే ఎంత బాగుండును!" అని బుజ్జిచెట్టు వాపోయింది. అలా జరగాలని వనదేవతను కోరుకుంది. బుజ్జిచెట్టు అలా అనుకుందో లేదో, చెట్టువేళ్ళు భూమిలో కదిలాయి. భూమి పైకి వచ్చాయి. "అరే..! నేను కూడా నడుస్తున్నాను." అని బుజ్జిచెట్టు సంతోషపడింది. "నేనిక ప్రపంచమంతా చూసొస్తాను," అంటూ బుజ్జిచెట్టు అడవిలోంచి బయలు దేరింది.



బుజ్జిచెట్టు అలా నడుచుకుంటూ వెళ్లింది. ఒకచోట, దానికి రోడ్డుపక్కన వంట వండు కుంటున్నవాళ్ళు కనిపించారు. నడిచే

©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina119 119 28-08-2012 13:33:04

చెట్టును చూసి భయపడి పారిపోయారు.



బుల్లిచెట్టు నవ్వుకుంది. అది నిప్పును చూసింది. ఇదెలా ఉంటుందో? చూద్దామని ఒక కొమ్మను నిప్పువైపుకు వంచింది. నిప్పుతగలగానే కొమ్మ రాజుకుంది. మంటలు పై పైకి ఎగబాకటం మొదలైంది.

"అమ్మో మంట! అమ్మో బాధ!" అంటూ ఏడవసాగింది. "కాపాడండి! కాపాడండి!" అని మొరపెట్టుకుంది. వెంటనే పక్షులు ఈ చెట్టు అరుపులు విన్నాయి. ఆకాశంలో పైకెగిరి గాలికి చెప్పాయి. మా స్నేహితుణ్ణి కాపాడమని వేడుకున్నాయి. గాలి గబగబా పైకెళ్ళి ఒక మేఘాన్ని ఇటుగా తోసింది. దాంతో మబ్బు కురవడం మొదలుపెట్టింది. మంట ఆరిపోయింది. బుజ్జిచెట్టు "హమ్మయ్య!" అని ఊపిరి పీల్చుకుంది. బుజ్జిచెట్టు మళ్ళీ ముందుకు నడిచింది. దాని కొమ్మలు చాలా కాలిపోయాయి. దాని అందం కూడా తగ్గిపోయింది. అలా నడుస్తూ నడుస్తూ రామాపురం అనే ఊరు చేరింది.

జీవితంలో ఇంతవరకు అది ఊరెలా ఉంటుందో చూడలేదు. అందుకని అది ఆశ్చర్యంతో అలా చూస్తూ నిలబడిపోయింది. ఇంతలో కట్టెలు కొట్టుకొనేవాళ్ళు ఇద్దరు బుజ్జిచెట్టును చూశారు. దగ్గరకొచ్చి కొమ్మలు విరవడం మొదలెట్టారు. చెట్టెక్కి కాయలు కోసేస్తున్నారు.

"అయ్యయ్యో! ఎవరైనా వచ్చి నన్ను కాపాడండి" అని బుజ్జిచెట్టు కేకలు వేసింది. ఆ కేకలు చీమలు విన్నాయి. వెంటనే పరుగులు తీస్తూ బయటికివచ్చాయి. కట్టెలు కొట్టేవాళ్ల ఒంటిమీదికి పాకి బాగా కుట్టేశాయి. వాళ్లు భయపడి పారిపోయారు. బుజ్జిచెట్టుకు మరికొన్ని కొమ్మలు పోయాయి. తన రూపం చూసుకుని బాధపడుతూ ముందుకు సాగింది. దారిలో దానికి బాగా దాహం వేసింది. ఆకలివేసింది. కాని దాని ఆకలి తీర్చేవారే లేరు.



©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina120 120 28-08-2012 13:33:04

బుజ్జిచెట్టు బాధతో ముందుకు సాగింది. రోడ్డుమధ్యలో నడుస్తున్న చెట్టును చూసి అందరూ తికమకపడ్డారు. చెట్టును తప్పించుకొనే ప్రయత్నంలో బస్సులూ, కార్లు, బళ్ళూ ఒకదాన్నొకటి గుద్దుకున్నాయి.



చెట్టును కావలివాడు చూశాడు. "చెట్టు రోడ్డుమీద నడవరాదు" అంటూ బుజ్జిచెట్టును లాక్కెళ్లాడు.

"అయ్యో! అయ్యో! సాయం చెయ్యండి. నన్ను కాపాడండి." అని బుజ్జిచెట్టు గట్టిగా ఏడ్చింది. ఈసారి కోతులు చెట్టును కాపాడ్డానికి పరుగు పరుగున వచ్చాయి. కావలివాడి మీదకు దూకబోయాయి. కావలివాడు కోతులను తరమడానికి వాటి వెంటబడ్డాడు.

అదనుచూసి బుజ్జిచెట్టు కూడా పరుగెత్తింది. పరుగెత్తి పరుగెత్తి తిరిగి అడవికి చేరింది. తనకు నడక వద్దేవద్దని వనదేవతను వేడుకొంది. తను ముందు ఉన్న చోటనే నిలబడింది.

పక్కనున్న పెద్దచెట్లు "నువ్వు చాలా మారిపోయావు. విశాల ప్రపంచాన్ని చూశావా? తనివి తీరిందా? ఎలా ఉంది నీకు?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించాయి.



"ఈ అడవిలో ఉన్నంత సుఖం ఇంకెక్కడా లేదని తెలుసుకున్నాను. బుద్ధి వచ్చింది," అని బుజ్జిచెట్టు చెప్పింది.

కొంతకాలానికి బుజ్జిచెట్టుకు కొత్త చిగుళ్ళు వచ్చాయి. కొత్త కొమ్మలు పెరిగాయి. అన్ని జీవులకూ అది నీడనిస్తూ వాటితో ఆనందంగా జీవితం గడపసాగింది.

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina121 121 28-08-2012 13:33:04

## ఇవి చేయండి

### I వినండి - ఆలోచించి చెప్పండి



అ) బుజ్జిచెట్టుకు స్నేహితులు ఏ ఏ విషయాలు చెప్పారు?

ఆ) నడక వచ్చిన బుజ్జిచెట్టుకు ఏ ఏ కష్టాలు ఎదురయ్యాయి?

ఇ) కథను మీ సొంతమాటల్లో చెప్పండి.

ఈ) మీరే చెట్టు స్థానంలో ఉంటే ఏమి కోరుకొనేవారు ? ఎందుకు ?



### II ధారాళంగా చదవండి - అర్థంచేసుకొని చెప్పండి. రాయండి



అ) కింది వాక్యాలు చదవండి. ఎవరు ఎవరితో అన్నారో పాఠం చదివి చెప్పండి. రాయండి.

1. నిజంగా అలా జరిగితే ఎంత బాగుండునో!
2. ముందుచూపుతో తిండి సంపాదించుకొని దాస్తున్నాం.
3. గూడు కట్టుకోడంకోసం గడ్డిపుల్లలు ఏరుకొస్తున్నాను.
4. మనం ఇలా ఒక చోట నిలిచి ఉండకపోతే కాయలూ పళ్ళూ ఎలా భరిస్తాం?
5. దారిలో జామపళ్ళతోటకు వెళ్ళాం.

ఆ) కింది పేరాలో కొన్ని పదాలు తారుమారయ్యాయి. పాఠం చదివి ఆ పదాలను సరిచేసి రాయండి.

అమ్మో మంట ! అమ్మో ధబా ! అంటూ ఏడవసాగింది. కాపాడండి! కాపాడండి! మొరపెట్టుకుంది. వెంటనే లుక్షుప ఆ అరుపులు విన్నాయి. ఆకాశంలో పైకెగిరి లిగా కి చెప్పాయి, మా ణ్ణితుహిస్నే కాపాడమని వేడుకున్నాయి. గాలి గబగబ పైకెళ్ళి ఒక న్నిఘామే ఇటుగా తోసింది. దాంతో బ్బుమ కురవడం మొదలు పెట్టింది. టంమ ఆరిపోయింది. బుజ్జిచెట్టు య్యమ్మహ అని ఊపిరి పీల్చుకుంది.

ఇ) పాఠం చదవండి. కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.



1. బుజ్జిమామిడి చెట్టుకు స్నేహితులు ఎవరు ?
2. బుజ్జిమామిడి చెట్టుతో పక్షులు ఏమని చెప్పాయి ?
3. కోతులకు టోపీలు ఎక్కడివి?
4. బుజ్జిమామిడి చెట్టు ఎందుకు ఏడ్చింది ?

© SCERT not to be republished

5. బుజ్జిచెట్టు అందం ఎందుకు తగ్గిపోయింది?

6. బుజ్జిచెట్టును కాపలావాడి చేతి నుంచి ఎవరు కాపాడారు? ఎలా కాపాడారు?

7. బుజ్జిచెట్టు తనకు నడక వద్దని వనదేవతను ఎందుకు వేడుకుంది ?

## III ఆలోచించి రాయండి



అ) బుజ్జిమామిడి చెట్టు నడవడం మొదలుపెట్టాక ఎదుర్కొన్న కష్టాలను మీ సొంత మాటల్లో రాయండి.

ఆ) మీరు చెట్టులాగ కదలకుండా ఒకే చోట ఉంటే ఎలా ఉంటుందో రాయండి.

## IV పదజాలం



అ) సూచనలు ఆధారంగా గళ్ళు పూరించండి.

1. వెన్నెలనిచ్చే మామ
2. కారాన్ని ఇచ్చే కాయ
3. కొక్కొరొకో అనేది
4. అందరూ వేడుకగా చేసుకొనేది
5. వారానికి రోజులు






ఆ) పట్టిక చదవండి. పదాలు ఆధారంగా వీలైనన్ని వాక్యాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| నేను<br>హరి<br>మాధవి<br>అలీ<br>జాన్సన్<br>లక్ష్మి | ఆదివారం<br>సోమవారం<br>శుక్రవారం<br>బుధవారం | ఊరికి<br>సినిమాకు<br>సర్కస్‌కు<br>జాతరకు<br>బజారుకు | వెళ్ళింది<br>వెళ్ళాడు<br>వెళ్ళాను |

ఉదా : నేను ఆదివారం సినిమాకు వెళ్ళాను.



..........................................................................

..........................................................................

..........................................................................

..........................................................................

©SCERT
not to be republished



3rd Telugu FL initial pages fina123 123 28-08-2012 13:33:04

## V సృజనాత్మకత



అ) చిత్రం చూడండి. చెట్టు మనిషితో మాట్లాడితే ఏం మాట్లాడుతుందో రాయండి.



చెట్టు : ఈ రోజు ఏం చేయాలనుకుంటున్నావు?

రవి : క్రికెట్ ఆడుకుందామని వచ్చాను

చెట్టు :

రవి :

చెట్టు :

రవి :



ఆ) ఇంటికి నడక వచ్చింది. దాని స్నేహితులైన టీ.వీ., మంచాలు, సెల్‌ఫోన్, వంటసామాన్లతోబాటు అది నడుస్తోంది. ఇల్లు నడుస్తూ పోతున్నప్పుడు ఏ ఏ కష్టాలు ఎదురొన్నాంది? దానికి దాని స్నేహితులు ఎలా సహాయంచేసి ఉంటారో ఊహించి రాయండి.

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



అ) పాఠంలోని చెట్టు, పక్షి , కోతి, ఉడత వంటి పాత్రలకు వేషధారణ చేసి కథను నాటకీకరణ చేయండి.

ఆ) ఎవరైనా బాగా పాడినా, నాట్యం చేసినా, నాటకం వేసినా వాళ్ళను మీరు ఎలా మెచ్చుకుంటారు?

## VII భాషను గురించి తెలుసుకుందాం



అ) కింది పదాలను చదవండి. ఖాళీలలో సరైన పదంతో పూరించండి.

(పాడారు, వెళ్ళారు, పొందారు, వెళ్ళింది, చేశారు, చేసింది)

పావని, పద్మ బడికి .................. .వాళ్ళు బడిలో పాటలు.................. . బహుమతులు.................. .పావని నాట్యం.................. .సాయంత్రం ఇంటికి ................ . రాత్రి భోజనం................. .హాయిగా నిద్రపోయింది.



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | బుజ్జిచెట్టు కథను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | కథను ధారాళంగా చదవగలను. | ఔను / కాదు |
| 3. | చెట్టులాగా కదలకుండా ఉంటే ఏమవుతుందో ఊహించి రాయగలను. | ఔను / కాదు |
| 4. | చెట్టుకు, రవికి మధ్య సంభాషణను రాయగలను. | ఔను / కాదు |

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina124 124 28-08-2012 13:33:04

# బంగారు పాప



ప్రజ్ఞ చాలా తెలివైన అమ్మాయి. బడిలో టీచర్లకు, ఇరుగుపొరుగువాళ్ళకు, తోటిపిల్లలకు ఆమె అంటే ఎంతో ఇష్టం. ప్రజ్ఞా వాళ్ళ నాన్న అప్పుడప్పుడు ఆమెకు ఒక రూపాయి ఇస్తూండేవాడు. వాటిని ప్రజ్ఞ ఖర్చు పెట్టకుండా దాచుకొనేది. ఆ డబ్బులతో 'కీ' ఇస్తే ఎగిరే విమానంబొమ్మ కొనుక్కోవాలని ఆమె కోరిక.

ప్రజ్ఞ బడికి వెళ్ళే తోవలో ఒక చెట్టు కింద రహీమ్ అనే ఒక వృద్ధుడు బొమ్మల దుకాణం పెట్టాడు. పిల్లలందరూ ఆయనను "రహీమ్ తాత" అని పిలుస్తారు. ఆయన కొయ్యబొమ్మలు చెక్కుతున్నాడు. జిరాఫీ, ఏనుగు, కోతి, పులి బొమ్మలు చాలా బాగున్నాయి. ప్రజ్ఞ వాటిని చూస్తూ నిలుచుంది. "ఏమిటి కావాలి పాపా?" అన్నాడు తాత. "నీ దగ్గర కీ ఇస్తే ఎగిరే విమానం బొమ్మ ఉందా?" అని అడిగింది. "లేదమ్మా, అది చాలా ఖరీదైన బొమ్మ. పట్నంలో ఉంటుంది," అన్నాడు. "పోనీలే తాతా, ఈ బొమ్మలు చాలా బాగున్నాయి. ఎంత?", అని అడిగింది పాప. "అమ్మో! ఇవి అన్నీ చాలా ఖరీదు. ఇవన్నీ నువ్వు కొనలేవు. నువ్వు ఆడుకోడానికి బొమ్మలు కావాలికదా! రోజూ ఇక్కడకు వచ్చి ఆడుకో", అన్నాడు రహీంతాత. పాప చాలా సంబరపడింది.

పాప రోజూ రహీమ్ తాత దుకాణం దగ్గరకు వచ్చి ఆడుకొనేది. తాతకు





3rd Telugu FL initial pages fina125 125 28-08-2012 13:33:04

బొమ్మలు చేయడంలో సాయపడేది. ఇద్దరూ మంచి స్నేహితులయారు. ప్రజ్ఞ రానిరోజు తాతకు ఊసుపోయేది కాదు. ఆ రోజు ఆదివారం. ఉదయమే వచ్చింది ప్రజ్ఞ. తాతకు బోలెడన్ని కబుర్లు చెబుతూ ఆడుకుంటూ ఉంది. "తాతా! నా పుట్టిన రోజు ఏప్రిల్ 23. మా నాన్నగారు కొత్తబట్టలు కొన్నారు. డబ్బులు చాలా దాచాను. ఈసారి కీ ఇచ్చే విమానంబొమ్మ కొంటాను. నీకు చూపిస్తాను. నిన్ను కూడా ఆడిస్తాను," అంది ముద్దు ముద్దు మాటలతో. తాత తన పని చేసుకొంటూ ప్రజ్ఞ మాటలు వింటున్నాడు.

తాత చెక్కుతున్న కర్రముక్క పెళుసుగా ఉందేమో, చిన్న కర్రముక్క విసురుగా ఎగిరింది. ఎగిరివచ్చి తాత కంటికి తగిలింది. రక్తం ధారాపాతంగా కారుతూ ఉంది. ప్రజ్ఞ పరిగెత్తుకెళ్లి ఇరుగుపొరుగువాళ్ళను పిలుచుకొని వచ్చింది. డాక్టరు దగ్గరికి తీసుకువెళ్ళారు. పరీక్ష చేశారు. మందులిచ్చి, "కళ్ళజోడు వాడాలి. లేకపోతే కంటికి ప్రమాదం," అని చెప్పారు. పాప ఈ మాటలు విన్నది. ఇంటికి వెళ్ళి తను దాచుకున్న డబ్బులు తెచ్చింది. కళ్ళజోడు ఇమ్మని అడిగింది. డాక్టరుగారు ఈ డబ్బులకు కళ్ళజోడు రాదని చెప్పారు. పాప విచారించింది. ఏం చెయ్యాలో తోచలేదు. ఎలాగైనా తన పుట్టినరోజునాటికి కళ్లజోడు కొనాలని నిర్ణయించుకుంది. నాన్నగారిచ్చిన డబ్బులు కూడబెట్ట సాగింది.

తాత, పాపపుట్టిన రోజుకు కీ ఇస్తే ఎగిరే విమానంబొమ్మ కొందామని డబ్బు దాచాడు. ఇప్పుడు కళ్ళజోడు అవసరమైంది. కళ్ళజోడుకూ కీ ఇస్తే ఎగిరే విమానంబొమ్మకూ డబ్బు సరిపోదు. తాత ఆలోచించి కీ ఇచ్చే విమానం బొమ్మ కొన్నాడు. ఏప్రిల్ 23వ తేదీన పాప ఉదయమే వచ్చింది. "ప్రజ్ఞా! కళ్ళు మూసుకో," అన్నాడు తాత. పాప కళ్లు మూసుకొంది. కీ ఇస్తే ఎగిరే విమానం బొమ్మ నేలమీద పెట్టాడు. కళ్ళు విప్పమన్నాడు. విమానం బొమ్మను చూసి పాప ఎగిరి గంతేసింది.



పాప తాతను కళ్ళు మూసుకోమంది. తాత కళ్లు మూసుకున్నాడు. కళ్ళద్దాలు పెట్టింది పాప. కళ్ళు తెరిచి చూశాడు రహీంతాత. ఆనందంతో, అతని కళ్ళనుంచి నీళ్ళు కారాయి. తాత, పాప మంచితనాన్ని పొగిడాడు. పాపకోసం వచ్చిన వాళ్ళ నాన్నకు ఈ విషయం తెలిసింది. ఆయన చాలా ఆనందించాడు.



© SCERT Not to be republished



3rd Telugu FL initial pages fina126 126 28-08-2012 13:33:04

యూనిట్ 4

# 16. ఆణిముత్యాలు

## చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి




★ చిత్రంలో ఏం జరుగుతోంది?

★ ఇలాంటి పోటీలు మీ బడిలో ఎప్పుడైనా జరిగాయా?

★ ఇలాంటి పోటీలలో ఎవరెవరు ఏమేమి చేశారో చెప్పండి?

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా 'పదాలు - అర్థాలు' అనే పట్టికలో చూసి తెలుసుకోండి.


3rd Telugu FL initial pages fina127 127 28-08-2012 13:33:04

1. కనకపు సింహాసనమున
శునకము గూర్చుండ బెట్టి శుభలగ్నమునం
దొనరగ బట్టము గట్టిన
వెనుకటి గుణ మేల మాను వినరా సుమతీ !



**భావం :–** ఒక శుభముహూర్తాన కుక్కను తెచ్చి బంగారు సింహాసనంమీద కూర్చోబెట్టి పట్టాభిషేకం చేసినా దాని వెనకటి గుణం పోదు. అలాగే నీచుణ్ణి ఎంత గౌరవంగా చూసినా వాడు నీచగుణాన్ని వదులుకోలేడు.

2. ఎప్పుడు సంపదగలిగిన
అప్పుడు బంధువులు వత్తురది ఎట్లన్నన్
తెప్పలుగ జెరువునిండిన
కప్పలు పదివేలు చేరు గదరా సుమతీ !



**భావం:–** చెరువునిండా నీరు చేరగానే వేలకొద్దీ కప్పలు చెరువులోకి చేరినట్లుగా, మనకు సంపదలు రాగానే మన బంధువులు మనదగ్గరికి వచ్చి చేరతారు.

3. పసుల వన్నెవేరు పాలెల్లనొక్కటి
పుష్పజాతి వేరు పూజ యొకటి
దర్శనంబు లారు దైవంబునొక్కటి
విశ్వదాభిరామ వినురవేమ !



**భావం:–** పశువుల రంగు వేరయినా పాలరంగుమాత్రం ఒకటే. పుష్పజాతులు, వేరయినా పూజ ఒక్కటే. దైవాన్ని తెలుసుకోడానికి ఉపయోగపడే శాస్త్రాలు ఆరు విధాలుగా ఉన్నప్పటికీ దైవంమాత్రం ఒక్కడే కదా!

4. తల్లిదండ్రిమీద దయలేని పుత్రుండు
పుట్టనేమి? వాడు గిట్టనేమి?
పుట్టలోన చెదలు పుట్టవా గిట్టవా?
విశ్వదాభిరామ వినురవేమ!



**భావం:–** తల్లిదండ్రులమీద ప్రేమలేని కుమారుడు పుట్టినా ఒక్కటే, చచ్చినా ఒక్కటే. పుట్టలో చెదలు పుడతాయి, చనిపోతాయి ("పుట్టలోన చెదలు పుట్టదా, గిట్టదా?" అని కూడా కొందరు అంటారు. అప్పుడు 'చెదలు' ఏకవచనం అవుతుంది). తల్లిదండ్రులమీద ప్రేమలేని కుమారుడు కూడా చెదలతో సమానం.

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina128 128 28-08-2012 13:33:04

5. గడిచిపోయినట్టి క్షణము తిరిగి రాదు
కాల మూరకెపుడు గడుప బోకు
దీపమున్నయపుడె దిద్దుకోవలె నిల్లు
విలువ తెలిసి చదువు తెలుగుబిడ్డ.



**భావం:-** గడిచిపోయిన కాలం తిరిగి రాదు. కనుక పనిలేకుండా ఊరకే వ్యర్థంచేయగూడదు. దీపమున్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలి. కాలం విలువ తెలుసుకొని చదువుకోవాలి.

6. చదువురానివాని జనులు మెచ్చరు సుమ్ము
చదువు నేర్చువాని జగము మెచ్చు
దేశకాల గతులు తెలియగా వచ్చును
తెలియు మంచి చెడ్డ తెలుగు బిడ్డ.



**భావం:-** చదువురానివాణ్ణి ప్రజలు మెచ్చుకోరు. చదువు నేర్చుకున్నవాణ్ణి లోకం మెచ్చుకొంటుంది. చదువువల్ల ఎప్పుడు, ఎక్కడ ఏం జరిగినా తెలుసుకోవచ్చు. మంచిచెడ్డలు కూడా తెలుస్తాయి.

7. నరుడు మెచ్చెనేని నారాయణుడు మెచ్చు
దీనులందు దేవదేవుడుండు
మానవార్చనంబె మాధవార్చనమురా
లలిత సుగుణజాల తెలుగుబాల !



**భావం:-** మానవులకు సేవ చేసినట్లయితే మానవులతోబాటు భగవంతుడు కూడా సంతోషిస్తాడు. బాధపడుతూ ఉన్నవాళ్ళలో భగవంతుడు ఉంటాడు. వాళ్ళకు సేవ చెయ్యడమే దేవుడికి సేవ చెయ్యడం. దీనులలో దేవుడు ఉంటాడని, సాటి మానవుణ్ణి మెచ్చుకోడం సానుభూతి చూపడం చేస్తే దేవుడు కూడా సంతోషిస్తాడు. మానవసేవ చేయడం మాధవసేవ చేయడం వంటిది.

8. పరుల కొరకె నదులు ప్రవహించు, గోవులు
పాలనిచ్చు, చెట్లు పూలు పూచు,
పరహితమ్ముకంటె పరమార్థమున్నదా
లలిత సుగుణజాల తెలుగుబాల !



**భావం :-** ఇతరులకోసమే నదులు ప్రవహిస్తాయి. ఇతరులకోసమే ఆవులు పాలను ఇస్తాయి. ఇతరులకోసమే చెట్లు పూలను పూస్తాయి. ఇతరుల మేలును కోరటం కంటే గొప్పపని లేదు.

©SCERT not to be republished



3rd Telugu FL initial pages fina129 129 28-08-2012 13:33:04

9. మల్లెపూవుకంటె మంచి గంధముకంటె
పంచదారకంటె పాలకంటె
తెలుగుభాష లెస్స, దేశభాషలలొ సం
గీత భాష తెలుగుజాతి భాష.




**భావం:–** మల్లెపూవుకంటె, మంచి గంధం కంటె ఇంపైనది తెలుగు భాష. పంచదారకంటె, పాలకంటె తీయనైనది తెలుగుభాష. దేశభాషలలో తెలుగు భాష గొప్పది. దేశభాషల్లో సంగీతానికి అనుకూలంగా ఉండేది తెలుగు భాష.

10. వీణతీగ మీటి వినిపించినట్లుగ
వినగసొంపు గొలుపు తెలుగు పలుకు
తెలుగు పలుకులందు తేనెలూరుచునుండు
భవ్యసుగుణశీల భరతబాల.



**భావం :–** భరతబాలా! తెలుగు పలుకులు వీణ మీటినట్లుగా, వీనులవిందుగా ఉంటాయి. తెలుగు మాటలు తేనెలా తీయగా ఉంటాయి.

## ఇవి చేయండి

### I వినండి – ఆలోచించి చెప్పండి



(అ) పద్యాలను రాగయుక్తంగా, చక్కగా చెప్పండి. వాటి భావం చెప్పండి.

(ఆ) ఈ పాఠంలోని పద్యాలను కంఠస్థం చేయండి.

(ఇ) పద్యాల పోటీ అంటే తెలుసా ? ఎలా జరుపుతారు? నువ్వయితే పోటీలో ఏ ఏ పద్యాలు చెప్తావు?

### II ధారాళంగా చదవండి – అర్థం చేసుకొని చెప్పండి. రాయండి



(అ) కింది భావాలకు సరైన పద్యపాదాలు రాయండి.

1) పశువుల రంగు వేరు – పాలరంగు ఒకటే.

...................................................

2) కప్పలు పదివేలు చేరతాయి.

...................................................

3) మానవుడికి సేవచేస్తే దేవుడికి సేవచేసినట్లే.

...................................................

4) చదువుకున్నవాణ్ణి అందరూ మెచ్చుకుంటారు.

...................................................

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina130 130 28-08-2012 13:33:04

**(ఆ) కింది పద్యపాదాలను సరిచేసి రాయండి.**

1. పుట్టలోన చెదలు పుట్టవా గిట్టవా? ....................................
   తల్లిదండ్రి మీద దయలేని పుత్రుండు ....................................
   విశ్వదాభిరామ వినురవేమ! ....................................
   పుట్టనేమి? వాడు గిట్టనేమి? ....................................



2. పుష్పజాతి వేరు పూజయొకటి ....................................
   పసుల వన్నె వేరు పాలెల్ల నొక్కటి ....................................
   దర్శనంబు లారు దైవంబు నొక్కటి ....................................
   విశ్వదాభిరామ వినుర వేమ! ....................................

**(ఇ) కింది పద్యాలను పూరించండి.**

1. నరుడు మెచ్చెనేని నారాయణుడు మెచ్చు
   ..............................................
   ..............................................
   ..............................................



2. పరులకొరకె నదులు ప్రవహించు గోవులు
   ..............................................
   ..............................................
   లలిత సుగుణజాల తెలుగుబాల ।

## III ఆలోచించి రాయండి



**(అ) కింది పద్యాలకు భావాలు రాయండి.**

1. తెలుగు భాష నాది తెలుగువాడను నేను
   తెలుగు పలుకు మంచి తేనెచినుకు
   మాతృభాషకలిమి మనుగడకు చెలిమి
   తెలిసి చదువు బాల । తెలుగు లీల ।



2. మతము లెన్నియైన మానవత్వమొకటె
   తారలెన్నియైన తళుకు లొకటె
   భాషలెన్నియైన భావజాలమొకటె
   తెలిసి చదువు బాల। తెలుగు లీల ।



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ
© SCERT not to be republished
3rd Telugu FL initial pages fina131 131 28-08-2012 13:33:04

**(ఆ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**



1. తల్లిదండ్రి మీద దయలేని పుత్రుండు' అనే పద్యం వల్ల మీరేం నేర్చుకున్నారు?
2. చదువువల్ల కలిగే ప్రయోజనాలు ఏవి?
3. నదులు, ఆవులు, చెట్లు ఇతరులకు మేలు చేస్తున్నాయని తెలుసుకున్నారు కదా! అలాగే మీరు ఇతరులకు ఎలాంటి మేలు చేస్తారు?

## IV పదజాలం



**(అ) పిల్లలూ! ఈ పుస్తకం చివర ఉన్న పదాలు-అర్థాలు పట్టిక ఆధారంగా కింది గీత గీసిన పదాలకు అర్థాలు తెలుసుకొని సొంతవాక్యాలు రాయండి**

1. నేను చిన్న <u>శునకాన్ని</u> పెంచుకుంటున్నాను.
2. స్త్రీలకు <u>పుష్పాలు</u> అంటే ఇష్టం.
3. మా ఇంటికి <u>బంధువులు</u> వచ్చారు.
4. మా చెల్లెలికి <u>పసిడి</u> గాజులు కొన్నాము.



**(ఆ) కింది పదాల ఆధారంగా సొంతవాక్యాలు రాయండి :**



1. శుభలగ్నం : మా అక్క పెళ్లి శుభలగ్నంలో జరిగింది
2. దాత : ........................................
3. దీనులు : ........................................
4. వేకువ : ........................................
5. చెరువు : ........................................
6. శివపూజ : ........................................
7. చంద్రమండలం : ........................................

## V సృజనాత్మకత



**అ) పాఠంలోని పద్యభావాలకు తగినట్లుగా సంభాషణలు రాసుకొని అభినయించండి.**

**ఆ) పాఠంలోని పద్యభావాలకు తగిన విధంగా కథలు రాయండి.**



© SCERT not to be republished

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



అ) శతక పద్యాలను సేకరించండి. ఆల్బమ్ తయారు చేయండి. కొన్ని పద్యాలను గోడపత్రికలో ప్రదర్శించండి.



## VII భాషను గురించి తెలుసుకుందాం



(అ) కింది పేరాను చదవండి. నామవాచకాలు, సర్వనామాలు, క్రియాపదాలను గుర్తించి పట్టికలో రాయండి. ఇది కాకుండా ముందు పాఠాలలో కూడా గుర్తించి రాయండి.



రమ తన స్నేహితురాలు లత ఇంటికి వెళ్ళింది. అక్కడ రమ మామిడిచెట్టు, జామచెట్టు, సపోటా చెట్లు చూసింది. వాళ్ళ ఇంట్లో ఇవే కాక చాలా పూలమొక్కలు ఉన్నాయి. అబ్బో ఎన్ని రకాల పూలో! గులాబీలు, చేమంతులు, మందారాలు. ఇలా చాలా ఉన్నాయి. లత రమకు పెద్ద గులాబీ పూవు కోసి ఇచ్చింది. రమ తన బుట్టలో వేసుకుంది. రమ, పావని తోటలోకి వెళ్ళారు. జామపళ్ళు కోశారు. మాధురికి ఇచ్చారు. అమ్మ తిన్న తరవాత, చదువుకోమన్నది.

| నామవాచకాలు | సర్వనామాలు | క్రియలు |
|---|---|---|
| | | |



### నేనివి చేయగలనా?



| | | |
|---|---|---|
| 1. | పద్యాలను రాగంతో చెప్పగలను. | ఔను/ కాదు |
| 2. | పద్య భావాలను సొంతమాటల్లో చెప్పగలను. | ఔను/ కాదు |
| 3. | పద్యాన్ని, పద్యభావాన్ని సొంతంగా తప్పులు లేకుండా రాయగలను. | ఔను/ కాదు |
| 4. | పద్యభావానికి తగిన కథను రాయగలను. | ఔను/ కాదు |

**వినయం కంటే గొప్ప భూషణం లేదు – హజ్రత్ అలీ**

© SCERT not to be republished



3rd Telugu FL initial pages fina133 133 28-08-2012 13:33:04

# పదాలు - అర్థాలు పట్టిక

**అ**

అగుపించు (క్రి.) = కనిపించడం
అద్భుతం = వింతయినది, ఆశ్చర్యం కలిగించేది
అనుగుణంగా = తగినట్లుగా
అప్పచ్చి = ఒకరకమైన పిండివంట
అభినందించు (క్రి.) = మెచ్చుకొను
అభిరాముడు = మనోహరమైనవాడు
అభివృద్ధి = పెరుగుదల, ప్రగతి
అరువు = ఇతరుల దగ్గరినుంచి అవసరం కోసం మళ్లీ ఇస్తామని తెచ్చుకొన్న వస్తువుకానీ, డబ్బుకానీ
అర్చన = పూజ
అలరించు (క్రి.) = సంతోష పెట్టటం
అహింస = బాధపెట్టకపోవడం, హింస లేకపోవడం

**ఆ**

ఆకర్షణీయంగా = అందంగా, ఇంపుగా, మనస్సుకు బాగా నచ్చేట్టుగా
ఆక్రోశం = పట్టరాని దిగులునుకాని, బాధను గాని, కోపాన్ని గాని వెళ్ళగక్కడం
ఆయుర్దాయం = వయస్సు, జీవితకాలం
ఆలయం = గుడి
ఆలకించు (క్రి.) = వినడం
ఆసక్తి = వినాలనికానీ, తెలుసుకోవాలని, నేర్చుకోవాలని కానీ, కలిగిన కోరిక.

**ఇ**

ఇబ్బంది = కష్టం; చిక్కు

**ఈ**

ఈర్ష్య = అసూయ

**ఉ**

ఉచితం = వెల లేకుండా, ఉత్తినే
ఉడుకుబోత్తనం = తనను గురించి ఇతరులు చేసినవానికి లేదా అన్నదానికి ఓర్చుకోలేకపోవడం, ఊరికే చిరాకు పడడం
ఉరుకు (క్రి.) = దూకడం, పరుగెత్తడం

**ఊ**

ఊరడించు (క్రి.) = మంచి మాటలు చెప్పి ఒకరి మనస్సులో ఉన్న బాధను తగ్గించడం
ఊసుపోవు (క్రి.) = సమయం గడవడం

**ఎ**

ఎగ్గు = కీడు
ఎల్లరు,ఎల్లవారు = అందరూ

**ఏ**

ఏకతాటిపైన = అందరిదీ ఒకే మాటగా, ఐకమత్యంగా, కలిసికట్టుగా
ఏకరువుపెట్టు = వరసగా చెబుతూ ఉండడం

**ఒ**

ఒక్క ఉదుటున = హఠాత్తుగా, ఒక్కసారిగా
ఒనరు = ఇంపు, అనుకూలత

**క**

కపటం = మోసం, దగా
కలవరం = కలత, బాధ, ఆందోళన
కలిమి = సంపద
కాఠిన్యం = కఠినత్వం
కానరాకుండుట (క్రి.) = కనిపించకపోవుడం
కాపలాదారు = రక్షకుడు, కావలియుండేవాడు
కాపురం = కుటుంబంగా ఉండడం
కీటకము = పురుగు
కుశలత = నైపుణ్యం, తెలివితేటలు
కృతజ్ఞత = ఒకరు తనకు చేసిన మేలును గుర్తుంచుకోడం; అది గుర్తుండటం, ధన్యవాదం
కృష్ణ = నల్లనిది, ద్రౌపది
కృషి = శ్రమతో చేసేపని; వ్యవసాయం
కేరింతలు = చంటిపిల్లలు ఆనందంగా అరిచే చిన్నచిన్న అరుపులు

**ఖ**

ఖచ్చితంగా = సరిగ్గా

**గ**

గంధం = చందనం
గడచిన = గతించిన
గడుగ్గాయి = దుడుకు పనులు చేసే పిల్ల (వాడు), అల్లరి పిల్ల(వాడు), తుంటరిపిల్ల (వాడు)
గతి = మార్పు; నడక; పోకడ; దారి, తీరు
గబుక్కున = (అనుకోకుండా) వెంటనే
గ్రహించు (క్రి.) = తెలుసుకోడం
గిట్టు (క్రి.) = చనిపోవడం
గోవు = ఆవు

**ఘ**

ఘనుడు = గొప్పవాడు

**చ**

చటుక్కున = (అనుకోకుండా) వెంటనే
చూరు = ఇంటికప్పు చివరి అంచుభాగం
చెలిమి = స్నేహం
చెడుగుడు = కబడ్డీ
చేదోడువాదోడు = పనిలో సాయం, మాటలో సాయం

© SCERT not to be republished

చెలియ = స్నేహితురాలు

**ఛ**

ఛాయ = రంగు

**జ**

జగం = ప్రపంచం
జన్మించు (క్రి.) = పుట్టడం
జవదాటు = నియమాన్ని, మాటను మీరడం, మాటను దాటడం
జాడ = గుర్తు, ఉనికి

**ఠ**

ఠకీమని = వెంటనే, చట్టుక్కున

**త**

తగవు = కొట్లాట, పోట్లాట
తడవు = ఆలస్యం
తనివి = తృప్తి
తికమకపడు (క్రి.) = సంశయం, అనుమానం, సందేహం పొందటం
తూలి = పడబోయి
తెప్పలుగ = చాలాఎక్కువగా, విరివిగా
తొర్ర = చెట్టు కాండంలో బోలుగా ఏర్పడిన భాగం
తొలకరి = వానాకాలం మొదటి రోజులు
తెల్లబోవు (క్రి.) = నిశ్చేష్టులు కావడం, పాలుపోకపోవడం, ఏమీ తోచకపోవడం

**ద**

దిశ = దిక్కు
దురాలోచన = చెడ్డ ఆలోచన
దృష్టి = చూపు
ద్వేషం = ఏవగింపు, పగ
దైవం = దేవుడు

**న**

నగిషీ = కర్ర లేదా ఇతర వస్తువులపై అందంగా చెక్కడం, అందంకోసం చెక్కిన పువ్వు, ఆకు, తీగ (వంటి) ఆకారం
నర్తనగతి = నాట్యం చేసే విధానం, రీతి
నర్సరీ = అమ్మకానికి పూల, పండ్ల మొక్కలు పెంచి అమ్మే చోటు
నరుడు = మానవుడు
నింగి = ఆకాశం
నిట్టూర్పు = ఒకేసారి దీర్ఘంగా ఊపిరివదలడం
నివ్వెరపోవు (క్రి.) = ఆశ్చర్యపోవడం
నుగ్గగు (క్రి.) = పిండిపిండి కావడం
నుసమలు = నుసుములు, దోమలకంటే చిన్న కీటకాలు
నేస్తం = స్నేహితుడు, స్నేహితురాలు; స్నేహం
న్యాయాధికారి = న్యాయం చెప్పేవాడు, జడ్జి

**ప**

పట్టము = అధికారం
పతంగం (పతంగి) = గాలిపటం
పరమ = గొప్పదైన, ఉన్నతమైన
పరవశించు (క్రి.) = తననుతాను మరిచిపోవడం; అంత ఎక్కువగా సంతోషం పొందడం, మైమరవడం
పరహితము = ఇతరుల మంచి
పరమార్థము = చివరి లక్ష్యం, ఉత్తమమైన ప్రయోజనం
పరామర్శ = పలకరింపు
పరికల్పించిన = సృష్టించిన
పరికించు (క్రి.) = చూచు, పరిశీలించటం
పరిమళం = సువాసన
పరిశుభ్రత = మురికి లేకుండా ఉండటం
పరివారం = బంధుమిత్రులు
పరుగు = ఉరకడం
పరులు = వేరేవాళ్ళు, ఇతరులు
పసిడి = బంగారం
పసులు = పశువులు
పక్షం = పదిహేనురోజుల కాలం
పాటించు (క్రి.) = వాడుకలో పెట్టడం, అమలు చేయడం, అనుసరించడం.
పాలపుంత = తెల్లని దారిలా కనిపించే నక్షత్రాల గుంపు
ప్రాచీన = చాలాకాలం కిందట, మునుపటి, పురాతనమైన
ప్రాశస్త్యం = గొప్పతనం
పీఠము = గద్దె, పీట
పీడ = బాధ
పుడమి = భూమి
పుత్రుడు = కుమారుడు
పురావస్తువు = పాతకాలపు వస్తువు
పెరడు = ఇంటివెనక ఖాళీగా ఉండే భాగం
పెళుసు = సులువుగా విరిగిపోయే
పేర్చు (క్రి.) = వరుసగా ఒకదానితరువాత ఒకటి అమర్చడం

**ఫ**

ఫలం = పండు
ఫిర్యాదు = జరిగిన అన్యాయాన్నికాని, హానినికాని నష్టాన్నికాని తెలుపుతూ అధికారులకు చేసే విన్నపం

**బ**

బంధించు (క్రి.) = కట్టివేయడం
బంధువు = చుట్టం
బంధువులు = చుట్టాలు
బారు = వరస
బాల్యం = చిన్నవయస్సులో గడిచిన జీవిత భాగం
బిగ్గరగా = పెద్దగా
బుజ్జి = చిట్టి, చిన్న
బువ్వ = అన్నం (ముఖ్యంగా, చిన్నపిల్లల విషయంలో)

© SCERT not to be republished

## భ

భవనం = మేడ
భారతి = భరతమాత, సరస్వతి
భోజనాలయం = భోజనం చేసే స్థలం

## మ

మధురం = తియ్యనయిన
మన్నన = ఆదరణ
మబ్బు = మేఘం
మమకారం = ఇష్టం, ప్రేమ
మహనీయుడు = గొప్పవాడు
మహా = గొప్ప
మాటువేయు(క్రి.) = పక్షులనుకాని, జంతువులను కాని పట్టుకోడానికి గుట్టుగా చేసే ఏర్పాటు
మిత్రకోటి = స్నేహితుల సమూహం
మురిపెం = సంతోషం
మురియు (క్రి.) = సంతోషించడం
మేలు = మంచిది

## య

యథాశక్తి = శక్తి ఉన్నంతవరకూ, శక్తిని బట్టి
యాక్కురారి = అసహ్య భావాన్ని తెలిపెడి మాట
యుద్ధము = పోరు, రణము

## ర

రవళించు (క్రి.) = మోగడం
రాజాస్థానము = రాజసభ, కొలువుకూటం
రాశి = సమూహం

## ల

లలిత = అందమైన, సున్నితమైన, మనోహరమైన
లేమి = పేదరికం, బీదతనం, డబ్బులేకపోవడం

## వ

వనం = అడవి
వనరాజు = అడవికి రాజు, సింహం
వనిత = స్త్రీ
వన్నె = రంగు
వసూలు చేయు (క్రి.) = రాబట్టడం
వాగు = చిన్న ఏరు
వాపోవు (క్రి.) = బాధను లేదా దుఃఖాన్ని నోటితో చెప్పడం
వ్యాపారి = వర్తకుడు
వ్యాపించు (క్రి.) = విస్తరించడం
విధాత = బ్రహ్మ
విశ్వద = ప్రపంచాన్ని సృష్టించినవాడు
విశ్వం = ప్రపంచం
విహరించు (క్రి.) = స్వేచ్ఛగాను, సంతోషంగాను తిరగడం.
వృథా = అవసరం లేకపోయినా వాడటం; ఆ విధంగా వాడినది.
వెదజల్లు (క్రి.) = చుట్టూరా పడేటట్లు చల్లడం
వెనకటి = పాత
వెలుగులీను (క్రి.) = కాంతులు వ్యాపించేటట్లు చేయడం
వేధించు (క్రి.) = మనస్సును కష్టపెట్టడం
వైద్యం = చికిత్స
వైద్యుడు = డాక్టరు

## శ

శభాష్ = మెచ్చుకోలు మాట
శిథిలమవు (క్రి.) = పాడైపోవడం, చెడిపోవడం
శిక్ష = దండన, తప్పుచేసిన వ్యక్తికి విధించేది
శిల్పం = రాతిమీద చెక్కిన బొమ్మ
శుక్ల = తెల్లని
శునకం = కుక్క
శుభలగ్నం = మంచి ముహూర్తం

## స

సంతృప్తి = సంతోషం, ఒక అనుభవం వల్ల కలిగిన నిండయిన సంతోషం, అదిచాలని అనిపించడం
సందడి = చడీ – చప్పుడు ఆరాటం
సంపద = డబ్బు, ఐశ్వర్యం మొ॥నవి
సంపూర్ణం = మొత్తం
సంబరం = సంతోషం
సంరక్షణ = మంచిగా రక్షించడం, జాగ్రత్తగా కాపాడటం
సంతృప్తి = చాలా తృప్తి, తనివి
సకలం = అన్నీ
సతాయించు (క్రి.) = బాధపెట్టడం, ఏడిపించడం
సమత = సమానత్వం
సమభావం = అందరూ సమానులనే తలపు
సమస్తం = అన్నీ
సమయస్ఫూర్తి = సమయానికి తగిన విధంగా మాట్లాడటం, పనిచేయడం
సమావేశం = సభ
సరదా = ఆనందం
సర్పం = పాము
సహకరించు = తోడుపడు, సహాయపడు,
సహకారం = తోడుపాటు, సహాయం
స్పృహ = తెలివి
సాక్షాత్తు = అచ్చంగా, వాస్తవంగా
సిద్ధం = తయారు
స్థిరంగా = కదలకుండా
సింహాసనం = రాజులు కూర్చునే గద్దె, ఆసనం
సుగుణం = మంచి గుణం
సుమతి = మంచి బుద్ధిగలవాడు
సులోచనాలు = కళ్ళజోడు
స్నేహితుడు = మిత్రుడు

## హ

హఠాత్తుగా = అనుకోకుండా, ఉన్నట్టుండి
హితవు చెప్పు(క్రి.) = ఇతరుల మంచిని కోరి చెప్పడం

© SCERT not to be republished